
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

★★★★★★



20

అమరావతి కృష్ణా

శనివారం 12 ఆగస్టు 2017



దివ్యాంగుల్లో స్ఫూర్తి నింపుదాం..

సైకిల్ ర్యాలీ ప్రారంభంలో డీజీపీ సాంబశివరావు

మధ్య పేజీల్లో

రైతు రథం జోరు

- జిల్లాకు 520 ట్రాక్టర్లు కేటాయింపు
- రూ.1.5 నుంచి 2 లక్షల వరకు రాయితీ
- జిల్లా ఇన్‌చార్జి మంత్రికి మంజూరు అధికారం



3

ఉచితం ఫలించేనా?!



- ఇసుక లోడింగ్, రవాణాకు ధరలు నిర్ధారణ
- కిలో మీటర్ల లెక్కన రేటు నిర్ణయం
- అమలుపైనే అనుమానాలు

పేదలకు ఇబ్బంది లేకుండా ఇసుక అందించాలని ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం చేపట్టింది. భారీగా ఆదాయాన్ని సైతం వదలుకుని ఇసుక ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించింది. దానిలో భాగంగా ఉచిత ఇసుక విధానం పటిష్టంగా అమలుకు గట్టి చర్యలు చేపట్టింది. ఇసుక లోడింగ్, రవాణాకు ధరలను నిర్ధారించింది. అయితే, ప్రభుత్వ చేపట్టిన చర్యలు ఎంత వరకు అమలు అవుతాయనే విషయంలోనే సందేహాలున్నాయి.

19




అక్రమ రవాణా అరికడదాం

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం బందరు, గుడివాడ సబ్ డివిజన్ల నేర సమీక్షా సమావేశం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగింది.

3

నేరసమీక్షా సమావేశంలో ఎస్పీ త్రిపాఠి

తెలుగు తమ్ముళ్ల ఫైర్



- కాపాకు ఏఎంసీ పదవి
- ముద్దరబోయిన వర్గం ఆగ్రహం
- పార్టీ పదవులకు రాజీనామా చేస్తాం
- విలేకరుల సమావేశంలో వెల్లడి
- నూజీవీడు టీడీపీలో వర్గ విభేదాలు భగ్గు

19

నెలాఖరులో బిడ్డింగ్



- బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ ' పార్ట్ - 2' కు డీపీఆర్ అందచేయనున్న కన్సల్టెన్సీ సంస్థ
- పక్షం రోజుల్లో టెండర్ల ప్రతిపాదనలు సిద్ధం చేయనున్న ఎన్‌హెచ్

6 లో

స్నేహపూర్వకంగా ఆడాలి

అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ వేణుగోపాలరావు

లబ్బీపేట స్పోర్ట్స్: భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న వాలీబాల్ చాంపియన్‌షిప్‌లో క్రీడాకారులందరూ స్ఫూర్తిదాయక, స్నేహపూర్వక వాతావరణంలో ఆడాలని అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ కె.వేణుగోపాలరావు అన్నారు. విజయవాడ డివిజనల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో 12వ డీఆర్‌ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేజట్లు అన్నింటికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణానికి ఇటువంటి పోటీలు దోహదం చేస్తాయన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 11 జట్లు పాల్గొన్నాయి. బెస్ట్ టీమ్‌గా ఎంపికైన జట్టు సెప్టెంబర్‌లో సికింద్రాబాద్‌లో జరగనున్న ఇంటర్ డివిజనల్ వాలీబాల్ చాంపియన్‌కు ఎంపిక చేస్తారు. నాకౌట్, గ్రూప్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ పి.నెహేమియా, రైల్వే ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ ఎస్‌కె.కరీంభాషా, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఎలక్ట్రికల్ (జిఎస్), కమర్షియల్, ఎలక్ట్రికల్ (టీఆర్‌ఎస్‌ఓ) ఇంజనీరింగ్, మెకానికల్ (పి అండ్ డబ్ల్యూ) జట్టు గెలుపొందాయి.

క్రికెట్‌లో గుడివాడ ఏఎన్‌ఆర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

గుడివాడ (రాజేంద్రనగర్) : బెంగుళూరు వీసీఈ ఆధ్వర్యంలో జరిగిన సౌత్ ఇండియా అండర్ -19 ఇన్విటేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో గుడివాడ ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి హైదరాబాద్ ఎస్ఆర్ఎంసిఎఫ్ టీమ్ రన్నర్స్‌గా నిలిచేందుకు కృషిచేశారని ఏఎన్ఆర్‌కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శంకర్ శుక్రవారం తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొనగా మొదటి స్థానంలో బెంగుళూరు వీసీఏ జట్టు, రెండవ స్థానంలో హైదరాబాద్ ఎస్ఆర్ఎంసీఎఫ్ జట్టు, మూడవ స్థానంలో శ్రీలంక జట్టు నిలిచాయన్నారు. అయితే హైదరాబాద్ ఎస్ఆర్ఎంసీఎఫ్ జట్టులో ఆడిన ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థి సోమశేఖర్‌కు మ్యాన్‌ఆఫ్ సిరీస్ అవార్డు దక్కింది. ఈ జట్టులో కళాశాల విద్యార్థులు సోమశేఖరరావు, ఎం.బలరామాంజనేయులు, ఎం.శ్రీరామ్‌లు అద్భుత ప్రతిభ కనబరిచి జట్టు రెండవ స్థానంలో నిలవడానికి కృషి చేశారన్నారు. వీరు మే నెలలో శ్రీలంకలో జరిగే టోర్నమెంట్‌కు ఎంపికవ్వడం అభినందనీయమన్నారు. విజేతలను కళాశాల పాలకవర్గం, కోశాధికారి కె.ఎస్. అప్పారావు, పీడీ ఉదయభాస్కర్, ఎస్ఆర్ఎంసీఎఫ్ కోచ్ పి.వి. శ్రీనివాసరావు అభినందించారు.



నిత్య హారతి

● సంగమంలో నవహారతులకు ఒక వసంతం ● నేడు ప్రథమ వార్షికోత్సవం

కృష్ణా-గోదావరి సంగమ ప్రదేశం వద్ద కృష్ణా పుష్కరాల సందర్భంగా గత ఏడాది ప్రారంభించిన నవహారతుల కార్యక్రమం ఒక వసంతాన్ని పూర్తి చేసుకుంది, ఈ సందర్భంగా శనివారం పవిత్ర సంగమం వద్ద దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నారు.

ఆంధ్రజ్యోతి, విజయవాడ : విజయవాడ కేంద్రంగా కృష్ణా పుష్కరాలు వైభవంగా నిర్వహించారు. పుష్కరాల సందర్భంగా వచ్చిన భక్తులను ఆధ్యాత్మికతలో ఓలలాడించేందుకు పవిత్ర సంగమం వద్ద ప్రత్యేకంగా దర్శకుడు బోయపాటి శ్రీను ఆధ్వర్యంలో అద్భుత సెట్టింగును రూపొందించారు. దేశంలోని ఇతర ప్రదేశాలలో జరిగే నదీ హారతులను పరిశీలించి, వాటికి దీటుగా నవహారతులను సమర్పించారు. నటుడు సాయికుమార్ తన కంచుకంఠంతో వ్యాఖ్యానం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఇతర అధికారులు, పీఠాధిపతులు అందరూ ఖచ్చితంగా హారతుల సమయానికి నది ఒడ్డున ఆసీనులు కావడం విశేషం. ఆ నవ హారతుల కాంతులు ఇప్పటికీ అందరి మనస్సుల్లో వెలుగుతూనే ఉన్నాయి.

అఖండ కృష్ణవేణీ నద్యైనమః అంటూ వేదమంత్ర సహితంగా హారతుల మంత్రాలను పఠించి, వాటి వివరాలను పామరులకు సైతం అర్థమయ్యేలా వినిపించడం కూడా సర్వాకర్షణీయంగా నిలిచింది.

నవ హారతులు ఇవీ..

ఓంకార హారతి : ఈ హారతిని తిలకించిన వారి పాపాలు తొలగిపోయి, శుభాలు కలిగి మోక్షం లభిస్తుందని నమ్మిక.

నాగహారతి : దీనిని తిలకించిన వారికి పవిత్రత చేకూరుతుందని, సర్పదోషాలు తొలగిపోతాయని విశ్వసిస్తారు.

సూర్యహారతి: సూర్యుడు అమ్మవారికి కుడివైపున ఉంటాడు. ఆయన లోకభాంధవుడు. కర్మసాక్షి. ఈహారతి చూసిన వారికి ఆరోగ్యం ప్రాప్తిస్తుందని నమ్మిక.

చంద్రహారతి: చంద్రుడు అమ్మవారికి ఎడమవైపున ఉంటాడు. ఈ హారతిని చూసిన వారి మనస్సు ఆనందంగా ఉంటుందని నమ్ముతారు.

పంచహారతి: శివుడుకి ఉన్న సద్యోజాత తదితర ఐదు నామాలతో సమర్పించే ఈ హారతిని తిలకించిన వారికి పంచమహాపాతకాలు పోతాయని నమ్ముతారు.

నందిహారతి: ధర్మనిరతికి నిదర్శనం నంది. శివుడి వాహనం నంది. ఈ హారతిని చూసిన వారికి సకల ధర్మాచరణ ఫలితం దక్కుతుందని విశ్వసిస్తారు.

సింహహారతి: శత్రు సంహారానికి, ధర్మాన్ని రక్షించడానికి సింహం ప్రతీక, సింహం అమ్మవారి వాహనం. ఈ హారతిని దర్శించిన వారికి విజయం కలుగుతుంది.

కుంభహారతి: ఈ హారతిని దర్శించిన వారికి పంచ భూతాత్మికమైన జీవరక్ష కలుగుతుందని నమ్ముతారు.

నక్షత్ర హారతి: ప్రజలపై 27 నక్షత్రాల ప్రభావం ఉంటుందని, ఈ హారతిని దర్శించిన వారికి తేజస్సు, పుణ్యం నవహారతుల సంపూర్ణవీక్షణ ఫలితం కలుగుతుందని చెబుతారు.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 21 నుంచి నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 11వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను శనివారం జారీ చేస్తారు. సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

జిల్లాలో రైతు రథం జోరు

● జిల్లాకు 520 ట్రాక్టర్లు కేటాయింపు
● రూ. 2 లక్షల రాయితీ
● జిల్లా ఇన్‌చార్జి మంత్రికి మంజూరు అధికారం



(కంచికచర్ల)
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతురథం పథకానికి రైతుల నుంచి స్పందన బాగానే ఉంది. ఈ పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందజేయనున్న ట్రాక్టర్లు తీసుకునేందుకు రైతులు ఉత్సాహం చూపుతున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్‌కు 1.50 లక్షల నుంచి రెండు లక్షల రూపాయల వరకు రాయితీ ఇచ్చింది. ఈ ఏడాది రాష్ట్రంలో ఆరువేల ట్రాక్టర్లు అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. దీనిలో భాగంగా జిల్లాకు 520 ట్రాక్టర్లు కేటాయించారు. ఇందుకు గాను 10.80 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.

రాయితీ......

ట్రాక్టర్లలో రెండు రకాల మోడల్స్ ఉన్నాయి. నాలుగు చక్రాల పవర్ స్టీరింగ్ ట్రాక్టర్‌కు రెండు లక్షలు రాయితీ ఇస్తారు. రెండు చక్రాల నాన్ పవర్ స్టీరింగ్ ట్రాక్టర్‌కు 1.50 లక్షల రాయితీ ఇస్తారు. ఈ పథకంలో అప్రూవల్ అయిన కంపెనీలలో తమకు నచ్చిన కంపెనీని రైతులు ఎంచుకునే వెసులుబాటు ఉంది.

నియోజకవర్గానికి 40 కేటాయింపు

రాష్ట్ర ప్రభుత్వం 2017-18 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలోని 13 జిల్లాలకు మొత్తం ఆరువేల ట్రాక్టర్లు కేటాయించింది. దీనిలో మన జిల్లాకు 520 కేటాయించారు. జిల్లాలో అర్బన్ నియోజకవర్గాలు మూడింటిని ఈ పథకం నుంచి మినహాయించారు. మిగతా 13 నియోజవర్గాలకు గాను 40 వంతున కేటాయించారు.

అర్హతలు

కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలి. ట్రాక్టర్ తీసుకునే రైతు పేరుతోనే భూమి ఉండాలి. కుటుంబ సభ్యుల పేర్లతో ఉంటే వీలుపడదు. సొంత ట్రాక్టర్ ఉండకూడదు. ఇంతకు ముందు ప్రభుత్వ పథకాల రాయితీ ద్వారా ట్రాక్టర్ పొందకూడదు.

● డిక్లరేషన్ ఇవ్వాలి

ట్రాక్టర్ తీసుకునే ముందు బ్యాంకు డిమాండ్ డ్రాఫ్టు ఇచ్చే సమయంలో రైతులు 50 రూపాయల స్టాంపు పేపర్‌పై డిక్లరేషన్ ఇవ్వాలి. ఆరు సంవత్సరాల వరకు ఈ ట్రాక్టర్‌ను అమ్మకూడదు. ఒకవేళ అమ్మితే రెవెన్యూ రికవరీ (ఆర్‌ఆర్ యాక్టు) చట్టం ద్వారా రాయితీ సొమ్మును వసూలు చేస్తారు.

రిజర్వేషన్

లబ్ధిదారులో ఎస్సీలు 16 శాతం, ఎస్టీలు ఎనిమిది శాతం మంది ఉండేలా వ్యవసాయాధికారులు చూడాలి. ఆరు వంతులకు గాను ఒక వంతు మాత్రమే నాలుగు చక్రాల ట్రాక్టర్లు ఇస్తారు. మిగతా ఐదు వంతులు రెండు చక్రాల ట్రాక్టర్లు అందచేస్తారు.

దరఖాస్తు విధానం

ముందుగా సంబంధిత మండల వ్యవసాయాధికారిని కలవాలి. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు చూపించి దరఖాస్తుపై ఏఓ సంతకం చేయించుకోవాలి. వెయ్యి రూపాయల పీజు చెల్లించి మీ సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేయాలి. మీసేవా కేంద్రం నుంచి తొలుత ఏఓకు, ఏడీఏకి, తర్వాత జేడీకి దరఖాస్తులు అందుతాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి, మంజూరు ఉత్తర్వులు జారీ చేస్తారు. తర్వాత రాయితీ పోగా మిగిలిన సొమ్ముకు ఏపీఎస్‌ఏఐడీసీ లిమిటెడ్ పేరుతో బ్యాంకు డిమాండ్ డ్రాఫ్టు తీసి ఏఓకు అందచేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా పూర్తి చేయగానే కంపెనీ నుంచి లబ్ధిదారుడికి ట్రాక్టర్ అందుతుంది.

ట్రాక్టర్ల కోసం క్షేత్రస్థాయిలో రైతుల నుంచి స్పందన బాగానే ఉంది. మంజూరు అధికారం జిల్లా ఇన్‌చార్జి మంత్రికి అప్పగించటంతో నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యేలు లేదా ఇన్‌చార్జీలు సూచించిన వారికే ట్రాక్టర్లు మంజూరు అవుతాయనటంలో సందేహం లేదు. దీంతో రైతులు ముఖ్యమైన టీడీపీ నాయకుల ఆశీస్సుల కోసం ప్రదక్షిణాలు చేస్తున్నారు. ఇప్పటికే రైతుల నుంచి మూడు వందలకు పైగా దరఖాస్తులు అందాయని జిల్లా వ్యవసాయాధికారులు చెప్పారు.

నూజివీడులో రైతుల ధర్నా

నూజివీడు రూరల్: ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా అధికారులు పనిచేస్తున్నారని, పోలీసులు కూడా అతిగా ప్రవర్తిస్తున్నారని విద్యుత్‌టవర్లు కారిడార్ బాధిత రైతుల సంఘం కన్వీనర్ పొట్లూరి రవి, జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు చెరుకూరి వేణుగోపాల్, భార తీయ కిసాన్ సంఘ్ నూజివీడు ఇన్‌ఛార్జ్ బోగోలు రాజేష్‌లు తీవ్రంగా ఖండించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద వీరు శుక్రవారం ధర్నా నిర్వహించి, తమ సమస్యలు పరిష్కరించా లని ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంగంగూడెం గ్రామంలోని సర్వేనంబర్ 42లో అనుమతులు లేకుండా విద్యుత్‌టవర్ల నిర్మాణానికి పునాదులు తవ్వేందుకు ఏపీ ట్రాన్స్‌కో కనస్ట్రక్షన్ విభాగానికి చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఏడీ వినయ్‌కుమార్, ఏఈ ప్రసాద్‌లు గోతులు తవ్వేందుకు ప్రయత్నించడంతో అభ్యంతరం చెప్పినా వినకుండా నూజివీడు రూరల్ పోలీసులు దౌర్జన్యం చేయడంతో పాటు పొలంలోకి అక్రమంగా ప్రవేశించారన్నారు. రైతు అనుమతి లేకుండా, టవర్‌కు సంబంధించిన నష్టపరిహారం, పంటతాలూకా, లైన్‌ల కారిడార్‌లకు సంబంధించి నష్టపరిహారం చెల్లించకుండా, రైతుకు సమాచారం ఇవ్వకుండా ఈ విధంగా చేయటం చట్టవిరుద్ధమన్నారు.

చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే చట్టం ఉల్లంఘనకు పాల్పడటాన్ని వారు ఖండించారు. ఈ విషయంపై ఆర్డీవో విచారించి తగు చర్యలు తీసుకోవాలని వారు ఆర్డీవోను కోరారు. కార్యక్రమంలో రైతులు వేమూరి కృష్ణారావు, పల్నాటి చలపతిరావు, జన్యావుల పాపారావు, పల్నాటి గంగాధర్‌రావు, అద్దేపల్లి జగపతిసాయి, పల్నాటి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

- నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ త్రిపాఠి-

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)
జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం బందరు, గుడివాడ సబ్ డివిజన్ల నేర సమీక్షా సమావేశం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఇసుక రవాణాదారులు సంబంధిత పత్రాలను రవాణా సమయంలో తప్పనిసరిగా దగ్గరుంచుకోవాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను ఉపేక్షించేది లేదన్నారు. కృష్ణా, దాని ఉప నదులలో నాణ్యమైన ఇసుక లభ్యమవుతున్నందున అక్రమ రవాణాకు పాల్పడుతున్నారన్నారు. వీరిని అరికట్టేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

అనంతరం బందరు, అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో నమోదైన కేసుల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలన్నారు. తప్పిపోయిన, ఇంటి నుంచి వెళ్ళిపోయిన వారి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనుమానితులపై నిరంతరం నిఘా కొనసాగాలన్నారు. నేరస్తులు తమ పరిధిని విస్తృతం చేసుకుంటున్నారని, ఈ నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా మెలగాలన్నారు. సమావేశంలో అవనిగడ్డ డీఎస్పీ ఖాదర్‌ఖాన్, బందరు సీసీఎస్ డీఎస్పీ ధర్మేంద్ర, మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు, సీఐలు పాల్గొన్నారు.

బొడ్డపాడులో జ్వరాలు తగ్గుముఖం

మరో మూడు రోజుల్లో వైద్య శిబిరం ఎత్తివేత


బొడ్డపాడు సబ్‌సెంటర్‌లో ప్రత్యేక వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ గోపాలనాయక్

బొడ్డపాడు(తోట్లవల్లూరు): మండలంలోని బొడ్డపాడు ఆరోగ్య ఉపకేంద్రంలో మరో మూడు రోజులు మాత్రమే ప్రత్యేక వైద్య శిబిరం ఉంటుందని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోపాలనాయక్ శుక్రవారం తెలిపారు. గ్రామంలో జ్వరాలు మళ్ళీ ప్రబలటంతో ఈనెల 6న ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, మూడు రోజుల నుంచి కొత్తగా జ్వరాల వచ్చిన వారెవరు లేరన్నారు. శుక్రవారం ఒక్క జ్వరం కేసు నమోదు కాలేదన్నారు. పాత జ్వరాల బాధితులే వస్తుంటే వారికి మందులు ఇవ్వడం, నీరసంతో ఉంటే సెలైన్ పెట్టటం చేస్తున్నామని చెప్పారు. ల్యాబ్ సౌకర్యం కూడా కల్పించామన్నారు. ఇక కొత్తగా జ్వరాలు లేనందున వచ్చే సోమవారంతో వైద్య శిబిరాన్ని ఎత్తివేస్తామని గోపాలనాయక్ తెలిపారు. ఉపకేంద్రంలో ఏఎన్‌ఎం వద్ద మందులు తీసుకోవచ్చని, ఇంకా ఎవరైనా జ్వరంతో ఉంటే తోట్లవల్లూరు పీహెచ్‌సీకి రావచ్చని సూచించారు.

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించటంతో పాటు పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ గోపాలనాయక్ చెప్పారు. అలాగే ఇళ్ళవద్ద పాత సీసాలు, టైర్లు, కొబ్బరిబొండం చిప్పలు, పాత బక్కెట్లలో నిల్వవుంటే నీటిని పారబోయాలని, లేకుండా ఆ నిల్వ నీటిలో పుట్టేదోమ కుట్టటం వల్ల విషజ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని తెలిపారు. మురుగు గుంటల్లో కిరోసిన్ లేదా ఆయిల్ పోస్తే దోమల లార్వా చనిపోతుందన్నారు. పంచాయతీ సిబ్బంది వారానికొకసారి ఎబేట్ మందును స్ప్రే చేస్తుండాలని, రోడ్లపై మురుగు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని డాక్టర్ నాయక్ కోరారు.

జయజానకి నాయక చిత్రంలో

సాగర సంగమం చిత్రీకరణ అద్భుతం

ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ: పవిత్ర సాగర సంగమక్షేత్రాన్ని దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ జయజానకి నాయక చిత్రంలో అద్భుతంగా తెరకెక్కించారని, ఈ సినిమా ద్వారా దివిసీమకు మరింత ప్రాచుర్యం కలుగుతుందని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వంలో బెల్లకొండ సాయిశ్రీనివాస్, రకుల్ ప్రీత్‌సింగ్ జంటగా నటించిన జయ జానకి నాయక చిత్రంలోని పలు సన్నివేశాలను సాగర సంగమంలో చిత్రీకరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా శుక్రవారం విడుదల కావటంతో అవనిగడ్డలోని వెంకటేశ్వర థియేటర్‌లో బుద్ధప్రసాద్ తిలకించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాగర సంగమ దృశ్యాలు, దివిసీమ విశిష్టత జయజానకి నాయక సినిమాద్వారా తెలుగు ప్రేక్షకులందరికీ తెలిసే అవకాశం లభించిందన్నారు. దివిసీమ ఔన్నత్యాన్ని తెలిపేలా ప్రముఖ రచయిత జొన్నవిత్తుల రామలింగశాస్త్రి రచించిన శ్లోకం అద్భుతంగా ఉందని ప్రశంసిచారు. ఈ చిత్రం విడుదల ద్వారా పర్యాటకంగా దివిసీమ మరింత ప్రాచుర్యం పొందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దివిసీమలో సినిమాను చిత్రీకరించిన దర్శకుడు బోయపాటి శ్రీను, హీరో సాయిశ్రీనివాస్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అవనిగడ్డ, మోపిదేవి ఎంపీపీలు బి.కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, అవనిగడ్డ జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, దివి గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్ (రాజా), స్వచ్ఛ అవనిగడ్డ సొసైటీ అధ్యక్షుడు కె.ఈశ్వరరావు, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు, లంకమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శ్రీరాములు, కనకదుర్గ దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు విశ్వనాథపల్లి పాప చిత్రాన్ని తిలకించిన వారిలో ఉన్నారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్: లై, **కోమల:** నేనే రాజు నేనే మంత్రి, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** లై

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 14 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 12న

(ఆగస్టు 11వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

నాగాయలంక: 'మీ ఇంటికి మీ భూమి' రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ సిహెచ్.వీరాంజనేయప్రసాద్ అన్నారు. శుక్రవారం పర్రచివర పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో రైతుల నుంచి 20 అర్జీలను స్వీకరించారు. ఎమ్మార్వై బి.మంజూష, సర్పంచ్ భోగాది రమాదేవి, వీఆర్వో టి.జి.ఎస్.సాయిబాబు పాల్గొన్నారు.

22 అర్జీలు స్వీకరణ

మోపిదేవి: వెంకటాపురంలో శుక్రవారం మీ ఇంటికి మీ భూమి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సర్పంచ్ తుమ్మా వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో 22 మంది రైతులు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను తహసీల్దార్ జె.విమలకుమారికి అందజేశారు. ఎంపీటీసీ సభ్యురాలు తుమ్మా నాగమణి, ఆర్ఐ పి.శ్రీనివాసరావు, వీఆర్వో మల్లిక్, కార్యదర్శి కె.రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే..

లింగారెడ్డిపాలెం (కోడూరు) : రైతు సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్‌బాబు తెలిపారు. శుక్రవారం లింగారెడ్డిపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద మీ ఇంటికి మీభూమి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ, అర్జీలను అతితక్కువ వ్యవధిలో పరిష్కరించటానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 46 మంది రైతులు అర్జీలను అందజేశారు. సర్పంచ్ గుర్రం బసవయ్య, ఆర్ఐ నాగవల్లిక, వీఆర్వోలు కె.ప్రసాదరావు, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మల్లంపల్లిలో 30 అర్జీలు..

మల్లంపల్లి (ఘంటసాల): మల్లంపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం తహసీల్దార్ కె.శివరామ కృష్ణారావు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, రైతుల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం మీఇంటికి మీభూమి గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. 30 మంది రైతులు అర్జీలను అధికారులకు అందజేశారు. సర్పంచ్ నాగలక్ష్మి, ఎంపీపీ అందె సూర్యభవాని, ఎంపీటీసీ సభ్యురాలు చింతా ఉమాదేవి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


లింగారెడ్డిపాలెంలో అర్జీలు స్వీకరిస్తున్న డీటీ శ్రీధర్‌బాబు


గణపేశ్వరం దుర్గానాగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీవ్రతం

గణపేశ్వరం (నాగాయలంక): శ్రావణమాసం పురస్కరించుకుని గణపేశ్వరం దుర్గానాగేశ్వరస్వామి ఆలయంలో గురువారం సామూహిక వరలక్ష్మీవ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణపేశ్వరం, తలగడదీవి, బర్రంకుల, దిండి, పర్రచివర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అర్చకులు సాయిశర్మ అర్చకత్వంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. సమరసతా సేవా ఫౌండేషన్ సమకూర్చిన పూజా సామాగ్రి, లక్ష్మీరూపులను ఆలయ కమిటీ ఛైర్మన్ మండల రాంబాబు అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు పిరాటి శ్రీనివాసరావు, కన్వీనర్ రేమాల శ్రీనివాసరావులు పర్యవేక్షించారు.

మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి..

మోపిదేవి: మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీవ్రతాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత ఈవో ఎం.శారదాకుమారి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన అర్చకులు బుద్ధు పవన్‌కుమారశర్మ, బాలకృష్ణశర్మల ఆధ్వర్యంలో 108 మంది మహిళలు వరలక్ష్మీవ్రతంలో పాల్గొన్నారు. మహిళలు లలితా సహస్రనామ పారాయణం 108సార్లు గావించి పసుపు,కుంకుమలతో విశేష పూజలు చేశారు.

కొత్తమాజేరు రామాలయం..

మాజేరు (చల్లపల్లి): కొత్తమాజేరు రామాలయంలో శుక్రవారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీవ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 200 మంది మహిళలు వరలక్ష్మీదేవికి పూజలు చేశారు. విజయనగరం జిల్లాకు చెందిన నిర్మలానంద స్వామీజీ, ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ తోట సురేష్‌బాబు, మండల కన్వీనర్ రాధాకృష్ణ, ధర్మ ప్రచారక్ అశోక్‌కుమార్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. బృందావనం శ్రీనివాసాచార్యులు పర్యవేక్షించారు.

ఘనంగా 'అక్షరదీవెన'

మోపిదేవి: స్థానిక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం చిన్నారులకు సామూహిక అక్షరదీవెన కార్యక్రమం ఘనంగా జరిగింది. దేవాదాయ, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అక్షరదీవెన కార్యక్రమాన్ని ఈవో ఎం.శారదాకుమారి ప్రారంభించారు. ప్రధాన అర్చకులు బుద్ధు పవన్‌కుమారశర్మ, వేదపండితులు నౌఢూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మల ఆధ్వర్యంలో అర్చకబృందం వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా అక్షరదీవెనను ప్రారంభించారు. చిన్నారులకు పలక, బలపాలను అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావు, నాగమల్లేశ్వరరావు, చెన్నకేశవులు పర్యవేక్షించారు.


చిన్నారులకు పలక, బలపం అందజేస్తున్న ఈవో శారదాకుమారి

మధ్యాహ్న భోజనంపై శ్రద్ధ తీసుకోండి

వెంకటాపురం (మోపిదేవి): ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహసీల్దార్ విమలకుమారి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం వెంకటాపురంలో పాఠశాలలను ఆమె సందర్శించారు. విద్యాబోధన జరుగుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట గదిని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. హెచ్‌ఎంలు నాగేంద్రమ్మ, రజనికుమారి పాల్గొన్నారు.

'ముక్కాలు' గ్రంథావిష్కరణ నేడు

అవనిగడ్డ: దివిసాహితీ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత జి.వి.పూర్ణచంద్ రచించిన 'ముక్కాలు' గ్రంథావిష్కరణ కార్యక్రమం స్థానిక గాంధీక్షేత్రంలో ఈ నెల 12న జరుగుతుందని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్ తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు గ్రంథాన్ని ఆవిష్కరిస్తారని, తొలిప్రతిని కృష్ణాజిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ స్వీకరిస్తారని చెప్పారు. అనంతరం పూర్ణచంద్‌ను సన్మానిస్తారని చెప్పారు.

846 మందికి ఎన్టీఆర్ గృహాలు

కోడూరు: అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తామని హౌసింగ్ ఏఈ రామ్‌నాయక్ తెలిపారు. శుక్రవారం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో ఏఈ మాట్లాడుతూ, మండలంలోని 846 మందిని అర్హులుగా గుర్తించి గృహాలు మంజూరు చేసినట్టు చెప్పారు. లబ్ధిదారులు స్థానిక మండల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ఘంటసాల: మల్లంపల్లి పంచాయతీ పరిధిలోని బోళ్లపాడులో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీపీ అందె సూర్యభవాని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం గురించి కార్యకర్తను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు నాణ్యమైన భోజనం అందించాలని ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో అందె జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక గృహాలు నిర్మించుకోండి

నాగాయలంక: పక్కాగృహాలు మంజూరయ్యేంతవరకు తాత్కాలిక గృహాలు నిర్మించుకోవాలని ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ ఎస్టీలను కోరారు. ఎదురుమొండి శివారు జింకపాలెంలో తొమ్మిది మంది ఎస్టీలకు ఎస్టీ కార్పొరేషన్ నుంచి తాత్కాలిక గృహాల నిర్మాణాల కోసం ఒక్కొక్కరికి రూ.9,300 మంజూరయ్యాయి. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తొమ్మిది మంది లబ్ధిదారులకు చెక్కులను ఎంపీపీ, ఎంపీడీవో ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంత్యోదయ యానాదుల కమిటీ జిల్లా నేత నక్కా విజయబాబు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో తట్టు, పొంగు వ్యాధుల నివారణ


చల్లపల్లిలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు. నాగాయలంకలో టీకాలు వేస్తున్న ఆరోగ్య కార్యకర్త

చల్లపల్లి: ఎంఆర్ వ్యాక్సిన్ ద్వారా చిన్నారుల్లో తట్టు.. పొంగు వ్యాధులను నివారించవచ్చని ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి పేర్కొన్నారు. స్థానిక విజయ అకాడమీలో శుక్రవారం ప్రారంభమైన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ, 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు బాలబాలికలకు వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి పిల్లల వైద్యనిపుణులు సాంబశివరావు వైద్యసిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు, ఎంపీహెచ్ఈవో టి.శ్రీను బాబు, హెల్త్ సూపర్‌వైజర్ వి.వి.సుబ్బారావు, ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

89 మంది చిన్నారులకు ..

నాగాయలంక: తట్టు, పొంగు వ్యాధి నిరోధక టీకాలను శుక్రవారం స్థానిక అంబేద్కర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో 89 మంది చిన్నారులకు వైద్యసిబ్బంది వేశారు. వార్డు సభ్యురాలు చీరాల నాగమణి, ఆరోగ్యకార్యకర్త బి.విజయ, ఆశాకార్యకర్త ఎం.జయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త ఎం.నిర్మలాజ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో..

అవనిగడ్డ: స్థానిక నారాయణ పాఠశాలలో బందరు ఆర్డీవో పి.సాయిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహసీల్దార్ ఆసియానాయక్, హెల్త్ సూపర్‌వైజర్ అరజా సుబ్రహ్మణ్య ప్రసాద్, పలువురు ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణాలు మంజూరు చేయండి

బ్యాంకర్ల సమావేశంలో ఎంపీడీవో సునీతాశర్మ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సునీతాశర్మ

అవనిగడ్డ: అర్హులందరికీ రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలని ఎంపీడీవో సునీతాశర్మ బ్యాంక్ అధికారులకు సూచించారు. స్థానిక మండల కార్యాలయంలో శుక్రవారం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ఈ నెల 22, 23 తేదీల్లో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలంలో కార్పొరేషన్ రుణాల కోసం మొత్తం 2,223 దరఖాస్తులు వచ్చాయన్నారు. కాపు కార్పొరేషన్‌కు 110 యూనిట్లకు 1514 దరఖాస్తులు, బీసీలకు 52 యూనిట్లకు 340, ఎస్సీలకు 43 యూనిట్లకు 272, ఎస్టీలకు 3 యూనిట్లకు ఆరు, ముస్లీం మైనార్టీకి 2 యూనిట్లకు 43, క్రిస్టియన్ మైనార్టీ ఒక యూనిట్‌కు ఒక దరఖాస్తు వచ్చినట్లు వివరించారు. మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు, ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ సీనియర్ కార్యకర్త 'తలశిల' మృతి

నాగాయలంక: నాగాయలంకకు చెందిన ఆర్ఎస్ఎస్ సీనియర్ కార్యకర్త, రిటైర్డ్ సబ్‌ట్రెజరీ అధికారి తలశిల వెంకటేశ్వరరావు (90) మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కొంతకాలంగా అస్వస్థులుగా ఉన్న వెంకటేశ్వరరావు విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచినట్లు బంధువులు తెలిపారు.

మంచినీరు వృథా



స్థానిక అంబేద్కర్‌నగర్‌లో వాటర్ ట్యాంక్ నుంచి మంచినీరు వృథాగాపోతోంది. శుక్రవారం వాటర్ ట్యాంక్ నిండిపోవటంతో అవుట్‌లెట్ నుంచి నీరు వృథాగా పోతున్నా ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్థులు తెలిపారు. వాటర్ ట్యాంక్‌ను తరచూ పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని వారు కోరుతున్నారు. **-నాగాయలంక**

తాగుబోతుల సయ్యాట.. ప్రజలకు ప్రాణసంకటం!

మందు కిక్కు.. మనం ఏం చేస్తున్నామో తెలియని స్థితికి చేరుస్తుంది. మద్యం ఎక్కువై మందుబాబులు చేసే విన్యాసాలు ప్రజలకు చిరాకులు తెప్పించటంతో పాటు ఇబ్బందులకు గురిచేస్తుంటాయి. చల్లపల్లిలో ఉన్న ఒకే ఒక్క మద్యంషాపు ఊరి చివరన ఉండటంతో మందుబాబులు మద్యం తాగి వస్తూ దారిలోనే మత్తు ఎక్కువై రోడ్డుపైనే విశ్రాంతి తీసుకుంటున్నారు. పట్టపగలే రోడ్డుపై వారు చేస్తున్న విన్యాసాలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

- పట్టపగలే నడిరోడ్డుపై నాట్యం..!
- రాత్రివేళ ఆదమరిచి నిద్రిస్తున్న వైనం
- భయాందోళనలో స్థానికులు
- అసౌకర్యానికి గురౌతున్న విద్యార్థులు

(చల్లపల్లి)

చల్లపల్లి ప్రధాన సెంటర్లో గతంలో నాలుగు మద్యం షాపులు ఉండేవి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో జాతీయ రహదారికి దూరంగా షాపులు మార్చాల్సి రావటంతో చల్లపల్లిలో షాపులు ఏర్పాటు కాలేదు. జనావాసాల నడుమ మద్యం షాపులు పెట్టేందుకు ప్రజలు అంగీకరించకపోవడం, పలు ప్రాంతాల్లో మందుషాపులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయటంతో కేవలం ఒక్కషాపు మాత్రమే ప్రారంభమయింది. పెదకళ్లేపల్లి రోడ్డులో ఆక్వాఫీడ్స్ దాటిన తర్వాత మందుషాపు ఏర్పాటు చేసుకున్నారు. దూరమైనా మద్యం అన్నిటికంటే ముఖ్యం కావటంతో మందు



చల్లపల్లి-పెదకళ్లేపల్లి రోడ్డులో పట్టపగలే తప్పగాని రోడ్డుకు అడ్డంగా పడుకున్న మందుబాబు

బాబులు అక్కడికే వెళుతున్నారు.

ఊరు చివరలో ఉన్న మద్యం దుకాణంలో మందుకొట్టిన తర్వాత మత్తు ఎక్కువై మందుబాబులు రోడ్డుపై విన్యాసాలు చేస్తున్నారు. పట్టపగలే రోడ్డుపై పడుకుని అల్లరి చేస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళ సైతం



తప్పతాగి రాత్రివేళ రోడ్డుపై నిద్రిస్తూ..

ఆదమరిచి రోడ్డుపైనే నిద్రిస్తున్నారు. అసలే ఇరుకు రహదారి, నిత్యం రద్దీగా ఉండే మార్గంలో ఈ తరహా నిద్రలు ప్రమాదానికి దారితీస్తాయని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే పెద్ద ప్రమాదాలే జరుగుతాయి.

ఇదే మార్గంలో రెండు కళాశాలలు సైతం ఉన్నాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిపోయే విద్యార్థులకు మందుబాబుల విన్యాసాలు అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. మందుబాబుల విన్యాసాలు అరికట్టేందుకు, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు ఆ ప్రాంతంలో పోలీసులు విధులు నిర్వర్తిస్తే కొంతవరకు ఇబ్బందులు తొలగే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

అలరించిన అష్టలక్ష్మిలు



శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని స్థానిక విద్యానికేతన్ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం అష్టలక్ష్మిల అవతారంలో విద్యార్థినులు అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పి.లంకమ్మ ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో భక్తిభావం పెంపొందించటానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు చెప్పారు. తొలుత అష్టలక్ష్మిల ఆధ్వర్యంలో ప్రదర్శించిన కూచిపూడి నాట్యం పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. **-అవనిగడ్డ**



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

అవనిగడ్డ: అగ్నిప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి అమరేశ్వరరావు అన్నారు. స్థానిక మండలి వెంకట కృష్ణారావు బీఈడీ కళాశాలలో శుక్రవారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ గుడిసేవ విష్ణుప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమరేశ్వరరావు మాట్లాడుతూ, వంట చేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్యాస్ సిలెండర్ వినియోగించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, తద్వారా అగ్నిప్రమాదాలను నివారించే వీలు కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలపై మహిళలకు పలు సూచనలు, సలహాలు అందించారు. అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

- విజయవాడలో మిలియన్ మార్చ్ 1న

అవనిగడ్డ: సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) విధానం రద్దు చేయాలంటూ సెప్టెంబర్ 1న విజయవాడలో మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పలువురు ఉద్యోగులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మిలియన్ మార్చ్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఉపసభాపతి బుద్ధప్రసాద్ చేతులమీదుగా విడుదల చేయించారు. సెప్టెంబర్ 1న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాల వరకు మిలియన్ మార్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు.

సన్‌ఫ్లవర్‌లో విద్యార్థి సంఘం ఎన్నికలు

చల్లపల్లి: స్థానిక విజయశ్రీ సన్‌ఫ్లవర్ హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నియమావళి, ఎన్నిక విధానం, నియమ నిబంధనలు తెలియజేసే ఉద్దేశ్యంతో ప్రజాస్వామ్యయుత పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలల్లో ఈ విధంగా ఎన్నికలు నిర్వహించటం ద్వారా ప్రజాస్వామ్య విలువలు పెంపొందుతాయని సన్‌ఫ్లవర్ విద్యాసంస్థల అధినేత ఎం.డి.వి.ఎస్.ఆర్.పున్నంరాజు తెలిపారు. పదో తరగతి చదువుతున్న షేక్ రియాజ్‌ఘోరి, కె.శ్రీజలు ఎస్‌పీఎల్ (స్కూల్ పీపుల్ లీడర్)గా 191 ఓట్లతో విజయం సాధించారు. ఆర్.చిన్నమ్మచౌదరి, బి.జగదీష్‌లను డిఎస్‌పీ (డిప్యూటీ స్కూల్ పీపుల్ లీడర్)లుగా గెలుపొందారు.

పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

అవనిగడ్డ: వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి వద్ద, పాఠశాలలోనూ పరిశుభ్రత కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని హెచ్ఈపీఎస్ ప్రాజెక్టు మేనేజర్ బద్రి నారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద పరిశుభ్రత పాటించే విధంగా విద్యార్థులను ప్రతినిత్యం సమాయత్తం చేయాలన్నారు. హెల్త్ అండ్ హైనజిక్‌పై ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అవగా హన కల్పించారు. చేతులు పరిశుభ్రం చేసుకోవటం ద్వారా పలు వ్యాధులను దూరంగా ఉంచవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు క్లస్టర్ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో రోటరీక్లబ్

వెలివోలు (చల్లపల్లి): పర్యావరణ పరిరక్షణకు చల్లపల్లి రోటరీక్లబ్ విశేష కృషిచేస్తున్నట్లు కేసీపీ డీజీఎం రామ్మోహనరావు పేర్కొన్నారు. వెలివోలులో ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. మొక్కలకు రక్షణగా ట్రీగార్డులను అమర్చారు. ఈ సందర్భంగా డీజీఎం మాట్లాడుతూ, మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ విధిగా చేపట్టాలని, నాటిన మొక్కను సంరక్షించాలని కోరారు. క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి ట్రీగార్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రొటోరియన్లు వెంకట నరసయ్య, వేణుగోపాల్, వి.రామకోటిరెడ్డి, గ్రామపెద్దలు రత్నప్రసాద్, నాగేశ్వరరావు, వీరబాబు, విజయ్ కుమార్, నరేంద్ర పాల్గొన్నారు.

డీఎన్ అండ్ డీఎన్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

శ్రీకాకుళం (ఘంటసాల): దాసి నాగయ్య- నాంచారమ్మ (డీఎన్ అండ్ డీఎన్) ట్రస్ట్ సేవలు అభినందనీయమని సర్పంచ్ తిరుమలశెట్టి భవాని పేర్కొన్నారు. శ్రీకాకుళం ఎస్సీ బాలికల వసతిగృహం విద్యార్థినులకు శుక్రవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో రైటింగ్ ప్యాడ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ట్రస్ట్ నిర్వాహకులు, ఈవోపీఆర్‌డీ దాసి సీతారామారావు తన సంపాదనలో పదోవంతు సేవా కార్యక్రమాలకు వినియోగించటం ప్రశంసనీయమన్నారు. ప్రతి సంవత్సరం ట్రస్ట్ ద్వారా సేవలు అందించటం ముదావహమన్నారు. ఈ సందర్భంగా 8,9 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు జామెట్రిబాక్సులను



ప్యాడ్స్, జామెట్రిబాక్సులు అందజేస్తున్న సర్పంచ్ భవాని

అందజేశారు. శ్రీకాకుళం పంచాయతీ కార్యదర్శి నాగమణి, వార్డెన్ నిర్మలాకుమారి పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

అవనిగడ్డ: స్థానిక డిగ్రీ కళాశాలలో శుక్రవారం రక్తదానంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి.కృష్ణదొర, డాక్టర్ సురేష్‌బాబు రక్తదాన ఆవశ్యకతను వివరించారు. రక్తదానం వల్ల మరొకరికి ప్రాణదానం చేయవచ్చునని పేర్కొన్నారు. రక్తదానంపై అపోహలు వీడి విద్యార్థులు రక్తదానం చేయటానికి ముందుకు రావాలన్నారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

దివిసీమ పాలిటెక్నిక్ కళాశాల..

దివిసీమ పాలిటెక్నిక్ కళాశాలలో రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రక్తదానం చేసి ప్రాణదాతలు



రక్తదానంపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కావాలని వైద్యులు తెలిపారు. రక్తదానంపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

'మన కోసం మనం' ట్రస్ట్‌కు స్వచ్ఛ కార్యకర్త విరాళం

చల్లపల్లి: స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనలో భాగంగా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్న మన కోసం మనం ట్రస్ట్‌కు స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్త తూములూరి లక్ష్మణరావు తాను పొదుపు చేసిన డబ్బును విరాళంగా అందించి సేవాభావాన్ని చాటుకున్నాడు. స్వచ్ఛ చల్లపల్లిలో తొలి నుంచి సేవలందిస్తున్న లక్ష్మణరావు ట్రస్ట్‌కు తనవంతుగా విరాళమందించేందుకు ముంతలో డబ్బులు దాచి ఆ ముంతను ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ డిఆర్‌కె. ప్రసాద్‌కు శుక్రవారం అందజేశారు. ముంతలో డబ్బును లెక్కించగా, రూ.3453 వచ్చాయి. లక్ష్మణరావును డిఆర్‌కె, పద్మావతి దంపతులు, కార్యకర్తలు అభినందించారు.

విజయవాడ నగరానికే తలమానికంగా నిలవనున్న బెంజి సర్కిల్ ఫ్లై ఓవర్ రెండో భాగం పనులకు రంగం సిద్ధమైంది. జాతీయ రహదారుల సంస్థ ఈ పనులకు నెలాఖరున బిడ్డింగ్ పిలవబోతోంది. ఇప్పటికే పార్ట్ - 1 పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీనికి అనుసంధానంగా పార్ట్ -2 నిర్మాణం కానుంది. వచ్చే సోమవారం దీనికి సంబంధించిన కన్సల్టెన్సీ సంస్థ నుంచి డీపీఆర్ రానుంది. టెండర్ల ప్రక్రియ ఢిల్లీలో జరగనుంది.



● బెంజ సర్కిల్ వద్ద జరుగుతున్న పనులు

- నెలాఖరుకు బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ రెండో భాగానికి బిడ్డింగ్
- సోమవారం డీపీఆర్ అందచేయనున్న కన్సల్టెన్సీ సంస్థ
- పక్షం రోజుల్లో టెండర్ల ప్రతిపాదనలు సిద్ధం చేయనున్న ఎన్‌హెచ్
- ఢిల్లీలో బిడ్డింగ్ ఆహ్వానం

మలిఅడుగు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ రెండవ పార్ట్ పనులకు ఈ నెలాఖరున జాతీయ రహదారుల సంస్థ బిడ్డింగ్ పిలవబోతోంది. వచ్చే సోమవారం పార్ట్ - 2 కు సంబంధించి కన్సల్టెన్సీ సంస్థ నుంచి డీపీఆర్ రానుంది. డీపీఆర్ వచ్చిన తర్వాత బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభించటానికి పక్షం రోజుల సమయం పడుతుంది. బిడ్డింగ్ ప్రపోజల్స్‌ను ఇక్కడి అధికారులు రూపొందించాల్సి ఉంటుంది. పక్షం రోజుల్లో వీటికి సంబంధించిన ప్రతిపాదనలను ఎన్‌హెచ్ అధికారులు పూర్తి చేసి ఢిల్లీలోని ఉన్నతాధికారులకు పంపిస్తారు. ఢిల్లీలోనే పార్ట్-2 కు టెండర్లు పిలుస్తారు. టెండర్లలో పాలు పంచుకునే సంస్థలకు అవి చేయాల్సిన పనికి సంబంధించి తర్వాత ఇక్కడి ఎన్‌హెచ్ అధికారులు రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ (ఆర్‌ఎఫ్‌పీ)ను విడుదల చేస్తారు. ఆర్‌ఎఫ్‌పీ ప్రకారం ఔత్సాహిక కాంట్రాక్టు సంస్థలు టెక్నికల్, ఫైనాన్షియల్ బిడ్లను సమర్పిస్తాయి. బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పార్ట్ - 2 పనులకు సంబంధించి జాతీయ రహదారుల సంస్థ టెండర్లు పిలుస్తున్నప్పటికీ స్పందన వచ్చే విషయం అనుమానంగానే ఉంది. బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పార్ట్ - 1 పనులు చేపడుతున్న దిలీప్ బిల్డ్ కాన్ సంస్థ మాత్రమే దీనికి బిడ్ వేసే పరిస్థితి కనిపిస్తోంది. ఏ సంస్థ ముందుకు రాకపోతే దిలీప్ బిల్డ్‌కాన్‌కు దక్కుతుంది. ఇంత దానికి టెండర్లు పిలవటం దేనికని, పార్ట్ - 1పనులు చేపడుతున్న దిలీప్ సంస్థకే అప్పగిస్తే సమస్య ఉండదు కదా అన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

అయితే జాతీయ రహదారుల సంస్థ నిబంధనలను మీరి టెండర్లు పిలవకుండా సింగిల్ సంస్థకు కేటాయించలేమని, దేశంలో ఎక్కడా ఇలాంటివి జరగలేదని చెబుతోంది. వాస్తవానికి పార్ట్ - 1 టెండర్లకు సంబంధించి చూస్తే.. అప్పటి ఫ్లై ఓవర్ ప్రతిపాదన జ్యోతి కన్వెన్షన్ నుంచి నిర్మలా జంక్షన్ వరకు మాత్రమే ఉంది. ఆ తర్వాత పొడిగించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేసినా, ప్రతిపాదనలు పంపినా ఎన్‌హెచ్ ఉన్నతాధికారులు తిరస్కరించారు. ఈ క్రమంలో విజయవాడ - మచిలీపట్నం నాలుగు లేన్ల జాతీయ రహదారి విస్తరణ పనులతో కలిపి ఫ్లై ఓవర్‌కు కూడా కలిపి టెండర్లు పిలవటం జరిగింది. టెండర్లలో దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ పాల్గొని ఏకంగా కాంట్రాక్టు దక్కించుకుంది. ఎన్‌హెచ్ అధికారులు అపాయింట్ డేట్ ఇవ్వగానే కాంట్రాక్టు సంస్థ తక్షణం విజయవాడ - మచిలీపట్నం విస్తరణ పనులు చేపట్టింది. ఇదే సందర్భంలో బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పనులకు సంబంధించి సమాయత్తమైంది. ఈ దశలో ప్రతిపాదిత ఫ్లై ఓవర్ నగర ట్రాఫిక్ సమస్యలను తీర్చటానికి సరిపోదన్న ఉద్దేశ్యంతో విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ రమేష్ హాస్పిటల్ జంక్షన్ వరకు పొడిగించాలని కేంద్ర స్థాయిలో ఒత్తిడి తీసుకు వచ్చారు. ఆ తర్వాత ఎన్‌హెచ్ ఉన్నతాధికారులు కూడా విజయవాడ వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన తర్వాత ఆరువందల మీటర్లకు పైగా ఉన్న పాత ఫ్లై ఓవర్ డిజైన్‌ను కాదని, మొత్తం ఒక కిలోమీటర్ పైబడి నిడివితో రమేష్ హాస్పిటల్ జంక్షన్ వరకు పొడిగించటానికి అనుమతి ఇచ్చారు. దీంతో అదనంగా 800 మీటర్ల పైబడి ఫ్లై ఓవర్‌ను నిర్మించాల్సి ఉంది. మొదటి 600 మీటర్లకు అప్పటికే టెండర్లు పిలవటంతో .. మళ్ళీ వాటిని రద్దు చేస్తే కాలహరణం జరుగుతుందని ఎన్‌హెచ్ భావించింది. అంతకు ముందు బీఓటీ విధానంలో టెండర్లు పిలిచినపుడు తీవ్రజాప్యం నెలకొనటంతో ఎన్‌హెచ్ అధికారులు ఈపీసీలో పిలిచిన టెండర్లను రద్దు చేయకూడదని భావించారు. ప్రస్తుత సెంట్రల్ డివైడర్ స్థానంలో నాలుగు వరసల ఫ్లైఓవర్‌ను నిర్మించాల్సి ఉండగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఫ్లైఓవర్ విజయవాడకు ఐకానిక్‌గా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రస్తుత గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో రెండు వరసలతో మూడు లేన్లతో ఒక్కో ఫ్లై ఓవర్ ఉండేలా డిజైన్ సెలెక్ట్ చేశారు. ఆ డిజైన్ ప్రకారమే పార్ట్-1 పనులు చేపట్టడానికి దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ అంగీకరించి మట్టినమూనాలను పరీక్షించింది. ప్రస్తుతం పనులు పతాక స్థాయిలో జరుగుతున్నాయి. పార్ట్-2 ఫ్లై ఓవర్ పనులకు సంబంధించి కూడా ఇదే డిజైన్‌తో పార్ట్-1కు అనుసంధానంగా చేపట్టవలసి ఉంది. దీనికి సంబంధించి టెండర్లు పిలవాల్సి ఉంది. పూర్తి ఫ్లైఓవర్ కాకుండా రెండవ పార్ట్‌కు టెండర్లు పిలవటంతో ఏ సంస్థ కూడా ముందుకు వచ్చే పరిస్థితి కనిపించటం లేదు. ఒకవేళ ఏదైనా సంస్థ ముందుకు వచ్చి దక్కించుకుంటే.. రెండు సంస్థల మధ్య సమన్వయం చాలా ముఖ్యం. దిలీప్ బిల్డ్‌కాన్ దక్కించుకుంటే టెక్నికల్‌గా సమస్యలేమీ ఉండవు. నెలాఖరుకు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తం

- సాంకేతికను అందిపుచ్చుకోండి
- డీజీపీ నండూరి సాంబశివరావు
- కేఎల్‌యూలో 'యాంత్రిక్ - 2017' ప్రారంభం

తాడేపల్లి : అధునాతన పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, అటువంటి వారితో అప్రమత్తంగా ఉండాలని డీజీపీ నండూరి సాంబశివరావు అన్నారు. కేఎల్ యూనివర్సిటీలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న యాంత్రిక్ - 2017 సాంకేతిక ఉత్సవాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అధునాతన సాంకేతి పరిజ్ఞానం కారణంగా ప్రపంచం వేగంగా ముందుకు వెళుతుందన్నారు. దానికి అనుగుణంగానే విద్యార్థులు తమ ఆలోచనలును పెంపొందించుకోవాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజల అవసరాలతో పాటు భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకుని వినూత్న యంత్రాలను రూపొందించాలన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఉద్యోగాలు పొందడం గొప్పకాదని, చేస్తున్న ఉద్యోగాలలో నైపుణ్యం, ప్రతిభ అవసరమన్నారు. నైపుణ్యం లేని కారణంగానే నిరుద్యోగం పెరుగుతుందన్నారు. తయారీరంగంతో పాటు ఇతర రంగాలలో సైతం మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు.

కేఎల్‌యూ వీసీ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీలో పరిశోధనుకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రూ.35 కోట్ల విలువ గల 110కి పైగా ప్రాజెక్టులను యూనివర్సిటీలో చేస్తున్నట్లు చెప్పారు. మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనాధ్ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సులో భాగంగా పేపర్, పోస్టల్ ప్రదర్శనతో పాటు నమూనాల ప్రదర్శన నిపుణులతో సదస్సులు, జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కేఎల్‌యూ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, వై స్ర్కీన్స్ ఎండీ రత్నకుమార్, ఇస్రో ఛీఫ్ సిస్టం మేనేజర్ హెలెన్ బాసిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




జ్యోతి ప్రజ్వలన చేసి యాంత్రిక్-2017ను ప్రారంభిస్తున్న డీజీపీ సాంబశివరావు, సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జీఎస్టీపై వ్యాపారులకు అవగాహన



సదస్సులో ప్రసంగిస్తున్న ఎక్సైజ్ కమిషనర్ శ్రీహరి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అన్ని రకాల పన్నులకు ఒకే విధానాన్ని ప్రవేశపెట్టిందని, దీనికి అనుగుణంగా జీఎస్టీ అమలులోకి వచ్చిందని సెంట్రల్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీహరి తెలిపారు. లక్ష్మీపురంలోని ఏపీ కాటన్ అసోసియేషన్ హాలులో శుక్రవారం జీఎస్టీ అమలుపై వ్యాపారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఏపీ కాటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఘంటా జగన్నాథం అధ్యక్షత వహించారు. శ్రీహరి మాట్లాడుతూ జీఎస్టీపై క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొత్త పన్నుల విధానం అమలులోకి వచ్చిన తరువాత ప్రారంభంలో అనేక సమస్యలు ఉంటాయన్నారు. దశలవారీగా అన్ని పరిష్కారం అవుతాయన్నారు. కాటన్, స్పిన్నింగ్ మిల్లు, జిన్నింగ్ మిల్లుల యజమానులు అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ నాగేంద్రరావు, శ్రీనివాస్, కొర్రపాటి రామారావు, కృష్ణా, పెరుమాళ్ల శంకర్ తదితరులు ప్రసంగించారు.



● డీపీఆర్ తయారీకి కేఎఫ్‌డబ్ల్యూ గైడ్‌లైన్స్ ● గైడ్‌లైన్స్ ప్రకారం కన్సల్టెన్సీ కోసం ఏఎంఆర్‌సీ టెండర్లు
● ఢిల్లీలో రామకృష్ణారెడ్డి బిజీ బిజీ ● లైట్ రైల్ ప్రాజెక్టుపై కేఎఫ్‌డబ్ల్యూ, ఏఎఫ్‌డీ సంస్థల సమావేశానికి హాజరు

లైట్ రైల్‌కు.. డీపీఆర్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): నగరానికి 'లైట్ రైల్ ' రవాణా వ్యవస్థకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేయటానికి రంగం సిద్ధం అవుతోంది. జర్మనీ ఆర్థిక సంస్థ కేఎఫ్‌డబ్ల్యూ డైరెక్షన్ మేరకు డీపీఆర్‌కు శ్రీకారం చుట్టాలని అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) భావిస్తోంది. డీపీఆర్ రూపకల్పనలో కేఎఫ్‌డబ్ల్యూ మార్గదర్శకాలను ఏఎంఆర్‌సీకి నిర్దేశించనుంది. కేఎఫ్‌డబ్ల్యూ సూచించే మార్గదర్శకాల మేరకు కన్సల్టెన్సీ కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించింది. అతి తక్కువ వ్యవధిలోనే డీపీఆర్ ఇచ్చే విధంగా కన్సల్టెన్సీ సంస్థకు, ఏఎంఆర్‌సీ సూచించనుంది. లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి ఢిల్లీలోకి ప్రధాన ఆర్థిక సంస్థలు కేఎఫ్‌డబ్ల్యూ, ఏఎఫ్‌డీల పిలుపు మేరకు ఏఎంఆర్‌సీ ఎండీ రామకృష్ణారెడ్డి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీలో రెండు రోజుల పాటు ఆయన లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి వివిధ దేశాలలో అమలు జరుగుతున్న విధానాలపై జరుగుతున్న చర్చలో పాల్గొన్నారు. అనేక దేశాలకు సంబంధించిన లైట్ రైల్ ప్రాజెక్టు ప్రజంటేషన్స్‌ను ఈ సందర్భంగా వీక్షించారు. విజయవాడలో ఏ విధంగా ఉంటే బాగుంటుందన్న దానిపై తర్వాత ఆర్థిక సంస్థలతో చర్చించటం జరిగింది. విజయవాడకు అనుగుణమైన లైట్ రైల్ ప్రాజెక్టు సాకారానికి సంబంధించి తగిన మార్గదర్శకాలను రూపొందించి ఇస్తామని ఆ దిశగా కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఎంపిక చేసి డీపీఆర్ నివేదిక స్వీకరించాలని చెప్పినట్టు తెలుస్తోంది.

సర్వత్రా ఆసక్తి..

లైట్ రైల్ ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్య ప్రాజెక్టుగా ఉంటుందా? పీపీపీ విధానంలో చేపడతారా అన్న దానిపై మొదటి నుంచి ఆసక్తి నెలకొంది. ఏఎంఆర్‌సీ మాత్రం సాధ్యమైనంత మేర కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో ముందుకు తీసుకు వెళ్లాలని భావిస్తోంది. విజయవాడ నగర జనాభాను, ఎఫ్ఐఆర్ఆర్ శాతం, ప్రాజెక్టు వ్యయానికి అవుతున్న ఖర్చును దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయంగా లైట్ రైల్ ప్రాజెక్టు వైపు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న సంగతి తెలిసిందే. ఈ లైట్ రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం కావాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ అంగీకారం వస్తే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహించటానికి అవకాశం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి నివేదించి అనుమతి తీసుకోవాలంటే.. ముందుగా లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ తయారు చేయించాలి.

ఈ డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. సెంట్రల్ మానిటరింగ్ కమిటీ (సీఎంసీ) దీనిని ఆమోదించాల్సి ఉంది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం మెట్రో రైల్ ప్రాజెక్టుల పట్ల ఆసక్తి చూపిస్తోంది. మీడియం కంటే దిగువ మెట్రోలో లేదు. లైట్ రైల్ అనే ప్రత్యేక రవాణా వ్యవస్థలు ఉన్నాయి.

దేశవ్యాప్తంగా కేంద్రం మీడియం, హై మెట్రో ప్రాజెక్టులకు మాత్రమే ఇప్పటివరకు అనుమతి ఇచ్చింది. విజయవాడలో మెట్రో ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వం ఆసక్తి చూపించటం లేదు. లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి ఆసక్తి చూపిస్తోంది. లైట్ రైల్ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వాలంటే.. ముందుగా మెట్రోను ఉపసంహరించుకోవాల్సి ఉంటుంది. రాష్ట్ర విభజన చట్టం నిర్దేశించిన మేరకు మెట్రో ప్రాజెక్టు సంక్రమించిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం దీనిని ఎలా తీసుకుంటుందన్నదే ప్రశ్నార్థకంగా ఉంది. సాధ్యమైనంతవరకు కేంద్రాన్ని ఒప్పించే అవకాశాలు ఉన్నాయి. ఒక వేళ కేంద్రం అంగీకరించకపోతే పీపీపీ విధానంలో ముందుకు వెళ్లాలని భావిస్తోంది.

రైతులకు విల్లా ప్లాట్ల కేటాయింపు

తుళ్లూరు: రాజధానికి భూములు ఇచ్చినందుకు ప్రతిగా కోరుకున్నవారికి శుక్రవారం విల్లా ప్లాట్లను కేటాయించారు. తుళ్లూరు సీఆర్‌డీయే కార్యాలయంలో భూ వ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు కంప్యూటర్ ద్వారా లాటరీ తీసి రైతులుకు ప్లాట్ల కేటాయింపు చేశారు. వెంటనే కేటాయింపు పత్రాలను అందజేశారు. కేటాయింపు జరిగిన వెంటనే రైతుల ఫోన్‌లకు సమాచారం చేరింది. మొదట తుళ్లూరు క్లస్టర్ పరిధిలోని పిచుకల పాలెం, దొండపాడు, తుళ్లూరు గ్రామాలకు చెందిన 228 మంది రైతులకు 273 విల్లాలను కేటాయించారు. ఆ తరువాత రాయపూడి క్లస్టర్ పరిధిలో గల కొండమరాజుపాలెం, బోరుపాలెం, లింగాయపాలెం, వెలగపూడి, రాయపూడి గ్రామాల చెందిన 270 మంది రైతులకు 312 విల్లా ప్లాట్లను కేటాయింపు చేసారు. సాయంత్రం వెంకటపాలెం క్లస్టర్ పరిధిలోని మందడం, కృష్ణాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, మల్కాపురం, వెంకటపాలెంకు చెందిన 320 మంది రైతులకు, 384 విల్లా ప్లాట్లను కేటాయింపు చేసి ప్రొవిజన్ పత్రాలను అదజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు, ఎంపీపీ పద్మలత, తాడికొండ మార్కెట్ యార్డు చైర్మన్ బెల్లంకొండ నరసింహారావు, సీఆర్‌డీయే డిప్యూటీ కలెక్టర్లు గ్లోరియా, సాధన, ఉవ రాణి, ఏసురత్నం, శేషరెడ్డి, ఐటీ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాట్లకు సంబంధించిన లేఅవుట్ మ్యాప్‌లను రైతులకు అందజేశారు.



కంప్యూటర్ బటన్ నొక్కి ప్లాట్లు కేటాయిస్తున్న అధికారులు

మన అమరావతి యాప్‌పై అవగాహన

ప్లాట్ల కేటాయింపు సందర్భంగా మన అమరావతి యాప్ గురించి ఐటీ డైరెక్టర్ అజయ్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన వటాల్లడుతూ ఈ యాప్‌లో కనబడుతుంది. ప్లాటు అమ్మే/కొనే రైతు అందులో తమ ప్లాటు వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఆధార్ నెంబరు ఎంటర్ చేస్తే ప్లాటు ఎక్కడుందో మ్యాప్‌తో సహా తెలుస్తుందన్నారు. గూగుల్ ప్లే స్టోర్‌లో దీనిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. రైతు, పౌరసేవలు, విచారణలు, సామాజిక ప్రయోజనాలు, సీఆర్‌డీయే ఫొటోలు వీడియోలు యాప్‌లో పొందుపరిచినట్టు వివరించారు.

ఏఎన్‌యూలో ఫిల్మ్ అండ్ టెలివిజన్ కోర్సులు

వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్



తెనాలి కల్చరల్ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో త్వరలో ప్రభుత్వం ఫిల్మ్ అండ్ టెలివిజన్ కోర్సులను ప్రారంభిం చనున్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. బాలల నాటికల పోటీల్లో అతిథిగా పాల్గొన్న ఆయన శుక్రవారం ఆంధ్ర జ్యోతితో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కళల కు, కళాకారులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ కోర్సుల కోసం దర్శకులు, నిర్మాతలతో ప్రత్యేక కమిటీ నియమించిందన్నారు. దర్శకులు కె.విశ్వనాథ్, కె.రాఘవేంద్రరావు, నిర్మాత దగ్గుపాటి సురేష్ తదితరులతో కూడిన కమిటీ త్వరలో సమావేశం కానుందన్నారు. దీర్ఘకాలిక, సల్పకాలిక శిక్షణలు, యాక్టింగ్, డైరెక్షన్, ప్రొడక్షన్ తదితర అంశాలను చర్చించి పూణే ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌కు ధీటుగా ఏఎన్‌యూలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో ఎన్టీఆర్ లలిత కళాపీఠం ఆధ్వర్యంలో కళా ప్రక్రియలపై శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మిమిక్రీ, న్యూస్ రీడింగ్, యాంకరింగ్ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. దేవదాసు కనకాల, తుర్లపాటి కుటుంబరావు, కందిమళ్ల సాంబశివరావు పర్యవేక్షణలో శిక్షణ జరుగుతుందన్నారు.

కరువు ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ప్రణాళిక

తాడేపల్లి: రాష్ట్ర విపత్తుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై ఆరు జిల్లాల వ్యవసాయ శాఖల జాయింట్ డైరెక్టర్లతో శుక్రవారం కుంచనపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల శాఖ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం, కర్నూలు జిల్లాల అధికారులతో వ్యవసాయంపై ప్రస్తుత కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి స్పెషల్ ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ, ఐఏఎస్ అధికారి బి.రాజశేఖర్ పలు సూచనలు చేశారు. సాగు పద్ధతిలో వస్తున్న ఆధునిక పరిజ్ఞానం కరువు నిర్మూలనకు ఏవిధంగా దోహదపడుతుందనే అంశాలను ఆయన వివరించారు. ప్రత్యామ్నాయ ప్రణాళికలను అమలు చేయాలని, అవసరమైతే రెయిన్ గన్స్ ఉపయోగించాలని ఆయన సూచించారు. ఈడీ ఎండీ శివశంకరరావు, రాష్ట్ర విపత్తుల శాఖ కమిషనరు ఎంవీ శేష గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఐఏఎస్ అధికారులు

శాసనసభలో స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు

ఆంధ్రజ్యోతి, అమరావతి: శాసనసభలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెలగపూడి సచివాలయం 6వ బ్లాక్ శాసనసభ భవనంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15వ తేదీ ఉదయం 8.15 గంటలకు స్పీకర్ కోడెల శివప్రసాదరావు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని స్పీకర్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. అదే విధంగా శాసనమండలిలో మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఉదయం 7.45 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

రూ.17 కోట్లతో అనుపులో పర్యాటకాభివృద్ధి

టూరిజం ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మోనా

విజయపురిసౌత్: కేంద్ర ప్రభుత్వ స్వదేశ్ దర్శన్ పథకంలో భాగంగా రూ.17 కోట్లతో అనుపులో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మోనా తెలిపారు. శుక్రవారం ఆయన అమరావతి సర్కిల్ ఆర్కియాలజిస్ట్ తోట శ్రీలక్ష్మి, టూరిజం ఎండీ హిమాన్షుశుక్లాతో కలిసి అనుపును సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా శాలిహుండం, వైజాగ్‌లోని గుజ్జనకొండ, అమరావతితోపాటు పాపికొండల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అనుపులో ల్యాండ్‌స్కేప్స్, యాంపీ థియేటర్‌లో సౌండ్ అండ్ లైటింగ్ సిస్టమ్‌తోపాటు ఫుడ్ కోర్టు, స్పీడ్‌బోట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అనుపు నుంచి నాగార్జున కొండకు వెళ్లేందుకు పర్యాటకుల కోసం జట్టి ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు చెప్పారు. అనంతరం లాంచీస్టేషన్‌కు చేరుకొని పర్యాటకులకు అందుతున్న సౌకర్యాలను ఆరా తీశారు. శ్రీశైలం డీఎం రామచంద్రప్రసాద్, లాంచీ యూనిట్ మేనేజర్ సూర్య చంద్రరావు నుంచి పలు వివరాలు సేకరించారు. పర్యాటకులకు మెరుగైన వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అనంతరం ఎత్తిపోతలను సందర్శించి మేనేజర్ దత్తుకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట జేఎల్ఎల్ కన్సల్టెన్సీ ప్రతినిధులు ఉన్నారు.



అనుపులో అధికారులకు సూచనలిస్తున్న ముఖేష్‌కుమార్‌మోనా

'స్వతంత్ర పాఠశాల చట్టం'పై రాష్ట్ర సదస్సు రేపు

విజయవాడ సెంట్రల్ : స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం - 2017పై ఆదివారం ఉదయం 10 గంటలకు మహాత్మాగాంధీ రోడ్డులోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేసినట్లు ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ జి. హృదయరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చట్టం వస్తే విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు హక్కులు ఉండవని పేర్కొన్నారు. వ్యాపార ప్రయోజనాల ముసాయిదాను ఫ్యాప్టో వ్యతిరేకిస్తోందని తెలిపారు. సదస్సుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాలు, విద్యావేత్తలు హాజరుకావాలని కోరారు.

ఉద్యోగులకు కరవు భత్యం విడుదల

విజయవాడ సెంట్రల్ : 2016 జూలై నుంచి రావలసిన 3.668 శాతం కరువు భత్యం విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2016 జూలై నుంచి 2017 ఆగస్టు వరకు 14 నెలల బకాయిలు పీఎఫ్ అక్కౌంట్‌లోకి జమ చేస్తారని పేర్కొన్నారు. 2017 సెప్టెంబర్ జీతాలతో పాటు పెరిగిన డీఏ నగదు రూపంలో చెల్లిస్తారని తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులకు గడిచిన 14 నెలల బకాయిల్లో 10 శాతం సీపీఎస్ ప్రాన్ అకౌంట్స్‌లో జమ చేస్తారని పేర్కొన్నారు. 90 శాతం అక్టోబర్‌లో నగదుగా చెల్లిస్తారని తెలిపారు. 2017 డిసెంబర్‌లోగా రిటైర్ కాబోతున్న వారికి పెరిగిన డీఏ నగదు రూపంలో చెల్లిస్తారని వివరించారు. వీటితో పాటు పిఆర్‌సీ బకాయిలు, బకాయి ఉన్న డీఏలు కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ-పోస్‌తోనే ఎరువుల అమ్మకాలు : కలెక్టర్

విజయవాడ : జిల్లా వ్యాప్తంగా ఈ-పోస్ విదానంలోనే ఎరువుల అమ్మకాలు జరగాలని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన టెలీ కాన్ఫెరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కో-ఆప్‌రేటివ్ సొసైటీలు, ప్రైవేటు డీలర్లు ఎరువుల అమ్మకాల్లో పారదర్శకత పాటించాలన్నారు. కృత్రిమ కొరత సృష్టించేవారిపైన, ఈ పోస్ అమలు చేయని వారిపైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అధికారం కోసం జగన్ అడ్డదారులు

● రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య



సమావేశంలో మాట్లాడుతున్న వర్ల రామయ్య

విజయవాడ : వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తన అధికార దాహం తీర్చుకునేందుకు అడ్డదారులు ఎంచుకున్నారని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య ఆరోపించారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంధ్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో అంతర్రాష్ట్ర క్రిమినల్ ముఠాలు రాష్ట్రంలో దిగుతున్నట్లు తెలుస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. లోటస్ పాండ్‌లో యూపీ, ఎంపీ, రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నట్లు తెలుస్తోందని, దీనిపై పోలీసు శాఖ నిఘా పెట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ జగన్ లాంటి వారు ప్రతిపక్ష నేతగా ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యమని వ్యాఖ్యానించారు.

ఓటమి భయంతోనే.. : వైవీబీ

ఉయ్యూరు : ఓటమి భయంతోనే జగన్ గొడవలు సృష్టించి ఎన్నికలు ఆపడానికి కుట్రపన్నుతున్నాడని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. జగన్‌కుయుక్తులను నంద్యాల ప్రజలు కనిపెడుతున్నారని, ఓటుతో జగన్‌నోటికి తాళం వేస్తారన్నారు. జగన్ ఎంతగా పేట్రేగిపోయినా టీడీపీగెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

లబ్బీపేట స్పోర్ట్స్ : కృష్ణాజిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్ల ఎంపిక నిడమానూరులోని జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం జరిగింది. ఈ ఎంపికలో 108 బాలబాలికలు పాల్గొనగా, బాలుర విభాగంలో 79 మందిని, బాలికల విభాగంలో 29 మందిని ఎంపిక చేశారు. తుది జట్టుకు వీరి నుంచి 20 మందిని ఎంపిక చేశారు. ఈ ఎంపికలకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ పరిశీలకునిగా టెన్నిస్‌కోచ్ వై.శివరామకృష్ణ పాల్గొనగా, అసోసియేషన్ కార్యనిర్వహణాధికారి, ఎస్.వెంకటేశ్వరరావు, అధ్యక్షులు టి.తులసీరావు, కోశాధికారి డి.నవీన్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎమ్.వి.ఎస్.సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జవహర్ బాలల ఆరోగ్యం గాలికి..



● బీరువాల్లో ఆరోగ్య కార్డులు ● పట్టించుకోని ఉన్నతాధికారులు

విజయవాడ సెంట్రల్ :

విద్యార్థుల ఆరోగ్యం కోసం 2010లో ప్రవేశ పెట్టిన జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం అమలు చేయాల్సిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, పాఠశాల విద్య శాఖ, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, రాజీవ్ విద్యామిషన్ అధికారులు చేతులెత్తేశారు. బాలలకు ఈ పథకం మంచి చేస్తుందని అందరూ భావించినా ఆచరణలో విఫలమైంది.

● పథకం అమలు చేయాల్సింది ఇలా..

ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థుల్లో కొందరు అనారోగ్య కారణాల వల్ల తరగతులకు హాజరు కాలేకపోతున్నారు. దీనిని నివారించడంతో పాటు దేశానికి సంపూర్ణ ఆరోగ్యవంతమైన పౌరులను అందించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలలకు వైద్య పరీక్షలు చేయించడం, వారిలో రుగ్మతలుంటే మందులు పంపిణీ చేయడం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఏఎన్ఎంలు పాఠశాలలను సందర్శించి 6-15 ఏళ్లలోపు బాల బాలికలకు ఏడాదిలో రెండు సార్లు సీజనల్ వ్యాధులతో పాటు ఆరోగ్య సమస్యలపై వైద్యం అందించాలి.

వివిధ శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తూ విద్యార్థులకు నిర్ధేశించిన సమయాల్లో వైద్య పరీక్షలు నిర్వహించాలి. విద్యార్థుల్లో అనారోగ్య సమస్యలుంటే మందులు అందించాలి. అవసరమైన వారిని ఆస్పత్రులకు తీసుకెళ్ళి మెరుగైన వైద్యం అందించాలి.

బీరువాల్లోనే ఆరోగ్య కార్డులు..

ఏ లక్ష్యం కోసమైతే ఈ పథకాన్ని ఏర్పాటు చేశారో ఆ లక్ష్యం నీరుకారిపోవడంతో విద్యార్థుల ఆరోగ్యస్థితిని నమోదు చేయాల్సిన ఆరోగ్య కార్డులు పాఠశాల బీరువాల్లో మూలుగుతున్నాయి. పథకం ప్రారంభమై ఆరేళ్ళు గడుస్తున్నా ఏ కార్డులో 2-3 సార్లకు మించి వివరాలు నమోదు కాలేదు. పౌష్టికాహార లోపంతో జబ్బులకు గురవుతున్న విద్యార్థులను గుర్తించడం, అనారోగ్యానికి కారణాలు వెతకడం, వాతావరణం, ఆహార అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం లేదు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని వారి ఆరోగ్య రక్షణకు చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమావేశాలకే నోచుకోని కమిటీలు..

ప్రతి విద్యార్థికి వైద్యసేవలు అందించే విధంగా ప్రభుత్వ వైద్యులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ పథకం అమలులో ఉపాధ్యాయులకూ బాధ్యత ఉంది. ప్రతి విదార్థికి ఆరోగ్య కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే. విద్యార్థి ఆరోగ్య సమాచారాన్ని కార్డుల్లో నింపి ఎంపీహెచ్ఏలకు సహకారం అందించాలి. తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి వారి పిల్లల ఆరోగ్య విషయాలను వారికి చెప్పడంతో పాటు రికార్డుల్లో నమోదు చేసి తల్లిదండ్రుల సంతకాలు సేకరించాలి. ఆరోగ్య విద్యపై పిల్లలకు అవగాహన కల్పించాలి. సమావేశాలు కానీ, తల్లిదండ్రులను పిలిచి పిల్లల ఆరోగ్య విషయాలు చెప్పడం కానీ జరగడం లేదు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ బాధ్యత కేవలం తల్లిదండ్రులది మాత్రమే కాదు.. ప్రభుత్వానిది కూడా. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రవేశ పెట్టిన జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం అటకెక్కింది. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదిగి ఉత్తమ పౌరులుగా తయారవడానికి ప్రవేశ పెట్టిన ఈ పథకం అమలవుతున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదు చేసేందుకు ఇచ్చిన ప్రగతి కార్డులు పాఠశాలల బీరువాల్లో మగ్గుతున్నాయి.

● సమన్వయ లోపం..

ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఇప్పటి వరకు ఒక్కరికి కూడా వైద్య పరీక్షలు నిర్వహించలేదు. ఒక్క మందు బిళ్ల కూడా పంపిణీ చేయలేదు. అధికారుల మధ్య సమన్వయం లోపించడంతో బాల ఆరోగ్యరక్ష పథకం ఒకటి ఉందనే విషయాన్నే అందరూ మర్చిపోయారు. ఏడాదికి రెండు సార్లు ప్రతి విద్యార్థికి పరీక్షలు నిర్వహించాల్సిన పీహెచ్‌సీ వైద్యాధికారులను ఇదేమని అడిగితే పీహెచ్‌సీ నిర్వహణలో ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని, వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా పాఠశాలలకు వెళ్లలేకపోతున్నామని చెబుతున్నారు.

పిల్లలకు వైద్య సేవలు ఇలా...

- రక్తహీనత కలిగిన పిల్లలకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మందులు అందించాలి.
- ఏటా సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ నులిపురుగు నివారణ కోసం మందులు అందజేయాలి.
- ఐదేళ్లలోపు పిల్లలకు డీపీటీ వ్యాక్సిన్ వేయాలి.
- 10-15 సంవత్సరాల వయసు గల పిల్లలకు టీబీ బూస్టర్ డోస్‌ను అందించాలి.
- ఈఎన్‌టీ, దంతాలకు సంబంధించి ఏడాదికి రెండు సార్లు పరీక్షలు చేయాలి.

50 వసంతాల 'మజ్దూర్' ముద్ర

● బెజవాడ వేదికగా ఎన్ఎంయూ స్వర్ణోత్సవాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఏపీఎస్ఆర్‌టీసీ గుర్తింపు సంఘం నేషనల్ మజ్దూర్ యూనియన్ స్వర్ణోత్సవాలకు బెజవాడ వేదిక కాబోతోంది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎస్ఆర్‌టీసీలో కార్మికసంఘాలు అత్యంత బలంగా ఉంటాయి. అలాంటి వాటిలో ఐదు పదుల సుదీర్ఘ ప్రసానంతో గుర్తింపుసంఘంగా మజ్దూర్ యూనియన్ ఉంది. ఆ యూనియన్ స్వర్ణోత్సవాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

ఆర్టీసీలో ఎంప్లాయిస్ యూనియన్ హవా సాగిస్తున్న కాలంలో 1967లో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఉద్భవించింది. స్వర్గీయ పి.రామ్మోహన రావు దీని వ్యవస్థాపకులు. 1969లో జరిగిన గుర్తింపు ఎన్నికలలోనే విజయదుందుభి మోగించింది. తెలంగాణ ప్రాంతంలో బలీయమైన స్థానాన్ని సాధించిన తర్వాత, 1974లో కోస్తా జిల్లాల్లో ఆంధ్రా నేషనల్ వర్కర్స్ యూనియన్ మజ్దూర్‌యూనియన్‌లో విలీనం అయింది. దీంతో మజ్దూర్ యూనియన్ నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ)గా రూపాంతరం చెందింది. నాటి నుంచి నేటి వరకు స్వతంత్ర సంఘంగా పనిచేస్తూ వస్తోంది.

● సమైక్యాంధ్ర ఉద్యమంలో కీలక పాత్ర :

శక్తివంతమైన ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రవేశంతోనే సమైక్యాంధ్ర ఉద్యమం మహోధృత రూపం దాల్చింది. చిరకాల దాయాది అయిన ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ)తో కలిసి 60 రోజుల పాటు సమ్మెలో పాల్గొంది. 60 రోజుల పాటు కార్మికులు జీతాలు లేకుండా దుర్భర దారిద్ర్యం వెళ్ళబోసినా.. ఒక లక్ష్యం కోసం సంఘం ఇచ్చిన పిలుపు మేరకు కట్టు తప్పకుండా పనిచేశారు.

● నవ్యాంధ్రప్రదేశ్‌లో తొలిసారి పాగా

నవ్యాంధ్రలో తొలిసారిగా జరిగిన గుర్తింపు ఎన్నికలలో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఘన విజయం సాధించింది. అమరావతి రాజధాని ప్రాంతంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో కూడా పాగా వేసింది.

● ఆర్టీసీపై ప్రత్యేక పుస్తకం


ఆర్టీసీ అంపశయ్యపై ఉండటంతో కార్మిక సంఘంగా చలించిపోయిన ఎన్ఎంయూ.. సంస్థ పరిస్థితులను ప్రజలు, ప్రజా ప్రతినిధులకు వివరించటానికి ఒక పుస్తకాన్ని రూపొందించింది. ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్క కార్మికుడికి అంద చేసింది. ఆర్టీసీ ఆవిర్భావం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఏ విధంగా పెట్టడం జరిగింది? మోటార్ వెహికల్ చట్టం నిర్దేశించిన విధులు, ప్రైవేటు అక్రమరవాణా, సంస్థపై పన్నుల భారం, పలు రాష్ట్రాలలో ఆర్టీసీలో అమలు జరుగుతున్న విధానాలు, తక్షణం పరిష్కరించవలసిన సమస్యల గురించి దీనిలో వివరించింది.

● ధూమ్‌ధామ్‌గా స్వర్ణోత్సవాలు

స్వర్ణోత్సవాలను ఈ నెల మూడో వారంలో నిర్వహించటానికి ఎన్ఎంయూ ఏర్పాట్లు చేస్తోంది. ఆ రోజు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు.

ఘనంగా నిర్వహిస్తాం

చల్లా చంద్రయ్య, రాష్ట్ర అధ్యక్షుడు



1967 ఆగస్టులో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆవిర్భవించింది. స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నాం. సీఎంను ఆహ్వానించాం. ఆయన తప్పకుండా వస్తానని చెప్పారు.

మెడికల్ బీ కేటగిరి సీట్లు భర్తీ

ఎంబీబీఎస్ సీ, బీడీఎస్ బీసీ కేటగిరీలకు నేడు కౌన్సెలింగ్

(ఆంధ్రజ్యోతి. విజయవాడ)
ఎన్‌టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో ఎంబీబీఎస్, బీడీఎస్‌లో ప్రవేశానికి శుక్రవారం నిర్వహించిన రెండో విడత కౌన్సెలింగ్‌లో కడప ఫాతిమా మైనారిటి కాలేజీలో ఏడు ఎంబీబీఎస్ సీట్లు తప్ప మిగతా బీ కేటగిరి ఎంబీబీఎస్ సీట్లన్నీ భర్తీ అయ్యాయి. సి కేటగిరీ సీట్లు మిగిలి వున్నాయి. బీడీఎస్‌లో బీసీ కేటగిరిల్లో సీట్లు మిగిలాయి.. శనివారం సి కేటగిరీ ఎంబీబీఎస్ సీట్లు, బీడీఎస్ బీసీ కేటగిరి సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ జరుగుతుంది. యూనివర్సిటీ రిజిస్ట్రార్ అప్పలనాయుడు, సహాయ రిజిస్ట్రార్ అనురాధ పర్యవేక్షించారు. మరో అధికారి సుబ్బారావు. ఇంకా ఇతర అధికారులు సహకరించారు కౌన్సెలింగ్ హాలులోకి మెరిట్ ఆర్డర్ ప్రకారం విద్యార్థులను పిలిచారు. అధికారుల పర్యవేక్షణతో కౌన్సెలింగ్ ప్రక్రియ వేగవంతంగా సాగింది.

మూడో విడత కౌన్సెలింగ్‌కు త్వరలో నోటిఫికేషన్

ఈ నెలాఖరులోగా కన్వీనర్ కోటాలో మిగిలిన సీట్లకు, బి,సి కేటగిరీల్లో మిగిలిన సీట్లకు మూడో విడత కౌన్సెలింగ్ నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కన్వీనర్ కోటాలో సీట్లు పొందిన విద్యార్థులు ఏ కారణం చేతనైనా చేరకపోయినట్లయితే వాటిని ఖాళీగా ఉంచుతారు. అలాగే బి,సి కేటగిరి సీట్లలో రెండో విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన సీట్లను మూడో విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేస్తారు. అప్పటికీ మిగిలి ఉంటే సీట్ల వివరాలను ఎంసీఐకి అప్పగిస్తారు. ఎంసీఐ పరిస్థితిని బట్టి ఆ సీట్ల భర్తీకి ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

విశాఖపట్నం గాయత్రి కాలేజీకి 150 ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపునకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) తాజాగా ఆమోదం తెలిపింది. ఈ సీట్లను మూడో విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.


కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు , వారి తల్లిదండ్రులు

ఎంసీఐకి విద్యార్థుల సమాచారం

ఎంసీఐ ఇటీవల వైద్య విద్యా రంగంలో ప్రామాణికాలను పాటించేందుకు నీట్‌లో ర్యాంక్ పొందిన విద్యార్థులకు మెరిట్ ఆర్డర్ మేరకు సీట్లు కేటాయించాలని హెల్త్ యూనివర్శిటీలకు, కాలే జీలకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా వక్రమార్గంలో కాలేజీలో సీట్లు పొందినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని కూడా స్పష్టం చేసింది.

సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ పూర్తయిన తరువాత ఏయే కళాశాలల్లో ఎంతమంది చేరారు. వారి ర్యాంకుల వివరాలు తమకు పంపాలని కూడా సూచించింది. ఈమేరకు ఈనెలాఖరు తరువాత అన్ని సీట్లకు సంబంధించిన వివరాలను హెల్త్ యూని వర్సిటీ అధికారులు ఎంసీఐకి పంపించనున్నారు.

స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి

మంత్రి కొల్లు రవీంద్ర

వన్‌టౌన్ : స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం పాతబస్తీ రామ్‌గోపాల్‌వీధిలోని టుబాకో హల్‌లో నవ్యాంధ్ర కామాక్షి స్వర్ణకార సంఘం ప్రమాణ స్వీకారం జరిగింది. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వర్ణకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియపరిస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డీసీపీ క్రాంతిరానా మాట్లాడుతూ స్వర్ణకార వ్యాపారస్తులందరూ దుకాణాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గవర్నరుపేటలో ఇటీవల జరిగిన బంగారు నగల చోరీలో సీసీ కెమెరాలు లేనందున దొంగలను పట్టుకోవటంలో కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆయన గుర్తు చేశారు. అనంతరం సంఘం నగర అధ్యక్షుడుగా జింకా దివ్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎస్‌కె.కాజావలి, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రిని నూతన కమిటీ ఘనంగా సన్మానించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ అధ్యక్షత వహించారు. గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పి.మహేష్, జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి, డి.సూర్యప్రకాష్, వన్‌టౌన్ సీఐ డి.కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రి కొల్లు రవీంద్రను సన్మానిస్తున్న సంఘం నూతన కమిటీ

అగ్నిమాపక అధికారుల నియామకం

● వీఎంసీకి ఒకరు
●ఈస్టర్న్ రీజియన్‌కు మరొకరు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ):
శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు అగ్నిమాపక శాఖకు కేటాయించిన ఈస్టర్న్ రీజియన్‌కు, నగర పాలక సంస్థకు అగ్నిమాపక శాఖ అధికారులను నియ మిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడలో పనిచేస్తున్న టి. ఉదయ్‌కుమార్‌ను వీఎంసీ ఫైర్ ప్రివెన్షన్‌వింగ్‌లో నియమించారు.

అలాగే తిరుపతి కార్పొరేషన్లో జిల్లా ఫైర్ ఆఫీసరుగా పనిచేసిన జి. శ్రీనివాసులను ఈస్టర్న్ రీజియన్‌కు అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

జాబ్ మేళాలో కలెక్టర్ లక్ష్మీకాంతం


జాబ్‌మేళాకు హాజరైన యువతీ యువకులు



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఆటోనగర్ : నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ బి.లక్ష్మికాంతం తెలిపారు. ఆటోనగర్‌లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ కౌన్సిల్ హాలులో జిల్లా పరిశ్రమల శాఖ జాబ్ మేళా ఏర్పాటు చేసింది. కలక్టర్ లక్ష్మికాంతం మాట్లాడుతూ నైపుణ్యం వున్న యువతకే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్య అనంతరం ఆయా రంగాలలో శిక్షణ పొంది నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా పరిశ్రమల యజమానులతో నిరంతరం సమావేశాలు నిర్వహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ .జీఎం ఎ.సుధాకర్ మాట్లాడుతూ నైపుణ్యం గల యువతకు ఉపాధి కల్పించడమే తమ శాఖ లక్ష్యం అన్నారు. ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట ప్రాంతాల్లోని పారామెడికల్ పరిశ్రమల యజమానులతో సంప్రదించి ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారిశ్రామిక రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఏపీఐఐసీ జడ్‌ఎం శరత్ బాబు, పరిశ్రమల శాఖ డిప్యూటి డైరెక్టర్లు వెంకటరావు, శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరక్టర్లు డి.సుధాకర్ , విజయకుమార్, లక్ష్మి ఆర్గానిక్స్, సాయిగ్రూఫ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్, ఇన్‌కమ్ ల్యాబ్స్, నిఫ్టి ల్యాబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై ప్రచారం చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో భన్వర్‌లాల్


రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి భన్వర్‌లాల్‌తో జరిగిన వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీకాంతం, జేసీ గంధం చంద్రుడు తదితరులు

విజయవాడ : ఓటరు నమోదు ప్రకియలో ఓటు హక్కు విని యోగంపై విస్తృత ప్రచారం చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి భన్వర్‌లాల్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో బ్యానర్లు, సినిమా థియేటర్లలో స్లైడ్స్ వంటి ప్రకటనలతో ప్రచారం చేసి నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ యువత ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఆయా కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వివరించారు. జాయింట్ కలెక్టర్లు గంధం చంద్రుడు, జేసీ-2 మార్కండేయులు పాల్గొన్నారు.

రేపటి నుంచి పవిత్రోత్సవాలు


ముస్తాబైన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం

ముదినేపల్లి : సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 13 నుంచి మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 15వ తేదీ స్వామివారి కల్యాణంతో ముగుస్తాయి. 13న ఆలయంలో సుప్రభాత సేవ, గోపూజ, నీరాజన, మంత్ర పుష్పం తదితర కార్యక్రమాలతో పాటు సాయంత్రం అఖండస్థాపన విఘ్నేశ్వర పూజ, హోమ కార్యక్రమాలు చతుర్వేద స్వస్తి, 14వ తేదీ ఉదయం వివిధ పూజలతోపాటు వాస్తు హోమం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, దేవతామూర్తులకు పట్టు వస్త్రాల సమర్పణ సాయంత్రం ప్రధాన హోమం, ఆలయ బలిహరణ, 15న గోపూజ, మహాపూర్ణాహుతి, మహాకుంభాభిషేకం, పవిత్ర జల సంప్రోక్షణ జరుగుతాయని దేవస్థానం ఏసీ ఎం.శారదాకుమారి, చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు తెలిపారు. 15వ తేదీ స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా మాస కల్యాణం జరుగుతుంది. 18న సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరుగుతాయి.

మచిలీపట్నంలో రూ. 39 లక్షల నూనె నిల్వలు స్వాధీనం

(ఆంధ్రజ్యోతి- మచిలీపట్నం)
రికార్డుల్లో లెక్కలు తేడాలు ఉండటంతో రూ. 39 లక్షల నూనె నిల్వలను అధికారులు శుక్రవారం మచిలీపట్నంలో స్వాధీనం చేసుకున్నారు. కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు ఏజీపీవో (అసిస్టెంట్ గ్రేన్ పర్చేజింగ్ ఆఫీసర్) మచిలీపట్నం ఇన్‌చార్జి రెహమత్‌ఖాన్, పౌర సరఫరాల శాఖ ఏఎస్‌వో కోమలి పద్మ, ఎన్‌ఫోర్సుమెంట్ డిప్యూటీ తహసీల్దార్ వైకుంఠరావు ఈ నిల్వలను స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి నాగేశ్వరరావు తెలిపారు. మచిలీపట్నం కోనేరు సెంటర్‌లోని బాపనయ్య సన్స్ ఆయిల్ షాపులో అక్రమ నూనె నిల్వలు ఉన్నట్టు అధికారులకు ఫిర్యాదులొచ్చాయి. వెంటనే వారు ఈ షాపునుతనిఖీ చేశారు. షాపులో నూనె నిల్వలకు రికార్డుల్లోని లెక్కలకు వ్యత్యాసాలు గుర్తించిన అధికారులు 56,293 కేజీల నూనెను స్వాధీనం చేసుకోగా, దాని విలువ 39.24 లక్షలుగా గుర్తించారు. రెండు శాతం వరకు అదనపు నిల్వలను పరిగణనలోకి తీసుకోరు. కానీ ఈ దుకాణంలో ఆరు శాతానికి పైబడి అదనపు నిల్వలు ఉండటంతో మొత్తం సరుకును స్వాధీనం చేసుకున్నట్లు ఏపీజీవో తెలిపారు.

'షీ బాక్స్'తో వేధింపులకు చెక్

కార్యాలయాల్లో కమిటీలు ఏవీ?

మహిళలకు రక్షణ కల్పించేందుకు 2013లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం వచ్చిందని చాలా మందికి తెలియదు. 'కార్యాలయాల్లో ఎవరైనా లైంగికంగా వేధిస్తే మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలి. ధైర్యంగా ఫిర్యాదు చేసి దోషులకు శిక్షపడేలా నడుం బిగించాలి. ఎటువంటి ఆటంకాలు లేకుండా పనిచేయడం మహిళల హక్కు' అని చట్టం చెబుతోంది. చట్ట ప్రకారం ప్రతి కార్యాలయంలో పది మంది ఉద్యోగులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలి. బాధితురాలు ఆ కమిటీకి ఫిర్యాదు చేయాలి. ఆ కమిటీ సాక్ష్యాలు సేకరించాలి. బాధితురాలికి అండగా ఉండాలి. అయితే ఈ చట్టాన్ని పట్టించుకోకుండా పలు కంపెనీలు, కార్యాలయాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఈ విషయాన్ని డబ్ల్యూసీడీ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ప్రతి కంపెనీలో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.



- ఆన్‌లైన్‌లో నేరుగా కేంద్రానికి ఫిర్యాదు
- ప్రత్యేక కమిటీ పర్యవేక్షణ.. సత్వర చర్యలు
- వేధిస్తే ఎంతటి వారైనా తాట తీస్తారు!
- బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేయొచ్చు
- ఇప్పటికే 222 ఫిర్యాదులు, 60 కేసుల నమోదు
- కార్యాలయాల్లో కమిటీల ఏర్పాటుపై దృష్టి

బాస్ వేధింపులపై 5 పేజీల ఫిర్యాదు

లైంగిక వేధింపులకు భయపడకుండా, ధైర్యంగా ఫిర్యాదు చేయాలనే ఉద్దేశంతో మహిళా శిశు సంరక్షణ శాఖ షీ (సెక్సువల్ హరాస్‌మెంట్ ఎలక్ట్రానిక్) బాక్స్ పోర్టల్‌ను ప్రారంభించింది. ఇటీవల ఆ శాఖ మంత్రి మేనకా గాంధీ పోర్టల్‌ను ఆవిష్కరించారు. మహిళలు వారు పని చేసే కార్యాలయాల్లోనే వేధింపులకు గురవుతున్నారని, ఉన్నతాధికారులే వేధిస్తే తాము ఇంకెవరి వద్దకు వెళ్లాలని పలు రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు మహిళా శిశు అభివృద్ధి (డబ్ల్యూసీడీ) శాఖ అధికారులకు అందాయి. ఒక మహిళ తన పట్ల బాసు ఏవిధంగా ప్రవర్తించాడో పూసగుచ్చినట్టు ఐదు పేజీల మెయిల్ పంపించారు. ఇలాంటి కేసులు ఎన్నో ఉండడంతో డబ్ల్యూసీడీ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు.

కామంతో చూస్తున్న కొన్ని వేల కళ్ల మధ్య నడవాల్సిన పరిస్థితి స్త్రీలది..! ఇది ఓ సినిమాలో డైలాగ్. ఆఫీసులు, బస్టాండ్లు, బజార్లు.. ప్రాంతమేదైనా మహిళలను ఏదో రకంగా వేధించే ప్రబుద్ధులు ఎక్కువే. బయటకి చెప్పుకోలేక ఎన్నో అవమానాలను, వేధింపులను మహిళలు పంటి బిగువన భరిస్తున్నారు. చట్టాలపై అవగాహన లేక, ధైర్యం చెప్పే వారు లేక కొందరు డిప్రెషన్‌కు లోనై ప్రాణాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా మహిళల పట్ల వేధింపులు వారు పని చేసే కార్యాలయాల్లోనూ అధికంగా ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 222 ఫిర్యాదులు, 60కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ వేధింపులకు చెక్ పెట్టే లక్ష్యంతో మహిళా శిశు సంరక్షణ అధికారులు చట్టాన్ని అస్త్రంగా మలుచుకోవడానికి సిద్ధమయ్యారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం దోషులకు శిక్ష పడేలా ప్రణాళికలు రచిస్తున్నారు. అంతేకాదు.. మహిళా ఉద్యోగులు తమపై వేధింపుల గురించి నేరుగా కేంద్రానికి ఫిర్యాదు చేసేలా 'షీ బాక్స్ పోర్టల్‌'ను రూపొందించారు.



దుష్ట బాస్‌లు.. మచ్చుకు కొన్ని ఫిర్యాదులు

- ఓ బాస్ తన వద్ద పనిచేసే యువతి పట్ల ఆమె ఉద్యోగంలో చేరినప్పటి నుంచి అసభ్యంగా ప్రవర్తించేవాడు. తన శరీర భాగాలను ఉద్దేశపూర్వకంగా తాకేవాడని బాధితురాలు ఫిర్యాదు చేసింది.
- తాను విధుల్లో ఉన్న సమయంలోనే ఆ మహిళా ఉద్యోగి విధులకు రావాలని ఓ ఉన్నతాధికారి హుకుం జారీ చేశాడు. ఫోన్‌లో అసభ్యకర సందేశాలు, వీడియోలు పంపించేవాడు. అసభ్యంగా ప్రవర్తించేవాడని, తనకు నచ్చినట్టు ఉంటే జీవితం బాగుంటుందనేవాడని బాధితురాలు ఫిర్యాదులో గోడు వెళ్లబోసుకుంది.
- "నువ్వు చాలా హాట్‌గా ఉంటావు. నీ ప్రొఫైల్ పిక్‌తో ఎఫ్‌బీ ఓపెన్ చేసి బిజినెస్ చేయొచ్చు" అంటూ అనుచితంగా ప్రవర్తించిన దుష్ట బాస్ గురించి మరో మహిళా ఉద్యోగి ఫిర్యాదులో పేర్కొంది.


ఎంతటివారైనా వదిలేది లేదు

కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాలు అయినందువల్ల తప్పు చేసేది ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని డబ్ల్యూసీడీ అధికారులు చెప్పారు. రెండు వారాల్లోపు సమస్యను పరిష్కరించాల్సి ఉంటుంది.

2011 గణాంకాల ప్రకారం దేశంలో 30.87 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే అందులో 3.37 లక్షల మంది మహిళలు ఉన్నారు. ఈ పోర్టల్‌లో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే మహిళలు, తమ పట్ల ఏ అధికారి అయినా అసభ్యంగా ప్రవర్తిస్తే బాధితులు ఫిర్యాదు చేయొచ్చు. ఇప్పటికే వచ్చిన ఫిర్యాదుల్లో చాలా వరకు పరిష్కారమయ్యాయని అధికారులు తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల ఉద్యోగులు కూడా ఫిర్యాదు చేసేలా పోర్టల్‌ను రూపొందిస్తామని చెప్పారు.

షీ బాక్స్‌లో ఫిర్యాదు ఇలా

దేశంలో ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేస్తే నేరుగా డబ్ల్యూసీడీ అధికారులకు అందేలా పోర్టల్‌ను రూపొందించారు. http://www.wcd-sh.nic.in/ పోర్టల్‌లో 'రిజిస్టర్ యువర్ కంప్లయింట్' అని సూచిక కనిపిస్తుంది. కింది భాగంలో ఆన్‌లైన్ ఫిర్యాదు టేబుల్ ఉంటుంది. అందులో పేరు, చిరునామా, కాంటాక్ట్ నంబర్, ఆధార్ నంబర్, వేధించిన వారి పేరు, పని చేసే కార్యాలయం తదితర వివరాలు ఇవ్వాలి. పూర్తిగా నింపిన అనంతరం సబ్‌మిట్ బటన్ నొక్కితే ఫిర్యాదు కేంద్రానికి వెళ్లిపోతుంది. ఫిర్యాదు చేసినప్పటి నుంచి సమస్య పరిష్కారం వరకు ప్రత్యేకంగా కమిటీ పర్యవేక్షిస్తుంది. అంతేకాదు బాధితురాలు తన ఫిర్యాదు స్టేటస్ ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుంది. అక్కడి అధికారులు ఇక్కడి అధికారులను అప్రమత్తం చేస్తారు.




New Trend

వంకర టింకర వయ్యారాలు..









సంప్రదాయ అనార్కలీ కావచ్చు... ఆధునిక ప్రింటెడ్ కుర్తీ కావచ్చు... ఏదైనా గానీ ఇది ఇప్పుడు కుదురుగా సమతలంగా ఉండటం లేదు. ముందో వెనకో కొంచెం పైకి వెడుతోంది. లేదంటే కొంచెం కిందకు సాగుతోంది. మొత్తమ్మీద ఎంత ఎగుడుదిగుళ్లు ఉంటే అంత లేటెస్ట్ ఫ్యాషన్‌గా ఒయ్యారాలు ఒలకబోస్తోంది. ర్యాంప్ ఫ్యాషన్లు వాడుకలోకి రావడం... అదీ సాధారణ ప్రజల్ని ఆకర్షించడం.. అనేది అరుదుగా జరుగుతుంటుంది. అలాంటి వాటిల్లో ఒకటి ఎసిమ్మెట్రికల్ (అసమతుల) అనార్కలీ. అటు సెలెబ్రిటీల్ని ఇటు సామాన్యుల్ని కూడా ఏకకాలంలో కట్టిపడేస్తోన్న సరికొత్త ఫ్యాషన్ అమ్మాయిల్ని ఎంతగా ఆకట్టుకుందో చూద్దామా..

-ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

- ఎంబ్రాయిడరీలూ ఎగుడుదిగుడుగానే...
- అందాలు చిందిస్తున్న ఎసెమ్మిట్రికల్ డ్రెస్‌లు
- అమ్మాయిల మనసు దోచేస్తున్న లేటెస్ట్ ట్రెండ్

ఒక్కోపొర.. అంచుల్లో ఎంబ్రాయిడరీ నగిషీలు

అనార్కలీ డ్రస్సులన్నీ పలుచని జార్జెట్, షిమ్మర్ జార్జెట్, షిఫాన్ నెట్ ఫ్యాబ్రిక్‌లతో పొరలుపొరలుగా అందాల గులాబీ మాదిరి విచ్చుకుంటున్నాయి. అవన్నీ దేనికదే కనిపించేలా ఒక్కొక్క పొరకీ అంచుల్లో గోటా ఎంబ్రాయిడరీలూ మెరుస్తున్నాయి. దాంతో ఈ గోటా అంచులున్న అనార్కలీ కమీజ్‌ల్లో ఈ అసమతలం మరింత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అలాగని ఇదేదో పూర్తిగా కొత్తదేం కాదు. అంతర్జాతీయ ఫ్యాషన్ ప్రపంచంలో ఎసిమ్మెట్రీ అనేది ఎప్పటి నుంచో ఉంటూనే ఉంది. కాకుంటే అప్పట్లో గౌనులు, స్కర్టులు, ఇతరత్రా డ్రెస్‌లు మాత్రమే అసమతుల కట్టింగులతో ఆకర్షించేవి. అత్యాధునిక గ్రాఫిక్ ప్లెయిన్ డ్రెస్సుల్లోనే ఈ స్టయిలిష్ కట్‌లు ఎక్కువగా కనిపిస్తుండేవి. మనదైన సంప్రదాయ డ్రస్సుల్లో వీటికి అంతగా స్థానం ఉండేది కాదు. కానీ చిత్రంగా ఇప్పుడివి అనార్కలీ డ్రెస్సుల్నే అత్యధికంగా ఆకట్టుకుంటున్నాయి. అసలే ఈ మధ్య పొడవు సాగిన అనార్కలీ హెవీ అనార్కలీ కుర్తీలకు ఈ అసమతల కట్‌లు కూడా తోడవడంతో అవి మరింత అందంగా వేడుకలు, పార్టీల్లో రెపరెపలాడుతున్నాయి.

ట్రెండీలుక్‌తో అదరగొట్టేస్తున్న భామలు



హెవీ ఎంబ్రాయిడరీలతో డిజైన్ చేసిన అనార్కలీ డ్రెస్సులతో పాటు క్యాజువల్ వేర్‌గా ధరించే సాదాసీదా కుర్తీలు కూడా ఈ ఎసెమ్మిట్రికల్ కట్‌లతో యువతను ఆకట్టుకుంటున్నాయి. కట్‌లే కాదు... వాటి మీద డిజైన్ చేసిన ఎంబ్రాయిడరీ అంచుల్ని కూడా అసమతలంగానే కుడుతున్నారు. డ్రెస్సులతో పాటు చీరలమీద బ్లౌజ్ కట్‌లు, వాటి మీదుండే డిజైన్లు ఈ కొత్త రకం కట్‌తో కనువిందు చేస్తున్నాయి. ఒకప్పుడు సినీతారలకు వాడిన ఈ ట్రెండీ కట్‌తో మగువలను తళుకులీనేలా చేసేస్తున్నారు నగరానికి చెందిన ఫ్యాషన్ డిజైనర్లు. ట్రెండీ లుక్‌తో కనిపిస్తున్న అందాలభామలను చూసిన మిగతా వారు ఊరుకుంటారా.. అందరూ అదే ఫాలో అయిపోతున్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా ఎవర్ని కదిపినా అంతా అసమతలం. అదో ఫ్యాషన్ మాయాజాలం.

దివ్యాంగుల్లో స్ఫూర్తి నింపడమే లక్ష్యం

- సైకిల్ ర్యాలీ ప్రారంభంలో డీజీపీ సాంబశివరావు


ర్యాలీ ప్రారంభిస్తున్న డీజీపీ సాంబశివరావు

వన్‌టౌన్ : దివ్యాంగుల్లో స్ఫూర్తి నింపడమే లక్ష్యంగా పారామిలిటరీ, బీఎస్‌ఎఫ్ జవాన్ల సైకిల్ ర్యాలీ అని డీజీపీ ఎన్.సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఆదిత్యమెహతా ఫౌండేషన్ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రకాశం బ్యారేజి నుంచి నిర్వహించిన సైకిల్ ర్యాలీని డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నుంచి ఒంగోలు మీదగా తిరపతి వరకు కొనసాగుతున్న సైకిల్ ర్యాలీ సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. దివ్యాంగులు ఇలాంటి ర్యాలీ నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర అదనపు పోలీసు కమిషనర్ రమణకుమార్, డీసీపీ కాంతిరానా టాటా ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు

- ఆదివాసీ ఐక్య సంఘ నాయకుల హెచ్చరిక

గాంధీనగర్: ఆదివాసీ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఆదివాసీ సంఘాల జాయింట్ వర్కింగ్ కమిటి (జేఏసీ) నాయకులు ప్రభుత్వానికి అల్టిమేటమ్ జారీ చేశారు. ఆదివాసీల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని జిల్లాలకు చెందిన వివిధ సంఘాల నాయకులు శుక్రవారం గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. బొజ్జగాని రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘ నాయకులు మెడా కృష్ణ వెంకట రామారావు, ఆర్. కృష్ణానాయక్, బాలాజీనాయక్, కందుల వెంకటేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొని ప్రసంగించారు. గిరిజన శాఖ మంత్రిని నియమించిక పోవడం, ఎస్టీ కమిషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయకపోవడం, నామినేటెడ్ పదవులు ఇవ్వకపోవడం చూస్తుంటే గిరిజనుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అర్థం అవుతోందన్నారు. నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కాంగ్రెస్ నాయకులు కొలనుకొండ శివాజీ సంఘీభావం తెలిపారు. వివేక్ నాయక్, ఎం.గురునాథం, కుడుమల రామచంద్రయ్య, గోవింద్, బాబు తదితరులు దీక్షలు చేశారు.

అంతంత మాత్రమే..

- ఎక్కువమంది అధికారులకు బీపీ, షుగర్
- వైద్యపరీక్షల్లో వెల్లడి
- ఉపశమనం ఇచ్చిన ఉచిత వైద్యశిబిరం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఆ భాగ్యం గలవారిని ఇప్పుడు వేళ్లపై లెక్కించ వచ్చు. పని వత్తిళ్లు, కల్తీ తిండ్లు, సమయపాలన లేకపోవడం తదితర కారణాల రీత్యా దాదాపు అందరూ ఏదో ఒక రోగాన పడుతున్నారు. అధికారులు, ఉద్యోగులు సైతం ఇందుకు మినహాయింపు పొందలేకపోతున్నారు. తాజాగా కలెక్టరేట్‌లో జరిగిన వైద్యశిబిరం నివేదిక ఇందుకు నిదర్శనంగా ఉంది. జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది కోసం గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకున్న వారి ఆరోగ్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. అధిక శాతం మంది బీపీ, షుగర్‌లతో బాధ పడే వారే ఉన్నారు. ఉద్యోగ బాధ్యతలతో ఆసుపత్రులకు సైతం వెళ్లలేని వారికి ఈ వైద్యశిబిరం ఎంతో ఉపశమనం అయింది. కలెక్టర్ లక్ష్మీకాంతం ఆలోచన అధికారుల ఆరోగ్యం చక్కబడటానికి దోహదపడింది. ప్రభుత్వ పథకాలు అమలు కోసం అధికారులను పరుగులు పెట్టిస్తున్న కలెక్టర్ వారి ఆరోగ్య విషయంలోను శ్రద్ధ తీసుకోవడం గమనార్హం. ఉద్యోగ బాధ్యతలతో పాటు మనసుకు ఉల్లాసం, ఆరోగ్యవంతమైన జీవితం అవసరమని భావించే కలెక్టర్ లక్ష్మీకాంతం ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. శాఖల వారీగా లక్ష్యాలు నిర్దేశిస్తూ వాటిని అధిగమించేందుకు ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. ఫలితంగా జిల్లా అనేక అంశాలలో రాష్ట్రంలో ప్రథమ, ద్వితీయ స్థానాలను అందుకుంటోంది.


డాక్టర్ అచ్యుతరామయ్యతో చర్చిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం (ఫైల్ ఫొటో)

ఈ నేపథ్యంలో పనివత్తిళ్లతో సతమతమవుతున్న అధికారులకు ఊరట నిచ్చే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవల మచిలీపట్నం రెవెన్యూ అసోసియేషన్ హాలులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆట పాటలతో అలరింప చేశారు. తదుపరి అధికారుల ఆరోగ్యం కోసం గతంలో ఎన్నడూ లేనివిధంగా కలెక్టరేట్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆంధ్రా హాస్పటల్ వైద్యులు, సిబ్బంది అధికారులకు, సిబ్బందికి వివిధ రకాల వైద్యపరీక్షలు చేశారు. బీపీ, షుగర్, ఇసిజి, రక్తపరీక్షలు నిర్వహించారు. 200 మందికి పైగా వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో ఎక్కువ మందికి బీపీ, షుగర్‌లు ఉన్నట్టు తేలాయి. అందుకు అనుగుణంగా వైద్యసహాయం పొందితే వాటిని నివారించుకోవడం సాధ్యమవుతుంది. వీటితో పాటు కలెక్టర్ ఇచ్చిన ఆరోగ్య సలహాలు, ఆయన చెప్పిన ఆరోగ్యసూత్రాలు పాటిస్తే ఆరోగ్యాలను మెరుగు పర్చుకోవడంతో పాటు ముందు ముందు అనారోగ్యాల పాలుకాకుండా ఉండే అవకాశం ఉంది.

హెల్త్ కంట్రోల్‌కు ఉపయోగం
- మూర్తి, కలెక్టరేట్ ఏవో



కలెక్టరేట్‌లో జరిగిన వైద్యశిబిరం ద్వారా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు తమ హెల్త్‌ను కంట్రోల్ చేసుకోవడానికి అవకాశం లభించింది. డ్యూటీలో ఉంటూ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించడం సర్వ సాధారణమైపోయింది. కలెక్టర్ చొరవతో వైద్యపరీక్ష లు చేసుకునే అవకాశం లభించింది. వైద్యశిబిరానికి మంచి స్పందన వచ్చింది.

ఆరోగ్యంపై శ్రద్ధకు ఆస్కారం
- టివిఎస్ఎన్ శాస్త్రి, డీఎంహెచ్‌వో



ఆరోగ్యం గురించి పట్టించుకోకుండా ఉండే వారికి వైద్య శిబిరం ద్వారా శ్రద్ధ చూపడానికి ఆస్కారం ఏర్పడింది. ఈ శిబిరానికి వచ్చే వరకు చాలా మందికి తాము ఎలాంటి అనారోగ్య పరిస్థితిలో ఉన్నామో తెలియలేదు. కనీసం షుగర్, బీపీ టెస్ట్‌లు చేయించుకోని వారు ఉన్నారు. షుగర్, బీపీ, గుండె సంబంధిత, రక్తహీనత వ్యాధులతో బాధపడుతున్నారు. ఇలాంటి పరీక్షలు ఆరునెలలకు లేదా సంవత్సరానికి ఒక సారైనా జరిగితే మంచిది.

అప్రమత్తమవడానికి ఉపయోగం
- కె.కృష్ణకుమారి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్



ఆరోగ్యంపట్ల అప్రమత్తం కావడానికి వైద్యపరీక్షలు ఉపయోగపడ్డాయి. బీపీ తక్కువగా ఉన్నా షుగర్ ఎక్కువగా ఉందని వైద్యులు చెప్పారు.

దీంతో భయమేసింది. అయితే చికిత్స వల్ల నివారణ సాధ్యమవుతుందని చెప్పడంతో ఉపశమనం కలిగింది. ఇసిజి పరీక్షలు నిర్వహించారు. అధికారుల పట్ల కలెక్టర్ చూపిన చొరవతో ఆరోగ్యాలు గాడిలోపడే అవకాశం ఏర్పడింది.

అధికారిక కార్యక్రమంగా భావించారు
- వెంకటేశ్వర్లు, సీపీవో



కలెక్టరేట్‌లో ఉచిత వైద్య శిబిరం జరుగుతుంది, అధికారులంతా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించడంతో ఇదేదో అధికారిక కార్యక్రమం అని అందరూ భావించారు. ఫలితంగానే అందరూ హాజర య్యారు. అలా వచ్చిన వారికి చక్కని వైద్యసహాయం అందింది. పరీక్షల వల్ల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోగలిగాం. ఇకపై జాగ్రత్త పడటానికి అవకాశం ఉంటుంది.

ప్రజల క్షేమంతో పాటు...
- ఎన్‌వివి సత్యనారాయణ, జడ్పీ ఇన్‌చార్జి సీఈవో



ప్రజల క్షేమంతో పాటు అధికారులు, ఉద్యోగుల క్షేమం చూసే కలెక్టర్ జిల్లాలో ఉండటం హర్షణీయం. అధికారులు, ఉద్యోగులతో పని చేయించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం విశేషం.

ఈ వైద్యశిబిరం ద్వారా అధికారులందరికీ ఎంతో మేలు జరిగింది. అనారోగ్య పరిస్థితులు తెలుసుకోగలిగారు. ఆరోగ్యం పట్ల ధ్యాస ఉన్నప్పటికీ ఆసుపత్రికి వెళ్లే సమయం లేక ఎంతో మంది కాలయాపన చేసే వారు ఉన్నారు. అలాంటి వారికి ఎంతో ఉపశమనం కలిగింది.

ఉన్నత పాఠశాలలను 15లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

డీఈవో దేవానందరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో దేవానందరెడ్డి. హాజరైన ఎంఈవోలు, డీవైఈవోలు

మచిలీపట్నం- టౌన్: నీతి అయోగ్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లాలో 400 పైబడి విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలలను ఈ నెల 15వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని డీఈవో డి. దేవానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డీఈవో కార్యాలయ సమావేశపు హాలులో ఎంఈవోలు, డీవైఈవోలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవానందరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎంపికచేసిన పాఠశాలలకు అటల్ టింకరింగ్ లేబరేటరీలు మంజూరవుతాయన్నారు. ఇప్పటికే ఇలా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న రెండు పాఠశాలలకు రూ.50 వేల చొప్పున నిధులు మంజూరయ్యాయన్నారు. డీఈవో పూల్‌లో ఉన్న 62 మంది టీచర్లకు ఖాళీస్థానాలలో భర్తీ చేసేందుకు మళ్లీ కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. కాగా, అడ్‌హక్, పీఈటీ భాషాపండితులు 81 మంది వెంటనే రిలీవ్ అయి కోరుకున్న స్థానాలలో చేరాలన్నారు. నూతన పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు సమానంగా పిరియడ్స్ కేటాయించాలన్నారు. ఎంఈవోలు, డీవైఈవోలు తరచూ పాఠశాలలను సందర్శిస్తూ నివేదికలు పంపాలన్నారు. పదో తరగతి విద్యార్థులపై ముందు నుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాలల మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దాతల సాయం కోరాలన్నారు. రాత్రి సమయాల్లో పాఠశాలల్లో జిల్లా అధికారులు బస చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఈవోలు రవిసాగర్, గిరికుమారి, కమల కుమారి, సూపరింటెండెంట్లు యు.వి. సుబ్బారావు, వెంకటేశ్వరరావు, ఎఎస్‌వో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి లోకేశ్ కృషి భేష్: ఎంపీ మాగంటి


లోకేశ్‌ను సత్కరిస్తున్న ఎంపీలు మాగంటి, కొనకళ్ళ, కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు

ముదినేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థకు కొత్త రూపు తీసుకువచ్చేందుకు ఆ శాఖ మంత్రి నారా లోకేశ్ చే స్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి లోకేశ్ ఢిల్లీ వచ్చిన సందర్భంగా కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, ఎంపీ కొనకళ్ళ నారాయణలతో కలిసి ఎంపీ మాగంటి బాబు నారా లోకేశ్‌ను తన నివాసంలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అభివృద్ధి పనులను నిర్వహించేందుకు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమని లోకేశ్‌ను అభినందించారు. మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు, తాగునీరు, ఇతర సదుపాయాల కల్పనకు చొరవచూపించాలని, అధిక నిధులు మంజూరుచేయాలని ఎంపీ మాగంటి కోరారు.

ఉపరాష్ట్రపతిగా రైతుబిడ్డ ఎంపికపై హర్షం

కైకలూరు: రైతుబిడ్డగా పుట్టి అంచలంచెలుగా ఉన్నత పదవులను చేపడుతూ ఉపరాష్ట్రపతిగా వెంకయ్యానాయుడు ప్రమాణస్వీకారం చేయడం పట్ల తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షుడు కామినేని శ్రీరామకృష్ణప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. చిత్తశుద్ధితో పనిచేస్తూ రాష్ట్రపతి పదవిని కూడా చేపట్టాలని ఆయన అన్నారు.

బందరులో డయేరియా లక్షణాలు

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో టెంపుల్ కాలనీకి చెందిన ఐదుగురు డయేరియా లక్షణాలతో స్థానిక ముఖ్యమంత్రి హెల్త్ సెంటర్‌లో శుక్రవారం చేరారు. బొర్రా కుమారి, కళ్ళేపల్లి నాగమణి, ముత్యాల శ్రీలక్ష్మి, బుజ్జి లతో పాటు మరో మహిళ విరోచనాలతో ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా చైర్మన్ బాబాప్రసాద్, ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం రోగులను పరామర్శించారు. చికిత్స అనంతరం రోగుల్లో ముగ్గురిని డిశ్చార్జ్ చేయగా, మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు.

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్క్'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !

WORLD elephant DAY
August 12th

- ❖ అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- ❖ గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- ❖ అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ❖ ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ✦ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- ✦ **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- ✦ **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారతదేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- ✦ **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ✦ ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ✦ ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!



ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.


చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపువు ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు


చెప్పగలరా? : పగలు **జంతర్‌మంతర్ :** 1. చిలుక 2. మరుపు 3. పిలుపు **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

అనుమతులు లేకుండా చేపలు, రొయ్యల చెరువుల తవ్వకాలు

బీడులుగా మారుతున్న పంట పొలాలు

పెడన-రూరల్: పచ్చని పంట పొలాల మధ్య చేపల చెరువుల ఏర్పాటు అమృతంలో విషపు బిందువులా మారింది. నానాటికి చెరువులు విస్తరించడంతో సమీప పంట పొలాల రైతులు ఆందోళన చెందుతున్నారు. అనుమతులు లేని చెరువులు, నిబంధనలు పాటించని యాజమాన్యం వల్ల పంట పొలాలు బీడులుగా మారుతున్నాయి. చేపల చెరువుల ఏర్పాటు కోసం ప్రత్యేక కమిటీ అనుమతులు ఇవ్వవలసి ఉంది. దీనిని తుంగలో తొక్కి చెరువుల ఏర్పాటు చేసుకుంటున్నారని రైతులు విమర్శిస్తున్నారు. చెరువులకు సరైన డ్రైనేజీ సౌకర్యం ఉండటం లేదు. చేపల చెరువులతో లాభాలు రావని కొందరు రొయ్యల చెరువులుగా మార్చేస్తున్నారు. దీని కోసం బోర్లు వేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. అనుమతులు లేని రొయ్యల చెరువులకు విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారు. రొయ్యల చెరువులో కోళ్ల వ్యర్థాలను వెదజల్లడం, రసాయనాలు కలిపిన ఎరువులు వాడటంతో నీరు కలుషితమై భూగర్భ జలాలు పాడైపోతున్నాయని అంటున్నారు. డ్రైనేజీ సౌకర్యం లేని చెరువుల నీటిని పంట కాలువల్లో వదిలినా ఇరిగేషన్ అధికారులు స్పందించడం లేదని పేర్కొంటున్నారు. మండలంలో అధికారికంగా సుమారు 700 ఎకరాల చెరువులకు మాత్రమే అనుమతులు ఉన్నట్టు తెలుస్తోంది. మిగిలిన వేల ఎకరాలు అనధికారికంగా తవ్వినవే. కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని చెరువులను తవ్వారు. రెవెన్యూ అధికారులు వాటిని గుర్తించి హద్దులు వేస్తున్నప్పటికీ తిరిగి స్వాధీనం చేసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామాలలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలను సర్వే చేయమని ఏళ్ళ తరబడి అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని చెన్నూరు సర్పంచ్ గుడిసేవ లక్ష్మీరాణి మీకోసంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

భూగర్భ జలాలు కలుషితం



మండలంలో చేపలు, రొయ్యల చెరువుల వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. అనుమతులు లేని చెరువులు, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన చెరువులతో ఎక్కువ ప్రమాదం ఉంది. మండలం చేపలు, రొయ్యల చెరువుల ఏర్పాటుకు అనువైన ప్రదేశం కాదు. చక్కని పంట పొలాల్లో అధిక దిగుబడులు వస్తుంటాయి. కొందరి మాయమాటలతో రైతులు తమ పొలాలను చెరువులుగా మార్చేస్తున్నారు - **బుంగా నాగశ్రీనుబాబు, జడ్పీటీసీ**




చెన్నూరులో రొయ్యల చెరువు, చోడవరంలో చెరువుల ఏర్పాటు కోసం పొలాల్లో వేసిన గట్లు

భార్య కాపురానికి రాలేదని ఆత్మహత్య

నందివాడ: భార్య కాపురానికి రాలేదని మనస్థాపంతో భర్త ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామానికి చెందిన పి.ఎం.లక్ష్మణరావుకు మండవల్లి మండలం ఉనికిరి గ్రామానికి చెందిన లక్ష్మీమనోహరితో 9 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి పాప, బాబు ఉన్నారు. రెండు నెలల క్రితం గాజులపాడు గ్రామంలోని త్రిపురనేని వెంకటేశ్వరరావుకు చెందిన చేపల చెరువుపై కాపలా నిమిత్తం లక్ష్మణరావు కుటుంబంతో సహా వచ్చాడు. మద్యానికి బానిసైన లక్ష్మణరావు వారం రోజుల క్రితం భార్యతో గొడవపడి కొట్టడంతో పుట్టింటికి వెళ్లిపోయింది. రెండు రోజుల క్రితం మోటూరు వెళ్ళిన లక్ష్మణరావు గురువారం తిరిగి చెరువు వద్దకు వచ్చాడు. మద్యం తాగి ఉన్న అతడు 2 గంటల ప్రాంతంలో తను ఉంటున్న రేకుల షెడ్డులోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. సాయంత్రం వేళలో తనతో పాటు పనిచేస్తున్న దావీదు వచ్చి తలుపుతట్టగా తీయలేదు. సమాచారాన్ని యజమానికి తెలపగా వచ్చి తలుపులు తీశారు. అప్పటికే ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు. పోలీసులకు, కుటుంబ సభ్యులకు యజమాని సమాచారం అందించాడు. శుక్రవారం ఉదయం మృతదేహాన్ని గుడివాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై పి.రాంబాబు పరిశీలించారు. గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్య చేసుకున్న లక్ష్మణరావు

మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

నూజివీడు: జిల్లాలోని పమిడిముక్కల తాణంకికి చెందిన అంతర్ జిల్లాల మోటారు సైకిల్ దొంగ పోటూరి శేఖర్‌ను ముసునూరు ఎస్సై కె.శివనారాయణ శుక్రవారం పట్టుకున్నారు. ఇతనిపై గతంలో 18 మోటారు సైకిళ్ల చోరీ కేసులు ఉన్నాయి.

శుక్రవారం సాయంత్రం నూజివీడు పట్టణ పోలీసుస్టేషన్‌లో డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, 2006 సంవత్సరం నుంచి నిందితుడు మోటారు సైకిళ్ల దొంగతనాలు ప్రారంభించాడన్నారు. 2006లో విజయవాడలో ఐదు కేసులు, ఆగిరిపల్లిలో మూడు, హనుమాన్‌జంక్షన్‌లో రెండు, నూజివీడు పట్టణంలో ఏడు, నూజివీడు రూరల్లో ఒక కేసు నమోదు అయ్యాయన్నారు. 2012 నుంచి ఇతను పరారీలో ఉన్నాడన్నారు. ఈ నెల ముసునూరు స్టేషన్ పరిధిలో ఐదుమోటారు సైకిళ్లు చోరీ అయ్యాయన్నారు. శుక్రవారం ముసునూరు మండలం కాట్రేనిపాడు వద్ద నిందితుడు ద్విచక్రవాహనంపై వస్తూ ఎస్సై శివనారాయణను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. అతన్ని విచారించి 9 మోటారుసైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు.

నిందితుడిని శనివారం కోర్టులో హాజరుపరుస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నూజివీడు సీఐ రామ్‌కుమార్, ఎస్సై వెంకటకుమార్ పాల్గొన్నారు.



పట్టుబడిన నిందితుడు, స్వాధీనం చేసుకున్న మోటారు సైకిళ్లతో పోలీసు సిబ్బంది

విద్యుదాఘాతంతో రైతు మృతి

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం విద్యుదాఘాతంతో రైతు కొంగర పుల్లారావు (42) మృతి చెందాడు. గ్రామానికి చెందిన పుల్లారావు ముత్యాలమ్మ గుడి సమీపంలో వారం రోజుల క్రితం రెండు ఎకరాలలో వరి నాట్లు వేశాడు. తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు పాలేరు నది వరద ఉధృతి పెరిగింది. నదికి అనుసంధానంగా ఉన్న కాసవరం సప్లయి చానల్‌కు వరదనీరు పోటెత్తడంతో వరి పొలాలు మునిగి పొలంగట్లు తెగిపోయాయి. గట్లు పూడ్చేందుకు వరదనీటిలో మట్టి దొరకడం కష్టమని పుల్లారావు ఇంటి నుంచి వరిగడ్డి మోపు తలకు ఎత్తుకుని పొలంగట్లపై నడుస్తూ వెళుతున్నాడు. బురదనీటిలో కాలు జారి గట్టు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫారమ్ వైర్లు తగలడంతో విద్యుదాఘతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న చిల్లకల్లు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గుమికూడిన గ్రామస్థులు, మృతిచెందిన పుల్లారావు

చెరువులో పడి మహిళ మృతి

తిరువూరు: మతి స్థిమితం సరిగా లేని శీలం నాగేంద్రమ్మ(50) చెరువులో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. మండలంలోని టేకులపల్లికి చెందిన శీలం వీరభద్రారెడ్డి భార్య నాగేంద్రమ్మకు కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేకపోవడంతో మందులు వాడుతున్నారు. గురువారం ఉదయం గేదెలను తోలుకుని వెళ్లిన ఆమె ఎంతకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో వెతుకులాట ప్రారంభించారు. శుక్రవారం మధ్యాహ్నం టెకులపల్లి బత్రెంకులకుంట చెరువులో నాగేంద్రమ్మ మృతదేహం బయటపడింది. ఎస్సై సురేష్ కేసు నమోదు చేశారు.

గృహహింస కేసు నమోదు

జగ్గయ్యపేట: అనుమానంతో భార్యను వేధిస్తున్న లారీ డ్రైవర్‌పై పట్టణ పోలీసులు గృహహింస కేసు నమోదు చేశారు. పట్టణంలో రంగుబజార్‌కు చెందిన ఎస్.రామచంద్రరావు(30) భార్య ధనలక్ష్మిని తరచు అనుమానిస్తు దుర్భాషలాడుతు వేధిస్తున్నాడు. శుక్రవారం ఉదయం వేధించటమే కాక చాకుతో గాయపరచటంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. తమకు ఇద్దరు పిల్లలని, వారి ముందే కొడుతు భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదు చేయగా గృహహింస కేసు నమోదు చేశారు.

దాడి చేసి గాయపరిచిన ఇద్దరిపై కేసు

గంపలగూడెం: ఓ వ్యక్తిపై దాడిచేసి గాయపరిచిన ఇద్దరిపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పెనుగొలను గ్రామానికి చెందిన తోట శ్రీను బంధువు మృతిచెందింది. ఆమెకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న సందర్భంలో బొలగాని కృష్ణ, బొలగాని వెంకటేశ్వరరావుతో పాటు మరో వ్యక్తి అక్కడకు బైక్‌పై వచ్చారు. వారితో శ్రీను మాట్లాడుతుండగా కృష్ణ, వెంకటేశ్వరరావుతో గొడవ జరిగి కొట్లాటకు దారితీసింది. శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని తిరువూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శ్రీను ఫిర్యాదు మేరకు దాడి చేసిన వెంకటేశ్వరరావు, కృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

రూ.20 వేల గుట్కా స్వాధీనం

జగయ్యపేటరూరల్: షేర్‌మహమ్మద్‌పేట గ్రామ సమీపంలో 20 వేల రూపాయల విలువైన నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లు చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

ఎయిర్ ఫోర్సు ఉద్యోగాల శిక్షణకు ఎంపిక

మచిలీపట్నం-రూరల్: ప్రీ ఎయిర్ ఫోర్సు సెలక్షన్‌కు ఎంపికైన యువకులు సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని స్టెప్, క్రిషి విజయవాడ ఫీల్డ్ అధికారి సుబ్బారావు అన్నారు. ఎయిర్‌ఫోర్సులో ఉద్యోగాల సాధనకు శిక్షణ ఇచ్చేందుకు శుక్రవారం పట్టణంలోని నేషనల్ కాలేజ్‌లో ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ స్థాయిలో 160 మంది దరఖాస్తు చేయగా 147 మందిని ఎంపిక చేసినట్టు సుబ్బారావు చెప్పారు. వీరికి ఇబ్రహీం పట్నం మండలం కేతనకొండ సి.బి.ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో నెల రోజుల శిక్షణను స్టెప్, క్రిషి విజయవాడ ముఖ్య కార్యనిర్వహణధికారి ఆర్.యుగంధర్ ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. నేషనల్ కాలేజి పీఈటీ ప్రసాద్, బీఈడీ పీడీ రామకృష్ణ, పోలీసు, వైద్య అధికారులు పాల్గొన్నారు.



శిక్షణకు ఎంపిక కోసం హాజరైన అభ్యర్థులు

1976 మే 25 ఏ వారం అవుతుంది?



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవ

9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నదే. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం

13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile

16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J

17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W

18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S

19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం

20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం

21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు

23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°

24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం

25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు

27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు

28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు

29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త

30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు

32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు

33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు

34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు

35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B

36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6

38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి 2) ఎ 3) సి 4) ఎ 5) బి 6) సి 7) ఎ 8) సి 9) బి 10) ఎ 11) సి 12) బి 13) ఎ 14) బి 15) ఎ 16) సి 17) బి 18) డి 19) సి 20) ఎ 21) బి 22) ఎ 23) సి 24) ఎ 25) డి 26) ఎ 27) బి 28) డి 29) సి 30) ఎ 31) బి 32) సి 33) బి 34) సి 35) ఎ 36) బి 37) బి 38) ఎ

ఉద్యోగాలు

టిఎస్‌సిఏబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఏబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్ల మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్ల మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

స్కాలర్‌షిప్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేటెడ్, నాన్ ఇన్విజిలేటెడ్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేటెడ్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్: http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పొటాష్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు




ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్లయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలిసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉదరకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) ఎ	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌ల** భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ఖాళీలు: 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీలు: 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

సినిమాలు

నటరాజ్	: ఇదేం దెయ్యం
రేవతి	: దువ్వాడ జగన్నాథం
మినీ రేవతి	: నక్షత్రం
వినాయక్	: దర్శకుడు
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: రాజు నేనే మంత్రి నేనే
రామ్‌శాంతి	: గ్రీన్‌కార్డ్
బృందావన్	: శమంతకమణి
రామరాజు	: వాసుకి

రోడ్లపై డంపింగ్ యార్డు చెత్త

ఎస్.ఎన్.గొల్లపాలెం వెళ్లే వారికి అవస్థలు ● దుర్గంధం భరించలేకపోతున్న కరెంటు కాలనీ వాసులు

మచిలీపట్నం-టౌన్: బైపాస్ రోడ్డులోని డంపింగ్ యార్డు చెత్త రోడ్లపైకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్.ఎన్.గొల్లపాలెంకు వెళ్లే వారి సమస్యలు ఇన్నీ అన్నీ కావు. చెత్త గాలికి మీదపడుతోంది. డంపింగ్ యార్డు వెదజల్లే దుర్గంధం వల్ల కరెంటు కాలనీ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. పట్టణంలోని చెత్త ఆంధ్ర జాతీయ కళాశాల నుంచి ఎస్.ఎన్.గొల్లపాలెం వెళ్లే రోడ్డులోని డంపింగ్ యార్డులో వేస్తున్నారు. రోజూ దాదాపు 10 ట్రాక్టర్లు టన్నుల కొద్దీ చెత్తా చెదారం ఇక్కడ వేస్తూ ఉంటాయి. గాలి వస్తే చెత్తా చెదారం రోడ్డు మీద పడుతోంది. వర్షం వస్తే చెత్త కుళ్లి దుర్గంధం ఎక్కువవుతోంది. ఒకప్పుడు ఊరి చివర ఉన్న ఈ డంపింగ్ యార్డు వల్ల ఇన్ని సమస్యలు ఉండేవి కావు. పట్టణం విస్తరించడం, బైపాస్‌రోడ్డు నిర్మించడం, డంపింగ్ యార్డు పక్కన కరెంటు కాలనీ నిర్మించడం వల్ల కష్టాలు మొదలయ్యాయి.

రుద్రవరంలో స్థలం కొన్నా అప్పగించనే లేదు

పురపాలక సంఘ అధికారులు రుద్రవరంలో డంపింగ్ యార్డు నిర్మాణానికి



బైపాస్ రోడ్డులోని డంపింగ్ యార్డు



రోడ్డుపైకి వచ్చిన చెత్త

50 ఎకరాల భూమిని చూశారు. ఇందుకు రెవెన్యూ అధికారులకు కోటి రూపాయలు చెల్లించారు. అయితే ఈ భూమిని పురపాలక సంఘానికి రెవెన్యూ అధికారులు అప్పగించ లేదు. కృష్ణా విశ్వవిద్యాలయం పక్కన ఈ స్థలం ఉండటం వల్ల అక్కడకు డంపింగ్ యార్డును తరలిస్తే విశ్వవిద్యాలయం విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారని ప్రజాప్రతినిధులు భావించారు. అందువల్ల ఆ స్థలంలో జి+3 ఇళ్లు నిర్మించి పేదలకు ఇచ్చేందుకు యోచిస్తున్నారు. దీంతో డంపింగ్ యార్డుకు కావాల్సిన స్థలం కోసం అధికారులు వెదుకుతున్నారు.

దుర్గంధం వెదజల్లుతోంది

సాలా తాతయ్య, కరెంటుకాలనీ



డంపింగ్ యార్డు నుంచి వచ్చే దుర్గంధం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అనారోగ్యాల బారిన పడుతున్నాం. ఎన్నికల సమయంలో కౌన్సిలర్లు డంపింగ్ యార్డు తరలిస్తామని వాగ్దానం చేశారు. ఆ మేరకు వేరే చోటకు యార్డును తరలించాలి.



బైపాస్ రోడ్డు సగం వరకు విస్తరించిన చెత్త



గ్రామసభ నిర్వహిస్తున్న హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, సర్పంచ్ నాంచారయ్య

లబ్ధిదారులు వెంటనే ఇళ్లు నిర్మించుకోవాలి

సర్పంచ్ మోహననాంచారయ్య

మచిలీపట్నం-రూరల్: గృహాల లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎస్.ఎన్.గొల్లపాలెం గ్రామ సర్పంచ్ మట్టా మోహననాంచారయ్య అన్నారు.

శుక్రవారం గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ, ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరైన వారు ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని కోరారు.

ఎంపీటీసీ కొల్లూరి సురేష్ మాట్లాడుతూ, సాధికారత సర్వే ద్వారా మరికొంతమందికి కూడా ఇళ్లు నిర్మించుకునే అ వకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. గ్రామంలో అర్హుల జాబితాను హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు చదివి వినిపించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఇళ్ల పనులు ప్రారంభించి పనులు చేసుకుంటున్న వారికి బిల్లులు ఆలస్యం కాకుండా చెల్లించడం జరుగుతుందన్నారు. గ్రామంలో మొత్తం 35 మందికి ఇళ్లు నిర్మించుకునే అవకాశం లభించిందని, వెంటనే లబ్ధిదారులు నిర్మాణ పనులు మొదలు పెడితే పూర్తిగా సహకరించి బిల్లులు చెల్లిస్తామని ఏఈ పేర్కొన్నారు.

ఎన్‌ఎంయూ రీజనల్ చైర్మన్ ప్రసాద్‌కు అభినందన

మచిలీపట్నం-టౌన్: నేషనల్ మజ్దూర్ యూనియన్ విజయవాడ రీజనల్ చైర్మన్‌గా మండవ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు పలువురు సంఘ నాయకులు ఆయనను అభినందించారు. శుక్రవారం స్థానిక ఎన్‌ఎంయూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బందరు డిపో మేనేజరు వి.వి.రావు, సంఘ కార్యదర్శి వడ్డి నాంచారయ్య మాట్లాడుతూ, కార్మికులకు ప్రసాద్ చేస్తున్న సేవలను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో సిహెచ్.సుబ్బారావు, శిరీష్, నరసింహారావు, ఎం.ఎం. ప్రసాద్, ఎస్.ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.

రుణాల లబ్ధిదారులను బ్యాంకులే నిర్ణయించాలి

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ

మచిలీపట్నం-రూరల్: ప్రభుత్వం వివిధ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు అందించేందుకు లబ్ధిదారులను ముందుగా బ్యాంక్ ప్రతినిధులు నిర్ణయించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎమ్డీవో కార్యాలయంలో పలు బ్యాంకుల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలకు అర్జీ చేసుకున్న వారి జాబితాలోని అర్హులను బ్యాంకర్లే గుర్తించాలని, తద్వారా రుణాల మంజూరు వేగవంతం అవుతుందన్నారు. రుణ ఎగవేతదారులు, అర్హత లేని వారిని పలు అంశాల ద్వారా గుర్తించి, అర్హుల జాబితాను కార్పొరేషన్లకు పంపాలన్నారు. మండల కమిటీలు, ఎమ్డీవోలు, మునిసిపల్ అధికారులు అర్జీ చేసుకున్న వారి జాబితాను ఆయా బ్యాంక్‌లకు పంపించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం లబ్ధిదారుల అభివృద్ధితోనే సాధ్యమవుతుందన్నారు. మండలాల్లో ఇంటర్వ్యూలను బ్యాంక్ అధికారులే నిర్వహించాలన్నారు. అర్హుల జాబితాను కమిటీలతో కలిసి బ్యాంకర్లు ఈ నెల 31లోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ, ఇండియన్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్, కెనరా బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, కేడీసీసీతో పాటు పలు బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



బ్యాంక్ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ ఇన్‌చార్జీ సీఈవో, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యనారాయణ, ఎమ్డీవో సూర్యనారాయణ తదితరులు

రైతు రణభేరికి తరలిరండి

మచిలీపట్నం-రూరల్: గుంటూరులో శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆధ్వర్యంలో జరిగే రైతు రణభేరికి రైతులు విశేషంగా తరలిరావాలని ఆప్ పార్టీ నాయకుడు ఆరిఫ్ పాషా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ఎక్కువ మంది వ్యవసాయరంగం మీద ఆధారపడి బతుకుతున్నా రైతులను పట్టించుకునే పరిస్థితి కానరావడం లేదన్నారు. జైజవాన్, జైకిసాన్ అనే మాటలు నేటికీ నేరవేరని పరిస్థితుల్లో రైతులందరూ ఉద్యమించాలన్నారు. గుంటూరు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో రైతు రణభేరి జరుగుతుందని, రైతులు భారీ సంఖ్యలో తరలి రావాలని పాషా కోరారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి: చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణంలో రోడ్లు, డ్రెయిన్లు, తాగు నీటి కుళాయిలు వంటి మౌలిక వసతులు అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 36వ వార్డులోని రజకుల వీధిలో రోడ్డు నిర్మాణానికి గురువారం చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ హయాంలో ప్రధాన రహదారులను సీసీ రోడ్లుగా మారుస్తున్నామన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న బాబా ప్రసాద్

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, వడ్లమూడి ఉమామహేశ్వరరావు, అంగర తులసీదాసు తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.




వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	82, 89, 99
చికెన్ విత్ స్కిన్	158
చికెన్ స్కిన్‌లెస్	168

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	78
రిటైల్ ధర	92
చికెన్ విత్ స్కిన్	129
చికెన్ స్కిన్‌లెస్	152

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,00,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.28,800
వెండి (కిలో)	రూ40,300
వెండి (10 గ్రా)	రూ.403

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.46



ఈసీఈ విద్యార్థిన నృత్యం



సివిల్ విద్యార్థి నృత్య ప్రదర్శన



సివిల్ విద్యార్థి బెలూన్ బ్లాస్టింగ్ షో

ఆట పాటలతో

జీఈసీలో నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమం

గుడ్లవల్లేరు : విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ, విధేయత, సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకోవాలని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్, సివిల్ విభాగాలలో నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమం ఆట పాటలతో ఎంతో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమాలకు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల కృషిని మరువరాదని, ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి చదవాలని అన్నారు. సీనియర్ విద్యార్థులు నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థుల పరిచయ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, గేమ్‌షోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ మెంటార్ డాక్టర్ ఎం.కామరాజు, హెచ్‌వోడి వి.వి.కె.డివి. ప్రసాద్, సివిల్ హెచ్‌వోడి కోదండ రామారావు, సంస్థ సలహాదారు డాక్టర్ ఎస్.ఆర్‌కె. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పునాదులు వేసిన దాసరి నాగయ్య

మెరిట్ విద్యార్థినిలకు నగదు బహుమతి పంపిణీ

వక్కలగడ్డ(చల్లపల్లి) : వక్కలగడ్డ గ్రామంలో అభివృద్ధికి పునాదులు వేసి ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దిన మహనీయులు స్వర్గీయ దాసరి నాగయ్య అని పలువురు వక్తలు కొనియాడారు. వక్కలగడ్డ తొలిసర్పంచ్ దాసరి నాగయ్య సంస్మరణార్థం ఆయన కుటుంబ సభ్యులు జడ్పీహైస్కూల్‌లో 10వ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రతిఏటా నగదు బహుమతులను అందచేస్తున్నారు. శుక్రవారం హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో 2016-17 విద్యాసంవత్సరంలో పాఠశాల స్థాయిలో మొదటి స్థానం పొందిన కొడాలి గోవర్ధనికి రూ.6వేలు, ద్వితీయస్థానంలో నిలిచిన ఓగిరాల శివపార్వతికి రూ.4వేలు నగదు ప్రోత్సాహకాన్ని అతిథుల చేతులమీదుగా అందచేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో చల్లపల్లి ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖరప్రసాద్(లంకబాబు), జడ్పీటీసీ పైడిపాముల కృష్ణకుమారి, సొసైటీ అధ్యక్షుడు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీలు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వక్కలగడ్డ తొలి సర్పంచ్‌గా పనిచేసిన దాసరి నాగయ్య ప్రజల హృదయాల్లో చిరస్థాయి ముద్రవేసుకునేలా పనిచేశారని తెలిపారు. వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఎలిమెంటరీ పాఠశాల నిర్మాణం, పంచాయతీ భవన నిర్మాణం తదితర అభివృద్ధి పనులు నేటికీ నాగయ్యను సజీవంగా నిలిపాయని, ఆయన హయాంలో పంచాయతీ పలుమార్లు ఉత్తమ పంచాయతీగా ఎన్నికైనట్లు వివరించారు. నాగయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. నాగయ్య విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆయన సంస్మరణార్థం కుటుంబ సభ్యులు ప్రతిఏటా కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థినిలకు నాగయ్య కుటుంబ సభ్యులతో పాటు శ్రీ కమలానెహ్రూ మహిళామండలి వారు రూ. రెండు వేల నగదు బహుమతి అందచేయగా, హెచ్‌ఎం లలిత్‌మోహన్ రూ.500ల చొప్పున బహుమతి అందించారు. వక్కలగడ్డ పీఏసీఎస్ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పెన్నులను బహూకరించారు. హెచ్‌ఎం పి.లలిత్‌మోహన్ అధ్యక్షతన జరిగిన సభలో సొసైటీ కార్యదర్శి అల్లూరి బాబూరావు, మహిళామండలి అధ్యక్షురాలు మల్లుపెద్ది రత్నకుమారి, ఎస్‌ఎంసీ ఛైర్మన్ జనార్ధన్, దాసరి నాగయ్య కోడలు విజయలక్ష్మి, మనుమడు దాసరి రాంబాబు దంపతులు, మనుమరాలు దండమూడి రమాదేవి దంపతులు, గ్రామ ప్రముఖులు మల్లుపెద్ది రామసుబ్బయ్య పాల్గొన్నారు. తొలుత సొసైటీ ఆవరణలోని నాగయ్య విగ్రహానికి ఎంపీపీ, జడ్పీటీసీ, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



దాసరి నాగయ్య విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు



దాసరి నాగయ్య కుటుంబ సభ్యులు ఇచ్చిన నగదు బహుమతిని విద్యార్థినిలకు అందిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలు

ఆలిండియా పవర్ లిఫ్టింగ్ పోటీలకు కేవీఆర్ విద్యార్థులు



ఆలిండియా పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన అక్బర్

నందిగామ: ఆలిండియా పవర్ లిఫ్టింగ్ పోటీలకు నందిగామ కేవీఆర్ కళాశాలకు చెందిన అక్బర్ ఎంపికయ్యాడు. ఈనెల 14 నుండి 19 వరకూ కేరళలో జరిగే ఆలిండియా సీనియర్ విభాగంలో అక్బర్ పోటీ పడనున్నాడు. శుక్రవారం అక్బర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు, ఛైర్మన్ గర్మిడి వీరభద్రరావు, ఫిజికల్ డైరెక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావులు అభినందించారు.

శతాధిక వృద్ధురాలి మృతి



వెంకట్రావమ్మ (పాతచిత్రం)

వీరులపాడు : వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు పమిడిమర్రి వెంకట్రావమ్మ (102) శుక్రవారం ఉదయం మృతి చెందారు. వెంకట్రావమ్మ భర్త పమిడిమర్రి నరసింహామయ్య దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు. ఆమె మృతదేహాన్ని గ్రామసర్పంచ్ బాణావత్ బిక్షాలితోపాటు పలువురు సందర్శించి నివాళులర్పించారు.



రైల్వే హెడ్ కానిస్టేబుల్ భార్యకు చెక్‌ను అందజేస్తున్న రైల్వే ఎస్పీ కెవి.మోహన్‌రావు

చెక్ అందజేత

రైల్వేస్టేషన్ : రైల్వే హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన నరసింహారావు సతీమణికి రైల్వే ఎస్పీ కెవి.మోహన్‌రావు రూ.నాలుగు లక్షల చెక్‌ను అందజేశారు. భద్రతా పథకంలో భాగంగా ఎస్పీ మోహన్‌రావు ఈ చెక్‌ను ఆమెకు అందించారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా వుండాలని, ఒత్తిడికి దూరంగా వుండాలని, యోగా శిక్షణ కూడా త్వరలో ఇప్పించనున్నట్లు ఎస్‌పి తెలిపారు.



ప్రతిష్ఠించనున్న రాతి, పంచలోహ ఉత్సవ విగ్రహాలు

తక్కెళ్లపాడులో విగ్రహ ప్రతిష్ఠ రేపు

జగ్గయ్యపేటరూరల్ : తక్కెళ్లపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ఆదివారం లక్ష్మణ సమేత సీతారామాంజనేయ విగ్రహ, జీవధ్వజ, శిఖర ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిష్ఠామహోత్సవాల్లో భాగంగా శుక్రవారం గణపతిపూజ, పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం తదితర పూజలు నిర్వహించారు. శనివారం విగ్రహాల ఊరేగింపు, ధాన్యాధివాసం, క్షీరాధివాసం, శయనాధివాసం, పుష్పాధివాసం జరుగుతాయన్నారు. ఆదివారం ఉదయం యంత్రస్థాపన, జీవధ్వజ విగ్రహ ప్రతిష్ఠ, శాంతి కల్యాణం, పూర్ణాహుతితో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. గ్రామ పురోహితులు వంగర కోదండ రామశర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠా పూజలు జరుగుతున్నాయన్నారు.



శ్యామలాంబ ఆలయంలో బారులు తీరిన భక్తులు, వేంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన

శ్యామలాంబ ఆలయంలో విశేష పూజలు

కైకలూరు : శ్రావణ శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవీకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్యామలాంబ అమ్మవారికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక ఏర్పాటు చేసి ప్రసాదం అందజేశారు.

మీసాల వెంకన్న ఆలయంలో

మీసాల వెంకన్నగా పేరొందిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. శ్రీమన్నారాయణగోష్ఠి అధ్యక్షురాలు సీహెచ్ హేమలత ఆధ్వర్యంలో అర్చకులు మారుతి ప్రసాదాచార్యులు పూజలు చేశారు. వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. ఆలయ ఛైర్మన్ అడవి వెంకటకృష్ణ, ధర్మకర్తలు బోయిన రామకృష్ణ, ఆరేపల్లి నారాయణదాసు తదితర సభ్యులు, మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో...

వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శుక్రవారం గాయత్రిదేవీ అలంకారంలో దర్శనమిచ్చారు. కొలిపాకుల వెంకటేశ్వరరావు, జవ్వాజి శ్రీను, పాండురంగారావు దంపతులు శ్రీ లక్ష్మీ గణపతి హోమాన్ని నిర్వహించగా వెంకటరమణ యాజ్ఞికంలో పూజలు జరిగాయి. ఆలయ కమిటీ సభ్యులు కొలిపాకుల వెంకటేశ్వరరావు, భాస్కర వెంకటేశ్వరరావు, జవ్వాజి కృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఉచిత ఇసుక ఫలించేనా!

- ప్రభుత్వం పటిష్ట చర్యలు
- రవాణాకు ధరల నిర్ధారణ
- కిలో మీటరు లెక్కన రేటు
- అమలు పైనే అనుమానం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎగుమతి, రవాణాకు ధరలు నిర్ధారించి కిలోమీటర్ల లెక్కన నిర్ణయించారు. ఈ రేట్లు సక్రమంగా అమలయితే వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుంది.

ఇసుక పేరుకే ఉచితం కాగా, వసూళ్ళు అధికంగానే జరుగుతున్నాయి. అనధికార ధరలు అమలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీనిపై ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని సైతం వదులుకుని ప్రజల కోసం ఉచిత విధానం అమలు చేస్తుంటే అది సక్రమంగా జర గక పోవడంపై ఆరా తీసి పటిష్టమైన చర్య లకు ఆదేశాలిచ్చారు. అమలు బాధ్యతను అధికారులకు అప్పగించారు. జిల్లా, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేయా లని ప్రభుత్వం సూచించిన విషయం తెలిసిందే. జిల్లాలో ఈ ప్రక్రియ మొదలైంది. కలెక్టర్ లక్ష్మీకాంతం అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులకు నియంత్రణ బాధ్యత అప్పగించారు. ప్రభుత్వం వ్యయప్రయాసలను పరిగ ణలోకి తీసుకోకుండా ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తున్నప్పటికీ ఆ ఫలాలు ప్రజలకు అందడం లేదు. దళారులు దండుకునే విధంగా ఇసుక రవాణా తయారైంది. దీనిని అరికట్టక పోతే మరింత పెరిగిపోయే అవకాశం ఉన్నందున ఆంక్షలు కఠినతరం చేశారు. లోడింగ్, రవాణాకు నిర్ణీత ధరలు నిర్ణయించి, కచ్చితంగా అమలయ్యేందుకు ఆదేశాలిచ్చారు. దీనిపై కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రత్యేక దృష్టి సారించడంతో సంబంధిత అధికారులంతా అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ చర్యలు ఎంత వరకు సఫలీకృతమవుతాయో చూడాల్సి ఉంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం, ఇసుక లోడింగ్, రవాణాకు నిర్ణీత చార్జీలు చెల్లిస్తే సరిపోతుంది. అయితే, జిల్లాలో ఇసుక అమ్మకాలు గతం మాదిరిగానే జరుగుతున్నాయి. నదీ పరివాహక ప్రాంతాలు మినహా మిగిలిన ప్రాంతాల ప్రజలకు ఇసుక భారంగానే ఉంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే 50 శాతం మేర అదనపు వసూళ్ళు జరుగుతున్నాయి. మచిలీపట్నంలో జరుగుతున్న ఇసుక విక్రయాలు ఇందుకు నిదర్శనంగా ఉన్నాయి. ట్రాక్టర్ ఇసుక ప్రభుత్వ ధర ప్రకారం మచిలీపట్నం ప్రజలకు సుమారు 1500 రూపాయలకు సరఫరా కావాల్సి ఉండగా, 4 వేల నుంచి 5 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అదే లారీకి అయితే 5 వేలకు గాను 8 వేల నుంచి 10 వేల రూపాయలు తీసుకుంటున్నారు. బందరు కాకుండా పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను తదితర ప్రాంతాలకు మరింత అదనపు ధరలు వసూలు చేస్తున్నారు.

ఫోన్ చేస్తే పట్టేస్తాం

ఇసుక లోడింగ్, రవాణాకు అధికరేట్లు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. కలెక్టర్ ఆదేశాలు జిల్లాలో పక్కాగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. ధరలపై వినియోగదారులకు ఎలాంటి అనుమానాలు ఉన్నా, అధిక రేటు వసూలు చేస్తున్నా జరుగుతున్నా మైనింగ్ జేడీ సెల్ నెం.9100688830కు తెలియజేయాలి. సమాచారం ప్రకారం జేడీ ఆదేశాలతో అక్రమార్కులను పట్టేస్తాం. తగిన చర్యలు తీసుకుంటాం. లోడింగ్, రవాణాకు సంబంధించి నిర్ణీత ధరలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు విస్తృత ప్రచారం చేస్తున్నాం.

- కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు, విజయవాడ మైనింగ్ ఏడీ

ఇసుక ధరలు ఇలా..

కృష్ణాజిల్లాలో :

ప్రాంతం	నిర్ణయించిన ధర లారీ	ట్రాక్టర్
విజయవాడ	రూ.2000	రూ.1060
నూజివీడు	రూ.5300	రూ.2300
గుడివాడ	రూ.5300	రూ.2300
మచిలీపట్నం	రూ.3700	రూ.1700
నందిగామ	--	రూ.1100
జగ్గయ్యపేట	--	రూ.1700

గుంటూరు జిల్లాలో :

ప్రాంతం	నిర్ణయించిన ధర లారీ	ట్రాక్టర్
గుంటూరు	రూ.4200	రూ.1700
నరసారావుపేట (10 క్యూ.మీ)	రూ.6800	-----
చిలకూలూరిపేట (10 క్యూ.మీ)	రూ.7800	-----
పిడుగురాళ్ళ (15 క్యూ.మీ)	రూ.6800	-----
తెనాలి	రూ.2800	రూ.1000
బాపట్ల	రూ.6000	రూ.1750

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఇసుక అమ్మకం ధరలను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది. అమరావతి రాజధాని ప్రాంతంలోని కృష్ణా, గుంటూరు జిల్లాల్లో స్థానిక జిల్లా యంత్రాంగాలు రూపొందించిన ధరలకే ఆమోదం తెలిపింది. ఇసుకను ఉచితంగా అందించాలని ప్రభుత్వం ఇంతకు ముందే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

తెలుగు తమ్ముళ్ల ఫైర్

- కాపాకు ఏఎంసీ పదవి ● ముద్దరబోయిన వర్గం ఆగ్రహం ● సీఎం చంద్రబాబుకు తెలియజేస్తాం
- పదవులకు రాజీనామా చేస్తామని వెల్లడి ● పార్టీకి మరింత నష్టం జరుగుతుందని ఆవేదన

(నూజివీడు)

వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) పదవి ఎట్టకేలకు ఎంపీ మాగంటిబాబు వర్గానికి చెందిన రావిచర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావుకు ఖరారు చేయడంతో నూజివీడులో తెలుగుదేశం పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముద్దరబోయిన వర్గానికి చెందిన వివిధ మండలాల టీడీపీ అధ్యక్షులు, జిల్లా పార్టీ పదవులు పొందిన స్థానిక నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా పార్టీ నాయకత్వంపైన, జిల్లా మంత్రులపైన ఫైర్ అయ్యారు. ఇరువర్గాలను కూర్చోబెట్టి సమన్వయపరిచిన తరువాతే పదవులు ఖరారు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినా జిల్లా నాయకులు అమలు చేయలేదన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జికి కనీస సమాచారం ఇవ్వకుండా ఏకపక్ష నిర్ణయాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎంపీ బాబు సిఫార్సు చేసిన వ్యక్తి స్వగ్రామంలో సర్పంచ్‌గా గెలవలేక పది వార్డుల్లో ఎనిమిది వార్డులు ఉపసర్పంచ్ పదవి వైసీపీకి ఇచ్చి కేవలం సర్పంచ్ పదవి మాత్రమే దక్కించుకున్నాడన్నారు. దీనిని రాజీ అంటారా? లేక వైసీపీకి తొత్తు అంటారా? అని ముద్దరబోయిన వర్గం నాయకులు ప్రశ్నించారు. మూడేళ్ళలో ఒక్కసారి కూడా సదరు నాయకుడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి రాలేదన్నారు. పార్టీ సభ్యత్వాల చేర్పింపు సమయంలో వ్యవహరించిన తీరు జిల్లా నాయకులకు తెలియదా? అని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని విద్యుత్ సబ్‌స్టేషన్లలో కాంట్రాక్టు సిబ్బంది నియామకంలో సైతం ఎంపీకి డబ్బు ఇవ్వాలంటూ సదరు నాయకుని వర్గం సొమ్ము వసూలు చేసిందని ఆరోపించారు. నియోజక వర్గంలో నాలుగు మండలాలు, నూజివీడు పట్టణ కార్య వర్గం, నియోజకవర్గ సమన్వయ కమిటీలు ఏక గ్రీవంగా ఏఎంసీకి సిఫార్సు చేసిన పేర్లు కాదని, వేరే పేర్లు రావడం ఆశ్చర్యం, ఆవేదన కలిగిస్తోం దన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమైన ఈ పదవి నియామకం చేస్తున్నప్పుడు నియోజకవర్గ ఇన్‌చార్జితో సంప్రదించకపోవడానికి ప్రధాన కారణం నియో జకవర్గ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు బీసీ వర్గానికి చెందిన వ్యక్తిగా చిన్నచూపు చూడడమేనని నూజివీడు రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పొట్లూరి సత్యనారాయణ అన్నారు. ముద్దరబోయిన నేతృత్వంలో పార్టీని బలోపేతం చేస్తున్న దశలో, ప్రత్యర్థి పార్టీతో సంబంధ బాంధవ్యాలు నడిపే వ్యక్తికి ఏఎంసీ పదవి ఇవ్వా లని ఎంపీ సిఫార్సు చేయడం తెలుగుదేశంపార్టీకి నష్టం కల్గించడమేనన్నారు. ఆ నష్టంలో తాము పాలు పంచుకోవడం ఇష్టంలేక మనసుకు కష్టమైనా ఆవేదనతో స్థానిక పార్టీ ఇన్‌చార్జికి రాజీనామాలు ఇచ్చి పార్టీ సానుభూతిపరులుగా మిగిలిపోదామని నిర్ణయించుకున్నామని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లాయర్ ఎం.కుమార్, ఆగిరిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కొండా మంగయ్య, నూజివీడు రూరల్ పార్టీ అధ్యక్షుడు పి.సత్యనారాయణ, జిల్లా ఎస్టీ సెల్ నాయకుడు బాణావతు భద్రు, నియోజక వర్గసమన్వయ కమిటీ సభ్యుడు నిమ్మగడ్డ రాజారావు, ముసునూరు మండల పార్టీ కార్యదర్శి కందుల పిచ్చియ్య, జిల్లా తెలుగుదేశంపార్టీ నా యకుడు చిట్నేని శివరామకృష్ణ తదితరులు స్పష్టం చేశారు. నూజివీడు ఎంపీపీ శ్రీనివాస రావు ఈ సమావేశంలో మాట్లాడుతూ విభేదాలతోవున్న స్థానిక పార్టీ నేతలను సమన్వయపర్చకుండా ఏకపక్ష నిర్ణయాలు చేయటం సరికాదన్నారు. ఇలాంటి చర్యల వల్ల స్థానికంగా మరిన్ని గ్రూపులు పెరిగి పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల తనను పదవి నుంచి దించటానికి సొంత పార్టీ వారే బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడిన విషయాన్ని పార్టీ గుర్తించాలన్నారు.

సీఎం దృష్టికి తీసుకెళతాం

చంద్రబాబునాయుడిని కలిసి జిల్లా నాయకులు, ఎంపీ మాగంటిబాబు వ్యవహరించిన తీరును, స్థానికంగా పార్టీని బలహీనపర్చటానికి జరిగిన చర్యలను వివరిస్తామన్నారు. జిల్లా మంత్రులు దేవినేని ఉమా, ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బచ్చుల అర్జునుడిని పలు మార్లు కలిసి స్థానిక గ్రూపు సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరినా మూడేళ్లుగా వారికి తీరిక దొరకలేదన్నారు. శనివారం ముద్దరబోయిన నూజివీడు రాగానే తమ రాజీనామాలను సమర్పిస్తామని చెప్పారు.

ఐశ్వర్యప్రదాయినీ నమోస్తుతే!


ప్రత్యేక అలంకరణలో నందిగామ శుకశ్యామలాంబ


నందిగామలో వాసవీ అమ్మవారికి కరెన్సీ నోట్లతో అలంకారం


ధనలక్ష్మిగా జగ్గయ్యపేటలోని శ్రీమహాలక్ష్మి అమ్మవారు


మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలోసామూహిక వరలక్ష్మీవ్రతాలు


గుడ్లవల్లేరు మండలం కొండాలమ్మ దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

రుచి చూస్తే విజయాన్ని వదిలిపెట్టలేం

పాలిటెక్నిక్‌లో రాష్ట్ర టాపర్స్‌కు అవార్డు ప్రదానోత్సవ సభలో టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ కె.సంధ్యారాణి


ప్రథమ బహుమతిని అందుకుంటున్న ఎంఎన్‌ఎస్ రమ్యశ్రీ


ద్వితీయ బహుమతి అందుకుంటున్న పద్మావతి

గుడ్లవల్లేరు : విజయం రుచి చాలా బాగుంటుందని, ఒక్కసారి విజయం రుచి చూస్తే వదిలి పెట్టలేరని రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ కె.సంధ్యారాణి అన్నారు. శుక్రవారం గుడ్లవల్లేరు ఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ లో రాష్ట్ర టాపర్స్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే వివిఆర్ఎస్ఆర్ స్మారక అవార్డుల ప్రదానోత్సవంలో సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2014-15, 2015-16 సంవత్సరాల్లో వరుసగా మూడు అవార్డులు సాధించి హ్యాట్రిక్ ఇయర్‌ను చేసి తిరిగి 2017లో కూడా ఈ మూడు అవార్డులను గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు సాధించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా చివరి నాలుగు సంవత్సరాలుగా ఓవరాల్ టాపర్‌గా బాలికలే నిలవడం మహిళా


పాలి టెక్నిక్ విద్యార్థుల నృత్య ప్రదర్శన

సాధికారతకు నిదర్శనమన్నారు. కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి శేషాద్రిరావు ఏదైతే ఆశించారో వాటిని ఈ విద్యార్థులు ఆచరణలో నిలుపుతూ విజయపరంపర చూకూర్చడం అభినందనీయమన్నారు. ఇలాంటి విజయాలు కేవలం గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులకే సాధ్యమని, విలువలు కలగిన ఇలాంటి పాలిటెక్నిక్‌లు రాష్ట్రంలో చాలా అరుదుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు ప్రతిక్షణం లక్ష్యసాధనకై ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు. శేషాద్రిరావులాగా సమాజానికి ఎంతో కొంత త్యాగం చేయగల ధైర్యం ఉండాలని అన్నారు. తొలుత పాలిటెక్నిక్ విద్యార్థులు స్వాగత నృత్యం, దేశభక్తి నృత్యాలు నిర్వహించారు. అనంతరం జ్యోతిని వెలిగించి శేషాద్రిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎలక్ట్రికల్ విద్యార్థిని ఎంఎస్ఎన్ రమ్యశ్రీకి రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో స్టేట్ మొదటి ర్యాంక్‌ను, రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో మొదటి ర్యాంక్‌ను 99.15 శాతంతో సాధించి రూ. 10 వేల చొప్పున రెండు క్యాష్ అవార్డులు, రూ. 10 విలువగల రెండు బంగారు పతకాలు, డీటీఈ వారు ధృవీకరించిన ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. రాష్ట్రంలో అన్ని ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో ఎలక్ట్రానిక్స్ విద్యార్థి పి.పద్మావతి 98.20 శాతంతో ఉత్తీర్ణులరాలై ద్వితీయ ర్యాంక్‌ను సాధించి రూ. 5 వేల విలువల గల బంగారు పతకం, రూ. 5 వేల నగదు, ప్రశంసాపత్రాలను సంధ్యారాణి చేతుల మీదుగా అందుకున్నారు. పాలిటెక్నిక్ కార్యదర్శి వి.సత్యనారాయణరావు, సహకార్యదర్శి రామకృష్ణ, రిజిస్ట్రార్ చుండ్రు వెంకట్రామన్న, సంస్థ వైస్ ప్రెసిడెంట్ కె.వి. కృష్ణారావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఎస్.బి.రామాంజనేయులు సంస్థల యాజమాన్య సలహాదారు డాక్టర్ ఎస్.ఆర్.కె. రెడ్డి, సీఈసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీంద్రబాబు, హైస్కూల్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాస్‌మూర్తి, వీవీఐపీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

నా తండ్రి చొక్కా చెమటతో చదివా

ఎం.ఎన్.ఎస్. రమ్యశ్రీ

నా తండ్రి చొక్కా నుంచి వచ్చిన చెమటతో చదివాను. తెల్లవారుజాము 4 గంటలకు లేచి కష్టపడి ఆటో నడిపి నన్ను చదివిస్తున్న నా తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, వరలక్ష్మిల కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోను. నా లక్ష్యం ఐఏఎస్ కావడం. నన్ను కన్న తల్లిదండ్రులను ఐఏఎస్ కారులో తిప్పడమే నా లక్ష్యం. నా లక్ష్యాన్ని సాధించుకోవడం కోసం కష్టపడతాను.



మంచి ఉద్యోగం సాధించాలి

కె. పద్మావతి

ఇంజినీరింగ్ విద్య పూర్తిచేసి మంచి ఉద్యోగం సాధించి నా తల్లిదండ్రులు విజయరమణ, వీరలక్ష్మిల పేరు నిలబెడతా. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నేను ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పాలిటెక్నిక్ పూర్తయ్యాక ఇంజనీరింగ్‌లో చేరతాను.

కళ్యాణం....కమనీయం



మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి, రాధాకృష్ణల కుమారుడు కౌషల్, సిటీ కేబుల్ ఎండీ పొట్లూరి సాయిబాబు, భారతిల కుమార్తె మేఘనల వివాహం శుక్రవారం బెజవాడలోని ఏ కన్వెన్షన్ హాల్‌లో వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఇంకా మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రత్తిపాటి పుల్లారావు, కె.నారాయణ, ఎంపీలు కేశినేని నాని, కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్సీలు బుద్దా వెంకన్న, బాబు రాజేంద్రప్రసాద్, మేయర్ కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యేలు, దుర్గగుడి చైర్మన్ గౌరంగబాబు, టీడీపీ యువనేత దేవినేని అవినాష్, సీనియర్ నేత కడియాల బుచ్చిబాబు, ఇంటెలిజెన్స్ ఐజీ ఎ.బి.వెంకటేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు.

చిన్నారి గోపికా కృష్ణులు


చందర్లపాడు నాగార్జున పబ్లిక్ స్కూల్లో కృష్ణుడు, గోపిక వేషధారణలో విద్యార్థులు


జగ్గయ్యపేట నారాయణలో ఉట్టి కొడుతున్న బాలకృష్ణుల వేషధారణలో ఉన్న చిన్నారులు

సినిమాలు

నటరాజ్	: ఇదేం దెయ్యం
రేవతి	: దువ్వాడ జగన్నాధం
మినీ రేవతి	: నక్షత్రం
వినాయక్	: దర్శకుడు
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: రాజు నేనే మంత్రి నేనే
రామ్‌శాంతి	: గ్రీన్‌కార్డ్
బృందావన్	: శమంతకమణి
రామరాజు	: వాసుకి

రోడ్లపై డంపింగ్ యార్డు చెత్త

ఎస్.ఎన్.గొల్లపాలెం వెళ్లే వారికి అవస్థలు ● దుర్గంధం భరించలేకపోతున్న కరెంటు కాలనీ వాసులు

మచిలీపట్నం-టౌన్: బైపాస్ రోడ్డులోని డంపింగ్ యార్డు చెత్త రోడ్లపైకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్.ఎన్.గొల్లపాలెంకు వెళ్లే వారి సమస్యలు ఇన్నీ అన్నీ కావు. చెత్త గాలికి మీదపడుతోంది. డంపింగ్ యార్డు వెదజల్లే దుర్గంధం వల్ల కరెంటు కాలనీ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. పట్టణంలోని చెత్త ఆంధ్ర జాతీయ కళాశాల నుంచి ఎస్.ఎన్.గొల్లపాలెం వెళ్లే రోడ్డులోని డంపింగ్ యార్డులో వేస్తున్నారు. రోజూ దాదాపు 10 ట్రాక్టర్ల టన్నుల కొద్దీ చెత్తా చెదారం ఇక్కడ వేస్తూ ఉంటాయి. గాలి వస్తే చెత్తా చెదారం రోడ్డు మీద పడుతోంది. వర్షం వస్తే చెత్త కుళ్లి దుర్గంధం ఎక్కువవుతోంది. ఒకప్పుడు ఊరి చివర ఉన్న ఈ డంపింగ్ యార్డు వల్ల ఇన్ని సమస్యలు ఉండేవి కావు. పట్టణం విస్తరించడం, బైపాస్‌రోడ్డు నిర్మించడం, డంపింగ్ యార్డు పక్కన కరెంటు కాలనీ నిర్మించడం వల్ల కష్టాలు మొదలయ్యాయి.

రుద్రవరంలో స్థలం కొన్నా అప్పగించనే లేదు

పురపాలక సంఘ అధికారులు రుద్రవరంలో డంపింగ్ యార్డు నిర్మాణానికి



బైపాస్ రోడ్డులోని డంపింగ్ యార్డు



రోడ్డుపైకి వచ్చిన చెత్త

50 ఎకరాల భూమిని చూశారు. ఇందుకు రెవెన్యూ అధికారులకు కోటి రూపాయలు చెల్లించారు. అయితే ఈ భూమిని పురపాలక సంఘానికి రెవెన్యూ అధికారులు అప్పగించ లేదు. కృష్ణా విశ్వవిద్యాలయం పక్కన ఈ స్థలం ఉండటం వల్ల అక్కడకు డంపింగ్ యార్డును తరలిస్తే విశ్వవిద్యాలయం విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారని ప్రజాప్రతినిధులు భావించారు. అందువల్ల ఆ స్థలంలో జి+3 ఇళ్లు నిర్మించి పేదలకు ఇచ్చేందుకు యోచిస్తున్నారు. దీంతో డంపింగ్ యార్డుకు కావాల్సిన స్థలం కోసం అధికారులు వెదుకుతున్నారు.

దుర్గంధం వెదజల్లుతోంది

సాలా తాతయ్య, కరెంటుకాలనీ



డంపింగ్ యార్డు నుంచి వచ్చే దుర్గంధం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అనారోగ్యాల బారిన పడుతున్నాం. ఎన్నికల సమయంలో కౌన్సిలర్లు డంపింగ్ యార్డు తరలిస్తామని వాగ్దానం చేశారు. ఆ మేరకు వేరే చోటకు యార్డును తరలించాలి.



బైపాస్ రోడ్డు సగం వరకు విస్తరించిన చెత్త



గ్రామసభ నిర్వహిస్తున్న హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, సర్పంచ్ నాంచారయ్య

లబ్ధిదారులు వెంటనే ఇళ్లు నిర్మించుకోవాలి

సర్పంచ్ మోహననాంచారయ్య

మచిలీపట్నం-రూరల్: గృహాల లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎస్.ఎన్.గొల్లపాలెం గ్రామ సర్పంచ్ మట్టా మోహననాంచారయ్య అన్నారు.

శుక్రవారం గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ, ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరైన వారు ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని కోరారు.

ఎంపీటీసీ కొల్లూరి సురేష్ మాట్లాడుతూ, సాధికారత సర్వే ద్వారా మరికొంతమందికి కూడా ఇళ్లు నిర్మించుకునే అ వకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. గ్రామంలో అర్హుల జాబితాను హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు చదివి వినిపించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఇళ్ల పనులు ప్రారంభించి పనులు చేసుకుంటున్న వారికి బిల్లులు ఆలస్యం కాకుండా చెల్లించడం జరుగుతుందన్నారు. గ్రామంలో మొత్తం 35 మందికి ఇళ్లు నిర్మించుకునే అవకాశం లభించిందని, వెంటనే లబ్ధిదారులు నిర్మాణ పనులు మొదలు పెడితే పూర్తిగా సహకరించి బిల్లులు చెల్లిస్తామని ఏఈ పేర్కొన్నారు.

ఎన్‌ఎంయూ రీజనల్ చైర్మన్ ప్రసాద్‌కు అభినందన

మచిలీపట్నం-టౌన్: నేషనల్ మజ్దూర్ యూనియన్ విజయవాడ రీజనల్ చైర్మన్‌గా మండవ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు పలువురు సంఘ నాయకులు ఆయనను అభినందించారు. శుక్రవారం స్థానిక ఎన్‌ఎంయూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బందరు డిపో మేనేజరు వి.వి.రావు, సంఘ కార్యదర్శి వడ్డి నాంచారయ్య మాట్లాడుతూ, కార్మికులకు ప్రసాద్ చేస్తున్న సేవలను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో సిహెచ్.సుబ్బారావు, శిరీష్, నరసింహారావు, ఎం.ఎం. ప్రసాద్, ఎస్.ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.

రుణాల లబ్ధిదారులను బ్యాంకులే నిర్ణయించాలి

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ

మచిలీపట్నం-రూరల్: ప్రభుత్వం వివిధ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు అందించేందుకు లబ్ధిదారులను ముందుగా బ్యాంక్ ప్రతినిధులు నిర్ణయించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎమ్డీవో కార్యాలయంలో పలు బ్యాంకుల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలకు అర్జీ చేసుకున్న వారి జాబితాలోని అర్హులను బ్యాంకర్లే గుర్తించాలని, తద్వారా రుణాల మంజూరు వేగవంతం అవుతుందన్నారు. రుణ ఎగవేతదారులు, అర్హత లేని వారిని పలు అంశాల ద్వారా గుర్తించి, అర్హుల జాబితాను కార్పొరేషన్లకు పంపాలన్నారు. మండల కమిటీలు, ఎమ్డీవోలు, మునిసిపల్ అధికారులు అర్జీ చేసుకున్న వారి జాబితాను ఆయా బ్యాంక్‌లకు పంపించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం లబ్ధిదారుల అభివృద్ధితోనే సాధ్యమవుతుందన్నారు. మండలాల్లో ఇంటర్వ్యూలను బ్యాంక్ అధికారులే నిర్వహించాలన్నారు. అర్హుల జాబితాను కమిటీలతో కలిసి బ్యాంకర్లు ఈ నెల 31లోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ, ఇండియన్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్, కెనరా బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, కేడీసీసీతో పాటు పలు బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



బ్యాంక్ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ ఇన్‌చార్జీ సీఈవో, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యనారాయణ, ఎమ్డీవో సూర్యనారాయణ తదితరులు

రైతు రణభేరికి తరలిరండి

మచిలీపట్నం-రూరల్: గుంటూరులో శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆధ్వర్యంలో జరిగే రైతు రణభేరికి రైతులు విశేషంగా తరలిరావాలని ఆప్ పార్టీ నాయకుడు ఆరిఫ్ పాషా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ఎక్కువ మంది వ్యవసాయరంగం మీద ఆధారపడి బతుకుతున్నా రైతులను పట్టించుకునే పరిస్థితి కానరావడం లేదన్నారు. జైజవాన్, జైకిసాన్ అనే మాటలు నేటికీ నేరవేరని పరిస్థితుల్లో రైతులందరూ ఉద్యమించాలన్నారు. గుంటూరు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో రైతు రణభేరి జరుగుతుందని, రైతులు భారీ సంఖ్యలో తరలి రావాలని పాషా కోరారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి: చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణంలో రోడ్లు, డ్రెయిన్లు, తాగు నీటి కుళాయిలు వంటి మౌలిక వసతులు అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 36వ వార్డులోని రజకుల వీధిలో రోడ్డు నిర్మాణానికి గురువారం చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ హయాంలో ప్రధాన రహదారులను సీసీ రోడ్లుగా మారుస్తున్నామన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న బాబా ప్రసాద్

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, వడ్లమూడి ఉమామహేశ్వరరావు, అంగర తులసీదాసు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో భోజనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

మచిలీపట్నం-టౌన్: అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలతో పాటు గర్భిణులు, బాలింతలు భోజనం చేస్తున్నందున భోజనం తయారీపై ప్రత్యేక దృష్టి సారించాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 38వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని చైర్మన్ శుక్రవారం సందర్శించారు. పిల్లలకు ఇచ్చిన ఆట వస్తువులను వినియోగిస్తూ ఆటపాటలతో చదువు చెప్పాలన్నారు. ప్రభుత్వం నూతనంగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలలో ప్రవేశపెట్టిన ఇంగ్లీషు వాచకాలను వినియోగించాలన్నారు. కాన్వెంట్లలో చెప్పినట్లు పిల్లలకు ఇంగ్లీషు రైమ్స్ చెప్పాలన్నారు. ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



జవహర్ పబ్లిక్ పాఠశాలలో బాల కృష్ణులు, గోపిక వేషధారణలో విద్యార్థులు, నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాలలో ఫ్యాన్సీడ్రస్ పోటీలో చిన్నారులు

పాఠశాలల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మచిలీపట్నం-రూరల్: పట్టణంలోని జవహర్ పబ్లిక్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని శుక్రవారం సెమీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపిక, కృష్ణుల వేషధారణలతో చిన్నారులకు పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ వి.వి.శివప్రసాద్ మాట్లాడుతూ, శ్రీకృష్ణుని జీవితంలోని పలు అంశాలు మానవాళికి అవసరవుతాయన్నారు. శ్రీకృష్ణుని చరిత్ర విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రమహ్మణ్యం, శ్రీదేవి, మాదవి, దుర్గారాణి, సింధు తదితరులు పాల్గొన్నారు.

భవిష్య టెక్నో స్కూల్‌లో..

భవిష్య టెక్నోస్కూల్‌లో సెమీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. భగవద్గీత ద్వారా నిత్యం మనుషులు నడుచుకోవాల్సిన రీతిని తెలిపిన శ్రీ కృష్ణుని చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల గోపిక, శ్రీకృష్ణుని వేషధారణలు అలరించాయి.

ఫ్యాన్సీడ్రస్ పోటీలు

సుకర్లాబాద్ నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాలలో విద్యార్థులకు ఫ్యాన్సీడ్రస్ కాంపిటేషన్ నిర్వహించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు ఇందిరాగాంధీ, మదర్‌థెరిస్సా, గాంధీజీ, నేతాజీ, పోలీసు, ఆర్మీ వేషధారణలతో అలరించారు. ప్రిన్సిపాల్ తులసీ మహలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల వేషధారణలతో మహోన్నతమైన దేశ నాయకుల రూపాలను గుర్తుకుతీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం శివారెడ్డి, మహేష్, సుబ్బలక్ష్మి, సుమాకిరణ్, ఏజీఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

'ముక్కాలు' గ్రంథావిష్కరణ నేడు

అవనిగడ్డ: దివిసాహితీ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత జి.వి.పూర్ణచంద్ రచించిన 'ముక్కాలు' గ్రంథావిష్కరణ కార్యక్రమం స్థానిక గాంధీక్షేత్రంలో ఈ నెల 12న జరుగుతుందని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్ తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు గ్రంథాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు.

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 11 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 11 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 11 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 11 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి



ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన చైర్మన్ బాబాప్రసాద్

వ్యక్తిగత, సామాజిక పారిశుధ్యం పాటించాలి

మచిలీపట్నం-టౌన్: వ్యక్తిగత, సామాజిక పారిశుధ్యం పాటిస్తూ డెంగ్యూ జ్వరాలు రాకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ ప్రజలను కోరారు. 38వ వార్డులోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాన్ని చైర్మన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్య కేంద్రానికి వచ్చి ఉచితంగా రక్తపరీక్షలు, ఈసీజీ, మూత్రపరీక్షలు చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రఘు, సతీష్‌చంద్ర, ఫిట్టర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణాలు మంజూరు చేయండి

అవనిగడ్డ: అర్హులందరికీ రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలని ఎంపీడీవో సునీతాశర్మ బ్యాంక్ అధికారులకు సూచించారు. స్థానిక మండల కార్యాలయంలో శుక్రవారం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ఈ నెల 22, 23 తేదీల్లో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలంలో కార్పొరేషన్ రుణాల కోసం మొత్తం 2,223 దరఖాస్తులు వచ్చాయన్నారు.

కాపు కార్పొరేషన్‌కు 110 యూనిట్లకు 1514 దరఖాస్తులు, బీసీలకు 52 యూనిట్లకు 340, ఎస్సీలకు 43 యూనిట్లకు 272, ఎస్టీలకు 3 యూనిట్లకు ఆరు, ముస్లిం మైనార్టీకి 2 యూనిట్లకు 43, క్రిస్టియన్ మైనార్టీ ఒక యూనిట్‌కు ఒక దరఖాస్తు వచ్చినట్లు వివరించారు. మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు, ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సునీతాశర్మ

భక్తి సంగీత కళాకారులను ప్రోత్సహించాలి

మచిలీపట్నం-టౌన్: భక్తి సంగీతం పాడే కళాకారులను ప్రోత్సహించాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. రాబర్ట్సన్‌పేట రామలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో శుక్రవారం అయ్యప్పస్వామి గీతాల క్యాసెట్‌లను చైర్మన్ ఆవిష్కరించారు. వైవాక శ్రీనివాసరావు రూపొందించిన ఈ క్యాసెట్లలోని పాటలను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణాధికారి టి.వి.వి.మోహనరావు, ఆలయ పాలక మండలి సభ్యులు నరహరశెట్టి కనకదుర్గాప్రసాద్, వీర వసంతరావు, శ్రీనివాసరావు, శంకరబాబు తదితరులు పాల్గొన్నారు.



రామలింగేశ్వర ఆలయంలో భక్తిపాటల సీడీని ఆవిష్కరిస్తున్న మునిసిపల్ చైర్మన్ బాబా ప్రసాద్

జిల్లా స్థాయి కరాటే పోటీల్లో సంఘిత్‌కు ద్వితీయ స్థానం

మచిలీపట్నం-టౌన్: బందరు పరాసుపేటలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆటల పోటీలలో స్థానిక భాస్కరపురం చైతన్య టెక్నో స్కూలు విద్యార్థి సంఘిత్ కరాటేలో ద్వితీయ స్థానంలో నిలిచి రజిత పతకం సాధించాడు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంఘిత్‌ను ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం మురళీకృష్ణ, ఆర్ఐ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

అవనిగడ్డ: సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) విధానం రద్దు చేయాలంటూ సెప్టెంబర్ 1న విజయవాడలో మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పలువురు ఉద్యోగులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మిలియన్ మార్చ్ వాల్‌పోస్టర్లను ఉపసభాపతి బుద్ధప్రసాద్ చేతులమీదుగా విడుదల చేశారు. సెప్టెంబర్ 1న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాల వరకు మిలియన్ మార్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు.

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై శ్రద్ధ తీసుకోండి

వెంకటాపురం (మోపిదేవి): ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహసీల్దారు విమలకుమారి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం వెంకటాపురంలో పాఠశాలలను ఆమె సందర్శించారు. విద్యాబోధన జరుగుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. హెచ్ఎంలు నాగేంద్రమ్మ, రజనికుమారి పాల్గొన్నారు.

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు					
		17) ఎ	27) ఎ	37) సి	47) డి
1) సి	9) బి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
2) బి	10) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
3) ఎ	11) సి	20) బి	30) ఎ	40) సి	50)డి
4) డి	12) ఎ	21) ఎ	31) ఎ	41) బి	51) సి
5) బి	13) సి	22) ఎ	32) సి	42) సి	52) సి
6) ఎ	14) బి	23) ఎ	33) డి	43) బి	53) సి
7) డి	15) డి	24) సి	34) బి	44) సి	54) బి
8) సి	16) డి	25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**‌ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

సత్యగణపతికి మకరతోరణం అలంకరణ

పెడన: స్థానిక కాపులవీధిలోని సత్యగణపతి ఆలయానికి గుడివాడ వెంకయ్య, సామ్రాజ్యం దంపతులు శుక్రవారం మకర తోరణం బహూకరించారు. ఈ తోరణాన్ని పీఏసీఎస్ అధ్యక్షుడు తోట మునిలి దంపతులు స్వామి వారికి అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కూనపరెడ్డి రంగయ్యనాయుడు, పైడమ్మతల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు తోట పైడేశ్వరరావు, హరిబాబు, మహశ్రీకుమార్, తదితరులు పాల్గొన్నారు.


మకర తోరణం అలంకరణలో విఘ్నేశ్వర స్వామి

భూ సమస్యల పరిష్కారానికే 'మీ ఇంటికి-మీ భూమి'

పెడన-రూరల్: 'మీ ఇంటికి-మీ భూమి' కార్యక్రమం ద్వారా రైతుల వద్దకు అధికారులు వచ్చి తమ భూమి హక్కుల సమాచారం తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని తహసీల్దార్ ఎవిరి సత్యనారాయణ అన్నారు. ఉరిమి, లంకలకలవ గుంట గ్రామాల్లో శుక్రవారం 'మీ ఇంటికి-మీ భూమి' కార్యక్రమం జరిగింది. రైతులు అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దొండపాటి గంగాదేవి, కట్టా అంజమ్మ, డిప్యూటీ తహసీల్దార్ కుమార్, ఆర్ఐ అనీల్‌కుమార్, కట్టా మంగయ్య, వెంకటేశ్వరరావు, పర్వీన్‌సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో...: 'మీ ఇంటికి-మీభూమి'లో భాగంగా శుక్రవారం సాతులూరు, చినతుమ్మిడి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించినట్లు తహసీల్దార్ శేఖరరావు పేర్కొన్నారు. సాతులూరులో 14 భూ సంబంధిత సమస్యలపై అర్జీలు రాగా, చినతుమ్మిడిలో మూడు భూసంబంధిత రికార్డుల లోపాలు సరిదిద్దేందుకు అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ పాలకవర్గం, తదితరులు పాల్గొన్నారు.



ఉరివిలో మీ ఇంటికి మీభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయణ

తప్పని సాగునీటి కష్టాలు


ఆయిల్ ఇంజన్ల ద్వారా పొలాలకు మళ్లిస్తున్న వర్షపు నీరు

పెడన-రూరల్: ఖరీఫ్ సాగు మొదలై నెల రోజులు కావస్తున్నా రైతులకు సాగునీటి కష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వం ముందస్తు సాగునీరు అందిస్తున్నామని తెలపడంతో రైతులు వ్యవసాయానికి సన్నద్ధమయ్యారు. జింజేరు, నందమూరు, మడక తదితర ప్రాంతాల్లో విత్తనాలు వెదజల్లి సాగు మొదలు పెట్టగా నీరు అందకపోవడంతో మళ్లీ విత్తనాలు చల్లి నష్టపోయామని తెలిపారు. చేవేండ్ర ప్రాంతంలో సాగునీరందక పంట కాలువల్లో చేరిన వర్షపు నీటినే ఇంజన్ల ద్వారా పంట పొలాలకు మళ్లించి వ్యవసాయ పనులు చేస్తున్నామన్నారు. చెన్నూరు నుంచి వైవాక వెళ్లే కాలువ రామరాజుపాలెం చానల్‌లో నీరు నిలిచిపోవడంతో ఆ ప్రాంతంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువలకు సమృద్ధిగా నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

ఆక్వా రైతులకు అవగాహన సదస్సు

బంటుమిల్లి: గుర్తింపు పొందిన హేచరీస్ నుంచి సీడ్ కొనుగోలు చేసినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చని మత్స్యశాఖాధికారిణి చక్రాణి పేర్కొన్నారు. మండలంలోని కొర్లపాడు, నారాయణపురం గ్రామాల్లో శుక్రవారం ఆక్వా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారులు మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే సీడ్ మంచిదై ఉండాలన్నారు. ఆక్వా రైతులు తమ పొలాలను జియోటాగింగ్ చేసుకోవాలని ఆన్‌లైన్‌లో రికార్డు చేయబడిన వారికి ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆక్వా రైతులు పలు సందేహాలను అడిగి నివారణ మార్గాలు తెలుసుకున్నారు. మత్స్యశాఖ అధికారులు శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న మత్స్యశాఖాధికారులు

ఘనంగా గ్రామ దేవత జాతర



మండల పరిధిలోని రామవరపుమోడి గ్రామంలో శుక్రవారం గ్రామ దేవత జాతర ఘనంగా జరిగింది. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు భక్తి శ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. - **బంటుమిల్లి**

'నిడ్' విద్యార్థులు కలంకారీ హౌస్ సందర్శన

పెడన: విజయవాడలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం పట్టణంలోని శ్రీనివాస కోరమండల్ కలంకారీ హౌస్‌ను సందర్శించారు. ఈ హౌస్‌లో కలంకారీ వస్త్రాల తయారీ విధానాన్ని వారు పరిశీలించారు. హౌస్ అధినేత పిచ్చుక వరుణ్‌కుమార్ కలంకారీ వస్త్రాల తయారీలోని వివిధ దశల గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. అనంతరం విద్యార్థులు కలంకారీ బ్లాక్‌లను తయారు చేయడంలో పేరొందిన కొండ్రు గంగాధర్‌కు చెందిన కలంకారీ బ్లాక్ మేకింగ్ యూనిట్‌ను సందర్శించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్నాబ్ సేనాపతి నేతృత్వంలో విద్యార్థులు ఈ క్షేత్ర పర్యటన జరిపారు.


కలంకారీ వస్త్రాల తయారీ విధానాన్ని పరిశీలిస్తున్న నిడ్ విద్యార్థులు

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

బంటుమిల్లి: వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందగోరు అభ్యర్థులకు శుక్రవారం ఎమ్డీవో కళావతి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ముంజులూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భాస్కరరావుపేట ఇండియన్ బ్యాంక్‌కు సంబంధించి పలు గ్రామాల రుణాలు పొందే అభ్యర్థులు దాదాపు 50 మంది పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

మనం-వనం

బంటుమిల్లి: మనం-వనం కార్యక్రమంలో భాగంగా బంటుమిల్లిలో శుక్రవారం దాదాపు వంద మొక్కలు నాటారు. పంచాయతీ ప్రత్యేక సలహాదారుడు యిల్లూరి లీలా కృష్ణ ఆధ్వర్యంలో బంటుమిల్లి కోర్టు ఏరియాలో మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల వినియోగంపై అవగాహన ర్యాలీ

నేరపరిశోధనలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పెడన ఎస్సై గణేష్‌కుమార్ అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాపారులతో సీసీ కెమెరాల వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో గణేష్‌కుమార్ మాట్లాడుతూ, ప్రతి వ్యాపారి తన షాపులో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ర్యాలీలో వర్తక వాణిజ్య ప్రతినిధులు భవిరిశెట్టి రామలింగయ్య, సోము గాయత్రీకుమార్, బొలిశెట్టి బాలరాజు, కేతేపల్లి వెంకటరమణ, జూపూడి నాని, భవిరిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు. - **పెడన**



బీసీలకు రుణ సదుపాయం కల్పించాలి

ముదినేపల్లి: జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ ద్వారా బీసీలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఏపీలో పెద్ద సంఖ్యలో వర్తింప చేయాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు బొల్లా వెంకన్న, ఎల్.ఎల్. నాయుడు, పి. చంద్రమౌళి, సుబ్రహ్మణ్యం కోరారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం వారు మంత్రి అచ్చెన్నాయుడును కలిసి ఈ మేరకు మెమోరాండం అందజేశారు. బీసీ వర్గాలకు చెందిన వ్యవసాయ, చేతి వృత్తులు, చిన్న వ్యాపారాలు, చిన్న తరహా పరిశ్రమలు నిర్వహించుకునే వారికి జాతీయ బీసీ అభివృద్ధి సంస్థ నుంచి రుణ సదుపాయాలను కల్పించాలని కోరుతూ తక్కువ వడ్డీకి రూ.10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు రుణాలు ఇచ్చే సదుపాయాన్ని బీసీలకు కల్పించాలని కోరారు.


మంత్రి అచ్చెన్నాయుడుతో చర్చిస్తున్న బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు

ఉపరాష్ట్రపతి పదవితో తెలుగు ప్రజలకు ఎనలేని కీర్తి

కైకలూరు: ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ప్రమాణస్వీకారం చేయడం పట్ల స్థానిక బీజేపీ నాయకులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో బాణాసంచా కాలుస్తూ పార్టీ మండల అధ్యక్షుడు అడవి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఆంధ్రప్రాంతంలో పుట్టి దేశంలోనే అత్యున్నతమైన పదవిని అలంకరించి తెలుగుప్రజలకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారని కొనియాడారు. రాష్ట్రాభివృద్ధికి ఆయన చేసిన సేవలు మహోన్నతమైనవని, ఉపరాష్ట్రపతిగా రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. తెలుగురాష్ట్రాల్లో ఎవరికి దక్కని గౌరవం, ఉపరాష్ట్రపతి పదవి ద్వారా వెంకయ్యకు దక్కిందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేంపాటి విష్ణురావు, బందా సత్యనారాయణప్రసాద్, మద్దూరి ప్రసాద్, ముత్తంశెట్టి శర్మ, నేరెళ్ళ చిన్నికృష్ణ, వెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త ఆరేపల్లి నారాయణదాసు తదితరులు పాల్గొన్నారు.


వెంకయ్యనాయుడు ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

వైభవంగా గణపతి హోమం

గుడివాడ టౌన్: స్థానిక మెయిన్‌రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో సంకష్ట హార చతుర్ది సందర్భంగా శుక్రవారం లక్ష్మీ గణపతి హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. 15 మంది దంపతులు హోమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఎస్.కె. కిషోర్, ధర్మకర్తలు పాల్గొన్నారు.



నాగవరప్పాడు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

సీసీ రోడ్డు శంకుస్థాపనలో మున్సిపల్ చైర్మన్ యలవర్తి



నాగవరప్పాడులో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న యలవర్తి, రావి

గుడివాడ టౌన్: పేద, బడుగు, బలహీన వర్గాలు నివసించే నాగవరప్పాడు అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించామని మూడేళ్ళకాలంలో రూ. 2.50 కోట్లతో సీసీ డ్రెయిన్‌లు, రోడ్లు తదితర మౌలిక వసతులు కల్పించామని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక 1వ వార్డు నాగవరప్పాడులోని ఓల్డేజ్‌హోం వెనుక రూ. 9.99 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులో కలిసి యలవర్తి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రావి, యలవర్తిలు మాట్లాడుతూ మూడేళ్ళలో మూడొంతుల పనులు పూర్తిచేశామని, రెండేళ్లలో పూర్తిగా అభివృద్ధి పనులు చేస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి ఏ మాత్రం జరగలేదని వైసిపి నేత జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రజలను రెచ్చగొడుతున్నారని 13 ఏళ్ళుగా గుడివాడ అభివృద్ధి గురించి పట్టించుకోని ఎమ్మెల్యేని ఏమనాలని ప్రశ్నించారు. 1వ వార్డు కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు మాట్లాడుతూ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఎలివేటర్ రిజర్వాయర్ నిర్మాణం పనులు ప్రారంభించడంతో ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు సమస్య తీరుతుందన్నారు. రావి, యలవర్తిల నేతృత్వంలో నాగవరప్పాడులో రూ. 2.5 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, మేజర్ డ్రెయిన్ కూడా నిర్మాణం చేసి మురుగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పులవర్తి కొర్నేలియస్, కౌన్సిలర్లు పొట్లూరి వెంకట కృష్ణారావు, శొంఠి రామకృష్ణ, మెరుగుమాల మేరిసంతోషం, టీడీపీ నేతలు తంగిరాల మోహన్‌దాస్, వెంపల అప్పారావు, చింతల ప్రసాద్, అంగడాల సతీష్, వడ్డాది నాగరాజు, మెరుగుమాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనానికి మొక్కలు నాటాలి



బిళ్ళపాడు పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటుతున్న గుత్తా చంటి, ఎంపీపీ కనకదుర్గ

గుడివాడ రూరల్: ప్రతి గ్రామం పచ్చగా ఉండడానికి మొక్కలు నాటాలని ఎంపీపీ బోయిన కనకదుర్గ అన్నారు. బిళ్ళపాడు పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి డ్వాక్రా గ్రూపు సభ్యులకు మొక్కలు పంపిణీ చేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో రెండువైపులా మొక్కలను నాటి ఆ మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత గ్రూపు సభ్యులలోని కొంతమందికి అప్పచెబుతామన్నారు. ప్రతిరోజు మొక్కలకు వెలుగు ప్రాజెక్ట్ ద్వారా కొంత మొత్తం నగదు గ్రూపు సభ్యులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె. జ్యోతి, కో ఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్, టీడీపీ నాయకుడు అవ్వారు రాంపండు, వైసీపీ నాయకులు బోయిన శేఖర్, బిళ్లపాడు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో మీ ఇంటికి-మీ భూమి

గుడివాడ రూరల్: ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం ప్రవేశపెట్టిందని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. శుక్రవారం బేతవోలు, నాగవరప్పాడులలో మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు తమ రెవెన్యూ శాఖ అందుబాటులో ఉందని, కౌలు రైతుల గుర్తింపు కార్డులు త్వరగా అందజేస్తామని పేర్కొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు

గుడివాడ టౌన్: పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు డొక్కు రాంబాబు చెప్పారు. స్థానిక కృష్ణ మందిరంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వేడుకల్లో భాగంగా శ్రీకృష్ణునికి పూజలు, అనంతరం బైక్‌ర్యాలీ నిర్వహిస్తామన్నారు. మాజీ మంత్రులు కఠారి ఈశ్వరకుమార్, కొలుసు పార్థసారథి, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో యాదవ సంఘ నేతలు గొర్ల శ్రీను, కిలారపు రంగ ప్రసాద్, నెరుసు వేణు, చెన్ను రవీంద్ర, మల్లెపూడి శ్రీనివాస్‌చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లి, తమిరిశ గ్రామాల్లో...



తమిరిశలో పాస్‌పుస్తకాలను అందజేస్తున్న సర్పంచ్ తోట, తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్

నందివాడ: రెవెన్యూ సేవలు ప్రజలకు అత్యంత సులువుగా అందించేందుకు మీ ఇంటికి మీ భూమికి ఉపయోగపడుతుందని తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలంలోని గండేపూడి, తమిరిశ గ్రామాల్లో మీ ఇంటికి మీ భూమి గ్రామ సదస్సులు శుక్రవారం జరిగాయి. గ్రామాల్లో 37 అర్జీలు వచ్చాయి. పదిమంది రైతులకు పాస్‌పుస్తకాలను తహసీల్దార్, సర్పంచ్ అందజేశారు. డీటీ కిషోర్, ఆర్ఐ ప్రసాద్, ఈవోపీఆర్డీ నాగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మన సంస్కృతి గొప్పది



దేశ నాయకుల వేషధారణలతో రవీంద్రభారతి చిన్నారులు

గుడివాడ (రాజేంద్రనగర్): మన సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని రవీంద్రభారతి స్కూల్ ప్రిన్సిపాల్ జి. చిత్ర అన్నారు. స్థానిక రవీంద్ర భారతి పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో దేశనాయకుల విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో కనిపించారు. డీన్ సుమాకిరణ్, ఏజీఎం శ్రీకాంత్,ఐఐటి ఇన్‌చార్జి రాము పాల్గొన్నారు.

వండర్ కిడ్స్ పాఠశాలలో...



విచిత్ర వేషధారణలో వండర్ కిడ్స్ చిన్నారులు

భారతీయ పండుగల ప్రాధాన్యతను భావి తరాలకు తెలపాల్సిన బాధ్యత అందరిపై ఉందని వండర్‌కిడ్స్ ఎండి విష్ణు చైతన్య అన్నారు. స్థానిక వండర్‌కిడ్స్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి, స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికలు, విచిత్ర వేషధారణలో అందరిని అలరించారు. ప్రిన్సిపాల్ వి. కృష్ణకుమారి, పి. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయంలో వరలక్ష్మి వ్రతాలు

గుడవల్లేరు: వేమవరం శ్రీ కొండాలమ్మ తల్లి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జోరు వర్షంలో కూడా పెద్ద సంఖ్యలో మహిళలు వరలక్ష్మి వ్రతాలలో పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వాహకులు పసుపు, కుంకుమ, అమ్మవారి చిత్రపటాలు బహూకరించారు.

ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధాన అర్చకులు శివశరత్‌శర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి జి. లీలాకుమార్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న బాబా ప్రసాద్

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణంలో రోడ్లు, డ్రెయిన్లు, తాగు నీటి కుళాయిలు వంటి మౌలిక వసతులు అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 36వ వార్డులోని రజకుల వీధిలో రోడ్డు నిర్మాణానికి గురువారం చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ హయాంలో ప్రధాన రహదారులను సీసీ రోడ్లుగా మారుస్తున్నామన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54					కంద	28
వంకాయ	14					బీట్‌రూట్	30
బీర	18					కీరదోస	28
బెండ	18	క్యారెట్	58	దోస	14	బీన్స్	56
దొండ	20	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	32	కాప్సికం	48
కాకర	20	ఉల్లిపాయలు	13	చేమదుంప	24		
మిర్చి	26	గోరుచిక్కుడు	26				

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

టీకాలతో వ్యాధులు దూరం

గుడివాడ రూరల్: ప్రభుత్వం చిన్నారులకు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా వ్యాక్సిన్‌లు వేయడం చాలా శుభపరిణామమని తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ అన్నారు. శనివారం బిళ్లపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు రుబెల్లా టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి రుబెల్లా టీకాలు వేయించాలని తల్లిదండ్రులను కోరుతున్నామన్నారు. ఎంపీపీ బోయిన కనకదుర్గ మాట్లాడుతూ ఒకే టీకాకు రెండు వ్యాధులను నిరోధించవచ్చన్నారు. ప్రతి పిల్లవాడికి టీకాలు వేయడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని చెప్పారు. ఎంపీడీవో కె జ్యోతి, కో ఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



బిళ్ళపాడు ఉన్నత పాఠశాలలో టీకాలు వేస్తున్న ఎంపీపీ బి, కనకదుర్గ, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ



వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గుడివాడ (రాజేంద్రనగర్): ప్రాణాంతకమైన వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వైద్యుల సూచనల మేరకు సకాలంలో చిన్నారులకు వ్యాక్సినేషన్ వేయించాలని మున్సిపల్ ప్రతిపక్ష నేత చోరగుడి రవికాంత్ అన్నారు. స్థానిక ఎస్‌పిఎస్ పాఠశాలలో శుక్రవారం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం షేక్ జానిసాహెబ్, ప్రజారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం

మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు

గుడివాడ టౌన్: పట్టణంలోని రాజేంద్రనగర్‌లో ఉన్న కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) పార్కు, రామబ్రహ్మం పార్కు, పలు చిన్న పార్కులను అభివృద్ధి చేసి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. అమృత నిధులు రూ. 50 లక్షలతో చేస్తున్న కొడాలి నాని పార్కు అభివృద్ధి పనులకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రావి, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 13 ఏళ్ళుగా పార్కులు సుందరీకరణను ఎవరూ పట్టించుకోలేదన్నారు. అమృత నిధులతో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. చిన్న పార్కులకు కూడా నిధులు కేటాయించి అందంగా తయారు చేస్తామన్నారు. రాజేంద్రనగర్‌లోని పార్కులో స్విమ్మింగ్‌పూల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

రెండవ వార్డు కౌన్సిలర్ పొట్లూరి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ రాజేంద్రనగర్ పార్కును అభివృద్ధి చేయకుండా కావాలని నాశనం చేశారన్నారు. పార్కు చెత్తాచెదారం, పిచ్చిచెట్లు, మొక్కలతో నిండి ఉందని, పిల్లలు ఆడుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయిందన్నారు. అమృత స్కీంలో కేటాయించిన నిధులతో పార్కును మెరకచేసి శోభాయమానంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, అంగడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

1,743 క్వింటాళ్ల బియ్యం పంపిణీ

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు తహసీల్దార్ కార్యాలయంలో ఆహార సలహా సంఘ సమావేశం నిర్వహించారు. ఆగస్టులో ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 1743.10 క్వింటాళ్ల బియ్యాన్ని తెల్లకార్డు దారులకు పంపిణీ చేసినట్టు, అంత్యోదయ పథకం క్రింద 435.75 క్వింటాళ్ళ బియ్యం, అన్నపూర్ణ పథకం కింద 70 క్వింటాళ్ళ బియ్యం, పంచదార 1245 కిలోలు సరఫరా చేసినట్లు తహసీల్దార్ స్వర్ణమేరి ఈ సందర్భంగా ఆహార సలహా సంఘానికి వివరించారు. 65 అంగన్‌వాడీ పాఠశాలలకు 75.68 క్వింటాళ్ళ బియ్యం, 13.99 క్వింటాళ్ళ కందిపప్పు, 846 లీటర్ల పామాయిల్, 126 కిలోల ఉప్పు, సరఫరా చేశామని వివరించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా 69 పాఠశాలలకు 73.25 క్వింటాళ్ళ బియ్యం పంపిణీ చేశామన్నారు. మండలంలో 14,694 తెల్లకార్డులు, ఏఎవై 1245 కార్డులు, అన్నపూర్ణ పథకం ద్వారా ఏడు కార్డులు మొత్తం 15,946 కార్డులు అమలులో ఉన్నాయని చెప్పారు.

మండలంలో నాగవరం 34వ నెంబరు షాపు, సింగలూరు 37వ నెంబరు షాపు చౌకధర దుకాణాలు ఖాళీగా ఉన్నాయన్నారు. 10 మంది మహిళలు మండలంలో చౌకధర దుకాణాలు నడుపుతున్నారన్నారు. చౌకధర దుకాణాలు కేటాయించడంలో రిజర్వేషన్ అమలులో ఉందన్నారు. ఆహార సలహా కమిటీలో సభ్యులైన కొసరాజు వెంకటాద్రి చౌదరి, తెల్లకార్డులదారుల్లో బయోమెట్రిక్ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యాయా లేదా అని అడిగారు. మరో సభ్యుడు పెయ్యల సురేష్ మాట్లాడుతూ బ్లాక్‌మార్కెట్‌పై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.

ఎంపీపీ కొసరాజు విజయభారతి మాట్లాడుతూ గ్రామంలో తినుబండారాల దుకాణాలపై పర్యవేక్షణ చేయాలని, నాణ్యమైన సరుకులు అమ్మనివారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎ.వి. రమణ, తహసీల్దార్ స్వర్ణమేరి, ఆహార సలహాదారు పి. నరసింహారావు, రవీంద్రబాబు తది తరులు పాల్గొన్నారు.

ఓఎన్‌జీసీ వితరణ ప్రశంసనీయం



ఓఎన్‌జిసి వారు ఇచ్చిన ఫర్నీచర్ తాలూక వివరాలు చూపుతున్న సర్పంచ్, ఉపాధ్యాయులు

నందివాడ: గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు ఓఎన్‌జీసీ వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పుట్టగుంట సర్పంచ్ అబ్బూరి భాస్కరరావు అన్నారు. స్థానిక జడ్పీ పాఠశాలకు ఓఎన్‌జిసి వారు ఇచ్చిన రూ.1.80 లక్షల ఫర్నిచర్ తాలూక వివరాలను సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు నళినికుమారి విలేకరులకు తెలిపారు. ఈ నిధులతో పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్ సమకూరిందని సర్పంచ్ తె లిపారు. కార్యక్రమంలో మారుతీకుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆహార సలహా సంఘం సమావేశం

గుడివాడ రూరల్: మండలంలోని ఆహార భద్రత సలహా సంఘం సక్రమంగా పనిచేస్తోందని డిప్యూటీ తహసీల్దార్ టి. మధన్‌మెహన్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ అధ్యక్షతన ఆహార భద్రత సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సలహాలు, సూచనలు తీసుకొని కమిటీ తరపున తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మట్టా విక్టర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పార్వతీదేవికి పంచామృతాభిషేకాలు

గుడివాడ టౌన్: స్థానిక గౌరీ శంకరస్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా పార్వతి అమ్మవారికి శుక్రవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ తనిఖీ అధికారి సురేష్‌బాబు, ఈవో యార్లగడ్డ వాసు, ఆలయ చైర్మన్ చింతపల్లి విజయప్రసాద్, ధర్మకర్తలు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

నందివాడ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కుదరవల్లి సర్పంచ్ మసిముక్కు దుర్గ అన్నారు. గ్రామంలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలతో కలిసి శుక్రవారం ఆమె మొక్కలు నాటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని హరితాంధ్ర ప్రదేశ్‌గా మార్చేందుకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ముఖ్యంగా డ్వాక్రా మహిళలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలన్నారు. మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మసిముక్కు వేణుగోపాల్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యతలు తీసుకుంటే మొక్కలు బతుకుతాయన్నారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



కుదరవల్లిలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ దుర్గ, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వేణు, డ్వాక్రా మహిళలు

అవయవ దానంతో మరొకరికి ప్రాణదానం

గుడివాడ (రాజేంద్రనగర్): అవయవ దానం చేసేవారు మరొకరికి బతుకునిస్తూ చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని డాక్టర్ వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. స్థానిక కెటిఆర్ మహిళా కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో అవయవ దానం అనే అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవయవ దానం ప్రాధాన్యత తెలిపే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ మరణం తరువాత ప్రతి వ్యక్తి అవయవాలతో మరో 8 మందికి జీవం పోయవచ్చన్నారు. మనదేశంలో ఏటా లక్షలాది మంది కాలేయం మార్పిడి చికిత్సలు అవసరమవుతున్నాయని, కాని దాతలు మాత్ర వెయ్యి మందికి మించడంలేదన్నారు. కాబట్టి బ్రతికున్న వారు లివర్, కిడ్నీలను దానంచేయవచ్చని, చనిపోయిన వారి నుండి కార్నియాలాంటివి దానం చేయవచ్చని, బ్రెయిన్ డెడ్ అయితే గుండె, శరీరంలోని పలు భాగాలను దానం చేసే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని ఆయన కోరారు.

సంఘ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పి. రాజశేఖర్, కార్యదర్శి బి. శంకరరావు, సహ గవర్నర్ పొన్నూరు రామకృష్ణ, సంఘనాయకులు బాబు శ్రీకర్, ఎన్.వి. రామకృష్ణారావు, కేటీఆర్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కె.బి. సుజాత పాల్గొన్నారు.

రాజ్యలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు

గుడివాడ టౌన్: స్థానిక జగన్నాథపురంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా భక్తులు సమర్పించిన గాజులతో అలంకరించారు. భక్తులకు అమ్మవారు గాజుల అలంకరణతో దర్శనమిచ్చారు. సామూహిక కుంకుమ అర్చన నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ తనిఖీ ఇన్‌స్పెక్టర్ కె. సురేష్‌బాబు, ఆలయ చైర్మన్ కామినేని బాబు రాజేంద్రప్రసాద్, ఈవో యార్లగడ్డ వాసు, ధర్మకర్తలు ప్రకాశరావు, అర్చకులు వేదంతం అప్పలాచారి, యార్లగడ్డ వెంకటేశ్వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి

2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె

3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి

4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం

5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్

6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్

7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206

8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14

9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14

10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18

11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26

12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30

13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం

14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక

15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం

16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్

17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్

18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్థిష్కం డి) మస్థిష్కం

19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్థిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్

19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్

21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం

23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ

24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి

25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి

26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ

27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్

28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్

29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి

30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు

31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు

32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి

33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్

34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్

35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి

36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ

37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్

38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్

39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్థిష్కం
బి) అనుమస్థిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ

41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10

42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు

43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం

44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13


45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

46. కింది ఏ జంతువులో రధనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు

47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం

48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం

49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం

51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104

52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు

53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18

54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ

55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

		17) ఎ	27) ఎ	37) సి	47) డి
1) సి	9) బి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
2) బి	10) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
3) ఎ	11) సి	20) బి	30) ఎ	40) సి	50)డి
4) డి	12) ఎ	21) ఎ	31) ఎ	41) బి	51) సి
5) బి	13) సి	22) ఎ	32) సి	42) సి	52) సి
6) ఎ	14) బి	23) ఎ	33) డి	43) బి	53) సి
7) డి	15) డి	24) సి	34) బి	44) సి	54) బి
8) సి	16) డి	25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్:
http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

సినిమాలు

కైకలూరు

వెంకటరమణ : లై

విజయలక్ష్మి : జయ జానకీ నాయక

మాగంటి : నేనే రాజు నేనే మంత్రి

ముదినేపల్లి

పూర్ణిమ : జయ జానకీ నాయక

వర్షాలకు ఊపిరి పోసుకుంటున్న పంట పొలాలు



పచ్చబడుతున్న వరి పైరు

కలిదిండి: మండలంలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వెడజల్లిన వరి పొలాలు ఊపిరి పోసుకుంటున్నాయి. మండలంలో 5 వేల ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారు. జూన్‌లో పట్టిసీమ నీరు కాలువలకు విడుదల చేయడంతో రైతులు వెడజల్లే పద్ధతిలో వరిసాగు చేపట్టారు. తరువాత వర్షాలు ముఖం చాటేయడంతో పంట పొలాలు ఎండిపోతున్న తరుణంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వరిపైరుకు కొత్త జీవంపోశాయి. దీంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎండిపోతున్న వరిపైరు క్రమంగా పచ్చబడుతోంది. ఈ ఏడాది మండలంలో చేపలు, రొయ్యల చెరువులు విస్తరించడంతో వరిపైరు తక్కువ విస్తీర్ణంలో వేశారు. ఈ సమయంలో వానలు పడడంతో వెడజల్లిన వరిపొలాలతోపాటు నారుమళ్లకు కూడా ఉపకరించింది. కాలువలకు సాగునీరు సక్రమంగా అందకపోవడంతో ఆయకట్టు శివారు భూములకు సాగు ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో వర్షాలు రైతులను ఆదుకున్నాయి. కొచ్చర్ల, ఆవకూరు, కోరుకొల్లు, సానారుద్రం, గోపాలపురం, ఎస్‌ఆర్‌కె అగ్రహారం, పడమటిపాలెం, వెంకటాపురం, కాళ్ళపాలెం, కలిదిండి, గురవాయిపాలెం గ్రామాల్లో వెడజల్లే పద్ధతిలో వరిసాగు చేస్తున్నారు. ఈ ఏడాది వాతావరణం అనుకూలంగా ఉండడంతోపాటు అటు పట్టిసీమ నీరు, ఇటు వర్షాలు కురవడంతో సకాలంలో సార్వా పంట అధిక దిగుబడులతో చేతికి వస్తుందని రైతులు ఉవ్విళ్ళూరుతున్నారు.

సమస్యలు పరిష్కరిస్తా

ముదినేపల్లి: మండలంలో ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని ఎంఈవో బి. శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండలం నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఎస్ఆర్‌లు, ఎల్‌పీసీ, వేసవిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్‌లు, సీపీఎల్ ఆర్డర్ కాపీలను ఆయన స్థానిక ఎంఆర్‌సీ భవనంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ , సమస్యలను పెండింగ్‌లో ఉంచే ప్రసక్తే లేదని, ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరించేందుకే తాను కృషిచేస్తానని పేర్కొన్నారు. బడి పిలుస్తోంది కార్యక్రమంలో బాగంగా ఆదివారం వరకు పనిచేసిన వారికి సీపీఎల్ మంజూరు చేస్తామని, పీఎఫ్ ట్రాన్స్‌ఫర్‌కు సంబంధించి దరఖాస్తులను అందించామని తెలిపారు.

బీసీలకు రుణ సదుపాయం కల్పించండి

ముదినేపల్లి: జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా బీసీలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఏపీలో పెద్ద సంఖ్యలో వర్తింపచేయాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు బొల్లా వెంకన్న, ఎల్ఎల్ నాయుడు, పి.చంద్రమౌళి, సుబ్రహ్మణ్యం కోరారు. శుక్రవారం వారు వెలగపూడి సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడును కలిసి ఈ మేరకు మెమోరాండం అందజేశారు. బీసీ వర్గాలకు చెందిన వ్యవసాయ, చేతి వృత్తులు, చిన్న వ్యాపారాలు, చిన్న తరహా పరిశ్రమలు నిర్వహించుకునే వారికి జాతీయ బీసీ అభివృద్ధి సంస్థ నుంచి రుణ సదుపాయాలను కల్పించాలన్నారు. తక్కువ వడ్డీకి రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు రుణాలు ఇచ్చే సదుపాయాన్ని కల్పించాలని కోరారు.



మంత్రి అచ్చెన్నాయుడుతో చర్చిస్తున్న బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు

మొక్కలను సంరక్షించాలి





కైకలూరు మార్కెట్ యార్డులో మొక్కను నాటుతున్న చైర్మన్ సామర్ల శివకృష్ణ . కొవ్వాడలంకలో ఎంపీటీసీ సభ్యురాలు అజయ్‌కుమారి

కైకలూరు: మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ అన్నారు. వనం - మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కైకలూరు వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటి పర్యావరణ సమతుల్యత కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. మార్కెట్‌యార్డులో పచ్చదనం, పరిశుభ్రతకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం అధికారులు, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. మార్కెట్ యార్డు చెక్‌లను సక్రమంగా వసూళ్ల చేయాలని, తాను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తానని, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వాహనాన్ని పరిశీలించాలని, విధుల్లో మద్యం తాగితే సహించేది లేదంటూ చెక్‌పోస్టు సిబ్బందికి సూచించారు. మార్కెట్‌యార్డులో వచ్చే పశువు, గొర్రెల సంఖ్య ఖచ్చితంగా ఉండాలని, ప్రతి జీవానికి రశీదు ఇవ్వాలన్నారు. యార్డు ఆదాయాన్ని పెంచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ఎలాంటి అవినీతికి పాల్పడినా చర్యలు తప్పవని అన్నారు. యార్డు సెక్రటరీ దాసు మాట్లాడుతూ, గత సంవత్సరంలో నిర్దేశించిన 90 శాతం పన్ను లు వసూళ్లు చేశామని, ఈ ఏడాది నూరు శాతం వసూళ్లు చేసేలా సిబ్బంది పనిచేయాలన్నారు. యార్డు అధికారి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

కొవ్వాడలంకలో..

మండవల్లి: మండలంలోని కొవ్వాడలంకలో ఎంపీటీసీ సభ్యురాలు మంటసాల అజయ్‌కుమారి, సర్పంచ్ రామోహనరావు శుక్రవారం మొక్కలను నాటారు. యువత స్ఫూర్తిగా తీసుకుని మొక్కలను నాటితే భావి తరాలకు ఉపయుక్తంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.



అర్జీలను పరిశీలిస్తున్న తహసీల్దార్ మధుసూదనరావు

అర్జీలను తక్షణమే పరిష్కరిస్తాం

మండవల్లి: మండలంలో మూడుతాళ్ళపాడు, పులపర్రు గ్రామాల్లో శుక్రవారం జరిగిన మీ ఇంటికి మీ భూమి గ్రామసభల్లో తహసిల్దార్ మధుసూదనరావు.. భూమి హక్కు, పట్టాదారు పాసుపుస్తకాలు, భూ సంబంధిత అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అర్జీలను తక్షణమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆర్ఐ చేబోయిన ఆంజనేయులు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకుడు జయరాజు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి పదవితో తెలుగు ప్రజలకు ఎనలేని కీర్తి

కైకలూరు: ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ప్రమాణస్వీకారం చేయడం పట్ల స్థానిక బీజేపీ నాయకులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో బాణాసంచా కాలుస్తూ పార్టీ మండల అధ్యక్షుడు అడవి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఆంధ్రరాష్ట్రంలో పుట్టి



వెంకయ్యనాయుడు ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

దేశంలోనే అత్యున్నతమైన పదవిని అలంకరించి తెలుగుప్రజలకు ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చారని కొనియాడారు. రాష్ట్రాభివృద్ధికి ఆయన చేసిన సేవలు మహోన్నతమైనవని, ఉపరాష్ట్రపతిగా రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. తెలుగురాష్ట్రాల్లో ఎవరికి దక్కని గౌరవం, ఉపరాష్ట్రపతి పదవి ద్వారా వెంకయ్యకు దక్కిందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేంపాటి విష్ణురావు, బందా సత్యనారాయణప్రసాద్, మద్దూరి ప్రసాద్, ముత్తంశెట్టి శర్మ, నేరెళ్ళ చిన్నికృష్ణ, వెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త ఆరేపల్లి నారాయణదాసు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన కలిగి ఉండాలి

కైకలూరు: వ్యాధులు పిల్లల దరిచేరకుండా ప్రభుత్వం అందజేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్‌ల పట్ల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక హోలీక్రాస్ స్కూల్‌లో కొల్లేటికోట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో



హోలీక్రాస్ స్కూల్‌లో టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

ఎంఆర్ వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ, ఒకే టీకాతో రెండు వ్యాధులు దరిచేరవని, రూబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్ ఎంతో ఖరీదయిందని, ప్రభుత్వం ప్రతి పేదవాడికి అందాలన్న లక్ష్యంతో ఉచితంగా ఈ వ్యాక్సిన్‌ను అందచేస్తున్నట్టు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ టీకాలు వేస్తే వేలాది రూపాయిలు వసూళ్ళు చేస్తారని, పిల్లల తల్లిదండ్రులు అవగాహనతో వ్యాక్సిన్ వేయించాలన్నారు. వైద్యాధికారిణి సుజిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

16, 17, 18 తేదీల్లో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

కలిదిండి: బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పోరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 16, 17, 18 తేదీల్లో తన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాయిబాబు తెలిపారు. 16న కలిదిండి, 17, 18 తేదీల్లో కోరుకొల్లు, తాడినాడ బ్యాంక్ పరిధిలోని లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి

కైకలూరు: ఆక్వా ఉత్పత్తులను పెంచేందుకు సబ్సిడీపై ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులను సాధించాలని జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం పెంచికలమర్రులో సాధన రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, ఆత్మా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆక్వా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ మాట్లాడుతూ, రొయ్యల పరిశ్రమను మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో ఏరియేటర్లను అందజేస్తుందని అన్నారు.

మత్స్యశాఖ అభివృద్ధి అధికారి గణపతి మాట్లాడుతూ, వాతావరణంలో మార్పులు సంభవించినప్పుడు రొయ్యల సాగులో రైతులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మత్స్యశాఖ అధికారుల సూచనలు, సలహాలను పాటించి అధిక దిగుబడులను సాధించాలన్నారు.

ఎల్‌బీఎస్ వర్ధన్, సర్పంచ్ జయమంగళ సుబ్బరాజు, సాధన సంస్థ డైరెక్టర్ పి. ఏసుపాదం, రైతులు పాల్గొన్నారు.

పశుగ్రాస క్షేత్రాల రైతులకు చెక్కుల పంపిణీ

పెదపారుపూడి : పశుగ్రాస క్షేత్రాలతో రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకోవచ్చని ఎంపీపీ కాజ విజయలక్ష్మి అన్నారు. పెదపారుపూడిలో వెలుగు కార్యాలయంలో పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన రైతులకు ప్రభుత్వం కౌలు నిమిత్తం ఇచ్చిన నగదును ఎంపీపీ విజయలక్ష్మి రైతులకు శుక్రవారం అందజేశారు.

ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటుచేసి రైతులు ఆర్థికంగా మెరుగు పడేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కృపావేణి, వెంట్రప్రగడ వెటర్నరీ డాక్టర్ క్రాంతికిరణ్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో విక్టర్

పారిశుధ్య మెరుగుకు చర్యలు తీసుకోవాలి

పెదపారుపూడి : గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో విక్టర్ అన్నారు. మండలంలోని వానపాముల గ్రామంలో పారిశుధ్య పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో డ్రైనేజీల్లో మురుగు నిల్వ లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్యాంక్‌లను వారానికి ఒక రోజు శుభ్రపరచాలన్నారు. డ్రైనేజీల వెంబడి ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో విద్యుత్ స్తంభం ప్రమాదభరితంగా ఉందని, అడుగు భాగం పూర్తిగా గాడిపడిపోయి పడిపోవడానికి సిద్ధంగా ఉందన్నారు. అధికారులు వెంటనే ఆ స్తంభం తొలగించి వేరొక స్తంభం వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలిసి డేవిడ్‌రాజు, కార్యదర్శి ఎలీషారావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాసరెడ్డిని సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాసేవే పరమావధిగా భావించాలి

కూచిపూడి : అధికారులు, ఉద్యోగులు ప్రజాసేవే పరమావధిగా భావించిన నాడు ప్రజల మన్ననలు అందుకుంటారని పలువురు వక్తలు పేర్కొన్నారు. మొవ్వ మండల ఈవోఆర్డీగా విధులు నిర్వహిస్తూ గుంటూరు జిల్లా మాచర్ల ఎమ్పీడీవోగా పదోన్నతి పొందిన శ్రీనివాసరెడ్డిని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి ఈవోఆర్డీగా కొద్దికాలమే పనిచేసినప్పటికీ అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేసి ప్రజల మన్ననలు అందుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలారపు మంగమ్మ, ఎమ్పీడీవో వి.ఆనంద రావు, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు ఏనుగు మోహనరావు, మురారి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు

బందరురోడ్‌లోని పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్లను ఇచ్చారు. పాఠశాలలోని 380 మంది విద్యార్థులకు వ్యాక్సిన్లు ఇచ్చిన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు ఆర్.నాగజ్యోత్స్న, హెల్త్ విజిటర్ రాజారాజేశ్వరిదేవి, ఎఎన్ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. విద్యా సంస్థల్లోని విద్యార్థులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్లు ఇవ్వడం పూర్తయిందన్నారు. ఈ నెల 17, 18ల్లో అంగన్‌వాడీ కేంద్రాలు సందర్శించి బాలలకు వ్యాక్సిన్లు ఇస్తామన్నారు. - పామర్రు

పంచాయతీ భవనానికి నిధులు కేటాయించండి

● పాలకవర్గ సభ్యులతో సమావేశమైన ఎమ్మెల్యే కల్పన

పామర్రు : పంచాయతీ భవన నిర్మాణానికి అధిక నిధులు కేటాయించాలని పామర్రు పంచాయతీ సర్పంచ్ డి.రోహిణి, పాలకవర్గం కోరారు. పాలకవర్గ సభ్యులందరూ, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పనను శుక్రవారం ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. పామర్రు పంచాయతీ భవనం శిథిలమైందని, ఇది ప్రమాదకరంగా ఉందని వెంటనే ఖాళీ చేయాలని ఇంజనీరింగ్ అధికార్లు ఆదేశించారన్నారు. సుమారు 20 వేల జనాభా, 9 శివారు ప్రాంతాలు, నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో రూ. 15 లక్షలతో నిర్మించే నూతన భవనం ప్రజల అవసరాలకు ఏమాత్రం సరిపోదన్నారు. నూతన భవనానికి ఉపాధి నిధులు రూ. 13.5 లక్షలు, పంచాయతీ నిధులు రూ. 1.5 లక్షలు కేటాయించే అవకాశం ఉంద న్నారు. ఈ నిధులతో నిర్మించే భవనం 20 మంది పాలకవర్గ సభ్యులు సమావేశాలు నిర్వహించేందుకు, సిబ్బంది విధులకు సరిపోదన్నారు. పామర్రు నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా శ్రమిస్తున్న ఎమ్మెల్యే స్ఫూర్తితో తాము నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తున్నామని, అధిక నిధులు కేటాయించి తమకు సహకరించాలని కోరారు.

రూ. కోటి కేటాయించండి

పామర్రు మేజర్ పంచాయతీ కార్యాలయ భవనానికి రూ. కోటి కేటాయించాలని సభ్యులు కోరారు. భవన నిర్మాణానికి పంచాయతీ స్థలం అందుబాట్లో ఉందని, నిధులు కేటాయిస్తే సత్వరమే పనులు చేపట్టవచ్చని ఉప సర్పంచ్ ఆరేపల్లి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న పామర్రు సర్పంచ్, సభ్యులు

శ్రీనివాసరావు, సభ్యులు తాడిశెట్టి సాంబశివరావు, షేక్ హైదర్, పూడి లక్ష్మి తదితరులు కోరారు.

సభ్యులతో సమావేశం

వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన పాలకవర్గ సభ్యులతో ఎమ్మెల్యే కల్పన సమావేశమయ్యారు. నూతన భవన నిర్మాణానికి అందుబాట్లో ఉన్న స్థలాల వివరాలను తెలుసుకున్నారు. పంచాయితీ తీర్మానం చేసిన చోట భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నిధులు మంజూరుకు పంచాయితీశాఖ మంత్రి లోకేష్, కమిషనర్ రామాంజనేయులు, ఎంపీ కొనకళ్ళ నారాయణను కలిసి కోరతానని, త్వరలో ప్రవాస భారతీయులు పామర్రు నియోజకవర్గంలో పర్యటించనున్నారని, వారి సహకారాన్ని కోరతానన్నారు.

ప్రత్యామ్నాయంగా స్త్రీశక్తి భవనం

పంచాయతీ కార్యాలయాన్ని తక్షణమే ఖాళీ చేయాలని, ప్రత్యామ్నాయంగా బందరురోడ్డులోని స్త్రీశక్తి భవనాన్ని కేటాయించాలని సభ్యులు కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఫోన్‌లో డీఆర్‌డీఏ పీడీతో మాట్లాడారు. పంచాయితీకు నూతన కార్యాలయ నిర్మాణం పూర్తయ్యేవరకు స్త్రీశక్తి భవన్ మొదటి అంతస్తును కేటాయించాల్సిందిగా కోరారు. ఈమేరకు డీఆర్‌డీఏకు పంచాయతీ నుంచి ప్రతిపాదనలు పంపాల్సిందిగా కార్యదర్శి ఈడే వీరహనుమాన్‌గౌడ్‌కు సూచించారు.

సమాజ హితం కోసం పనిచేయాలి

కేసీపీ సీవోవో వెంకటేశ్వరరావు

కూచిపూడి : సమాజహితం కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీపీ సీవోవో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కూచిపూడి రోటరీ క్లబ్ నూతన శాఖ కార్యవర్గ ప్రమాణస్వీకారం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ 10 మంది కోసం పనిచేయాలన్న సంకల్పం ఉన్నట్లైతే సమాజంలో గొప్ప మార్పులు తీసుకురావొచ్చునన్నారు. సేవాదృక్పథంతో స్థాపించబడిన సంస్థ రోటరీ అని, సమాజాన్ని పట్టిపీడుస్తున్న అనేక సమస్యలకు రోటరీ అనేక పరిష్కారాలు చూపి ఎందరికో ఆదర్శంగా నిలిచిందన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పాగోలు రమేష్ బాబు, రామాంజనేయులుతోపాటు పలువురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్ష, కార్యదర్శులు కోనేరు మంజునాథ్, శ్రీకాకుళపు అశోక్‌బాబు, జిల్లా అసిస్టెంట్ గవర్నర్ రామకృష్ణ, కూచిపూడి రోటరీ వ్యవస్థాపక అధ్యక్షుడు గొట్టిపాటి రామకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేసీపీ సీవోవో వెంకటేశ్వరరావు

ఆహార సలహా కమిటీ సమావేశం నేడు

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు మండల ఆహార సలహా కమిటీ సమావేశం జరుగుతుందని తహసీల్దార్ జి భద్రు తెలిపారు. సబ్ కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. ప్రజాపంపిణీ పథకంపై సమీక్ష ఉంటుందని, అందరు ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పమిడిముక్కల: మండలంలోని వీరంకిలాకు, కృష్ణాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మండల విద్యుత్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. మరమ్మతులు జరుగుతున్నందున ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాల్సిందిగా ఆయన కోరారు.

వానపాములలో మీ ఇంటికి మీ భూమి

పెదపారుపూడి : భూ సమస్యలు వెనువెంటనే పరిష్కరించే మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎండీ ఎంఎ ఆదిల్ అన్నారు. మండలంలోని వానపాముల, జమీదింటకుర్రు గ్రామాల్లో శుక్రవారం మీ ఇంటికి మీ భూమి నిర్వహించారు. వానపాములలో 9, జమీదింటకుర్రులో 4 భూ సమస్యలకు సంబంధించిన అర్జీలు రైతులు దరఖాస్తుచేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్‌లు ఎలిసి డేవిడ్‌రాజు, జాస్తి రామ చంద్రరావు, ఆర్ఐ రాజేశ్వరి, ఎఎస్‌వో బొజ్జమ్మ, వీఆర్‌వోలు సుబ్బారావు, సూర్యనారాయణ, రాము, వీఆర్ఏలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చినపులిపాక, బొడ్డపాడు గ్రామసభల్లో 70 అర్జీలు

చినపులిపాక(తోట్లవల్లూరు) : మండలంలోని చినపులిపాక, బొడ్డపాడు గ్రామాల్లో శుక్రవారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు జరిగాయి. చినపులిపాకలో తహసీల్దార్ జి.భద్రు, సర్పంచ్ ఆరేపల్లి జగన్మోహన్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు మూడే శివశంకర్, బొడ్డపాడులో సర్పంచ్ నిమ్మగడ్డ సీతారాంబాబు, కార్యదర్శి డి.రమాదేవి, సర్వేయర్ ఏడుకొండలు, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వో సూరిబాబు, దేవాదాయశాఖ ప్రతినిధి పి.అప్పన్నకుమార్ గ్రామసభలో పాల్గొన్నారు. చినపులిపాకలో 18, బొడ్డపాడులో 52 అర్జీలు అందాయని తహసీల్దార్ భద్రు తెలిపారు.

పామర్రులో సినిమాలు

శివరామ: లై
గగన్‌మహల్: నేనే రాజు నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 34.00, వంగ 24.00, బెండ 14.00, పచ్చిమిర్చి 27.00, కాకర 15.00, బీర 12.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 18.00, క్యారెట్ 52.00, దొండ 14.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 28.00, గోరుచిక్కుళ్ళు 20.00, దోస 14.00, సొర 6/5.00, పొట్ల 10/8.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 26.00, చామదుంప 26.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 27.00, కీర దోస 20.00, బీన్స్ 58.00, కాప్సికం 44.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో శిక్షణ



గ్రామాల్లో పర్యటిస్తున్న శిక్షణ బృంద సభ్యులు

పెదపారుపూడి : చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలతో పంచాయతీలు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంతోపాటు గ్రామాలు స్వచ్ఛత గ్రామాలుగా తయారవుతాయని స్వచ్ఛ భారత్ జిల్లా సమన్వయకర్త జె.రామానందం అన్నారు. పెదపారుపూడిలోని చెత్తనుంచి సంపద తయారీకేంద్రంలో పెదపారుపూడి, గుడివాడ రూరల్ మండలాలకు శుక్రవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు పాల్గొన్నారు. వీరికి చెత్తనుంచి సంపద తయారయ్యే విధానాన్ని తెలియజేశారు. ఈ పెదపారుపూడి గ్రామాన్ని జిల్లా ట్రైనింగ్ సెంటర్‌గా ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, ఎంపీపీ కాజ విజయలక్ష్మి, సర్పంచ్ గారపాటి శ్రీలక్ష్మి, గుడివాడ రూరల్ ఎంపీపీ బోయిన కనకదుర్గ, ఎంపీడీవో జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

● **మొవ్వ (కూచిపూడి):** ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణపై మొవ్వలో నిర్వహణ కేంద్రంలో మొవ్వ, చల్లపల్లి, మోపిదేవి, అవనిగడ్డ మండలాలకు చెందిన ఎమ్డీవోలు, ఈవోఆర్డీలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులకు రీసోర్స్‌పర్సన్లు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఘన, వ్యర్థ పదార్థాలు సేకరించటం, వాటిని వేరు చేసే విధానం, సేకరించిన వ్యర్థాలను నిర్వహణ కేంద్రాలకు తరలించటం, వానపాముల ఎరువు తయారు చేసే విధానం, మార్కెటింగ్ తదితర అంశాలపై రీసోర్స్‌పర్సన్లు వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలారపు మంగమ్మ, సర్పంచ్ తాతినేని పిచ్చేశ్వరరావు, ఇన్‌చార్జ్ ఈవోఆర్డీ రామ్మోహనరావు, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

కలుపు నివారణతోనే అధిక దిగుబడులు

● రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ కవిత



వరిలో కలుపు సస్య రక్షణను వివరిస్తున్న ఏడీఏ కవిత

బొడ్డపాడు(తోట్లవల్లూరు) : పంటల సాగులో కలుపు నివారణ అతి ముఖ్యమైనదని విజయవాడ రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ కవిత అన్నారు. మండలంలోని బొడ్డపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం సమగ్ర కలుపు యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలుపు వల్ల కలిగే నష్టాలను, నివారణ చర్యలను ఆమె వివరించారు. కలుపు మొక్కలు పైరుతో పాటు గాలి, నీరు, పోషకాలను పొందుతాయని, దాంతో పంట దిగుబడులపై ప్రభావం చూపుతుందన్నారు. వరినాట్లు వేసిన 15 నుంచి 20 రోజుల మధ్య నీరుతీసి గడ్డిజాతి మొక్కలను ఏరివేయాలన్నారు. అలాగే సైహలోఫాప్‌బ్యుటైల్ మందు 10 శాతాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.

బొడ్డపాడు రైతులు ఇపుడు గుర్తొచ్చారా?

బొడ్డపాడు రైతులు ఇప్పుడు గుర్తొచ్చారా? అని కొందరు రైతులు వ్యవసాయాధికారులను ప్రశ్నించారు. వంద శాతం సబ్సిడీపై 5 టన్నుల జింకుని మండలానికి తెచ్చినపుడు ఇక్కడ ఒక్క రైతుకు కూబి ఎందుకివ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మూడే శివశంకర్, మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారిణి షేక్ జరీనా, కార్యదర్శి డి.రమాదేవి పాల్గొన్నారు.

దోమల నిర్మూలనా చర్యలు చేపట్టాలి

కృష్ణాపురం (పమిడిముక్కల): దోమల వలన అనేక వ్యాధులు సంక్రమిస్తాయని, వీటిని నిర్మూలించి ప్రజలకు అనారోగ్యం కలగకుండా చూడాలని జడ్పీటీసీ సభ్యుడు మోటూరు వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం కృష్ణాపురంలో స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది దోమలపై దండయాత్ర కార్యక్రమంలో భాగంగా డ్రైన్‌లపై దోమల మందును పిచికారి చేశారు. మోటూరు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ వీరంకిలాకు, కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో దోమల నిర్మూలనా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి మంటాడ వీరరాఘవులు, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ పిల్లి సుబ్బారావు, రంగమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మికి కుంకుమ పూజ

మంటాడ (పమిడిముక్కల): మంటాడలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీమహాలక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజా మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. కుంకుమ పూజా మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం జరిగిన పూజా కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని, అమ్మవారికి పూజ చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

పామర్రు : కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆంధ్రాబ్యాంక్ సీజీఎం జి.ఎస్‌వి. కృష్ణారావు అన్నారు. కురుమద్దాలిలోని కొసరాజు పూర్ణచంద్రరావు నైపుణ్య శిక్షణా కేంద్రంలో ఆంధ్రాబ్యాంక్, స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళలకు కుట్టు శిక్షణను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి శివశంకర్, సర్పంచ్ కొసరాజు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బల్లిపర్రులో గంగానమ్మ విగ్రహ ప్రతిష్ఠ

పామర్రు : బల్లిపర్రులో నూతనంగా నిర్మించిన ఆలయంలో గంగానమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠను శుక్రవారం నిర్వహించారు. తమ్మారెడ్డి రవీంద్రబాబు, సరోజిని దంపతులు ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొని, ప్రత్యేక పూజలు జరిపారు. విఘ్నేశ్వర పూజ, మండపారాధన, గర్తపూజ పీఠ న్యాసం, రత్నన్యాసం, పూర్ణాహుతి, కంకణ విమోచనం, ఆశీర్వచనం నిర్వహించి అనంతరం అన్న సమారాధన జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాచార్యులు కూరాడ వెంకట రామ లింగేశ్వరశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరి గాయి. తమ్మారెడ్డి సంజీవరావు, తమ్మారెడ్డి రామ్‌ప్రసాద్, వేములపల్లి కృష్ణప్రసాద్, తమ్మారెడ్డి సురేష్, తమ్మారెడ్డి రామకృష్ణ, నిమ్మగడ్డ జయశేఖర్, వేదాంతం గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కుల పంపిణీ

పమిడిముక్కల: చంద్రన్న బీమా పేద కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నదని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 13 మంది లబ్ధిదారులకు రూ. 7 లక్షల 39 వేలు విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా పేద ప్రజల కోసం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ చంద్రన్న బీమాలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెరసనమెట్ల దుర్గమ్మ, జడ్పీటీసీ సభ్యుడు మోటూరు వెంకటసుబ్బయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు లింగమనేని రామారావు, ఎంపీపీ తుంగల స్వర్ణలత, తహశీల్దార్ జి. విక్టర్‌బాబు, ఈవోపీఆర్డీ విద్యాధరి, భీమామిత్ర వాణి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం స్వీకరిస్తున్న తహసీల్దార్ పద్మాకుమారి, సర్పంచ్ భరత్

'మీ ఇంటికి మీ భూమి'ని సద్వినియోగం చేసుకోండి

పామర్రు : రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మీ ఇంటికి మీ భూమిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం.పద్మాకుమారి అన్నారు. అయినంపూడిలో శుక్రవారం మీ ఇంటికి మీ భూమి నిర్వహించారు. రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొప్పన భరత్‌కుమార్, సూపరింటెండెంట్ నాగభూషణం, ఆర్ఐ ఆనంద్‌కుమార్, విఆర్ఒలు కానుకొల్లు రామారావు, సరోజిని, శివ, రాంబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



అగ్నిమాపక సిబ్బంది డెమో

అగ్నిప్రమాదం జరిగితే చేపట్టాల్సిన నివారణా చర్యల గురించి ఉయ్యూరు అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీనివాసరావు వివరించారు. మంటాడ నాల్గవ వార్డులోని శాంతినికేతన్ పాఠశాల వద్ద అగ్నిప్రమాద నివారణా చర్యల గురించి అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శన ద్వారా వివరించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఫైర్ ఆఫీసర్ జవాబులిచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

\- మంటాడ (పమిడిముక్కల)



మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధి హామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు

జగన్‌ను అరెస్ట్ చేయాలి

తోట్లవల్లూరు : సమాజంలో అరాచకాన్ని, హింసావాదాన్ని ప్రేరేపిస్తూ ముఖ్యమంతి చంద్రబాబుని కాల్చి చంపాలని, ఉరి తీయాలని బహిరంగ ప్రసంగాలు చేస్తున్న వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌ను ఎన్నికల కమిషన్ తక్షణమే అరెస్ట్ చేయించి జైల్లో పెట్టాలని రాష్ట్ర ఉపాధి హామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. తోట్లవల్లూరులోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, విమర్శలు సిద్దాంత పరంగా ఉండాలని, అలాగే తాము గెలిస్తే చేసే అభివృద్ధిని ప్రజలకు వివరించాలి తప్పా హింసను ప్రేరేపించటం ప్రజాస్వామ్యంలో తగదని అన్నారు. క్రిమినల్ మనస్తత్వం కలిగిన జగన్ సమాజంలో ఉండ తగిన వ్యక్తి కాదన్నారు. సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, మండల తెలుగు రైతు అధ్యక్షుడు నెక్కలపూడి మురళీ, జన్మభూమి కమిటీ సభ్యుడు వల్లూరు సుదర్శనరావు పాల్గొన్నారు.

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి




ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌ల** భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

ఆంధ్రజ్యోతి
గుడివాడ
17
కృష్ణా, ● శనివారం 12 ఆగస్టు 2017
గుడివాడ | గుడివాడ రూరల్ | నందివాడ | గుడ్లవల్లేరు|

వైభవంగా గణపతి హోమం

గుడివాడ టౌన్: స్థానిక మెయిన్‌రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో సంకష్ట హర చతుర్ది సందర్భంగా శుక్రవారం లక్ష్మీ గణపతి హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. 15 మంది దంపతులు హోమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఎస్.కె. కిషోర్, ధర్మకర్తలు పాల్గొన్నారు.



పచ్చదనానికి మొక్కలు నాటాలి



బిళ్ళపాడు పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటుతున్న గుత్తా చంటి, ఎంపీపీ కనకదుర్గ

గుడివాడ రూరల్: ప్రతి గ్రామం పచ్చగా ఉండడానికి మొక్కలు నాటాలని ఎంపీపీ బోయిన కనకదుర్గ అన్నారు. బిళ్ళపాడు పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి డ్వాక్రా గ్రూపు సభ్యులకు మొక్కలు పంపిణీ చేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో రెండువైపులా మొక్కలను నాటి ఆ మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత గ్రూపు సభ్యులలోని కొంతమందికి అప్పచెబుతామన్నారు. ప్రతిరోజు మొక్కలకు వెలుగు ప్రాజెక్ట్ ద్వారా కొంత మొత్తం నగదు గ్రూపు సభ్యులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె. జ్యోతి, కో ఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్, టీడీపీ నాయకుడు అవ్వారు రాంపండు, వైసీపీ నాయకులు బోయిన శేఖర్, బిళ్లపాడు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో మీ ఇంటికి-మీ భూమి

గుడివాడ రూరల్: ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం ప్రవేశపెట్టిందని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. శుక్రవారం బేతవోలు, నాగవరప్పాడులలో మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు తమ రెవెన్యూ శాఖ అందుబాటులో ఉందని, కౌలు రైతుల గుర్తింపు కార్డులు త్వరగా అందజేస్తామని పేర్కొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు

గుడివాడ టౌన్: పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్టు సంఘ అధ్యక్షుడు డొక్కు రాంబాబు చెప్పారు. స్థానిక కృష్ణ మందిరంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వేడుకల్లో భాగంగా శ్రీకృష్ణునికి పూజలు, అనంతరం బైక్‌ర్యాలీ నిర్వహిస్తామన్నారు. మాజీ మంత్రులు కఠారి ఈశ్వరకుమార్, కొలుసు పార్థసారధి, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో యాదవ సంఘ నేతలు గొర్ల శ్రీను, కిలారపు రంగ ప్రసాద్, నెరుసు వేణు, చెన్ను రవీంద్ర, మల్లెపూడి శ్రీనివాస్‌చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లి, తమిరిశ గ్రామాల్లో...



తమిరిశలో పాస్‌పుస్తకాలను అందజేస్తున్న సర్పంచ్ తోట, తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్

నందివాడ: రెవెన్యూ సేవలు ప్రజలకు అత్యంత సులువుగా అందించేందుకు మీ ఇంటికి మీ భూమికి ఉపయోగపడుతుందని తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలంలోని గండేపూడి, తమిరిశ గ్రామాల్లో మీ ఇంటికి మీ భూమి గ్రామ సదస్సులు శుక్రవారం జరిగాయి. గ్రామాల్లో 37 అర్జీలు వచ్చాయి. పదిమంది రైతులకు పాస్‌పుస్తకాలను తహసీల్దార్, సర్పంచ్ అందజేశారు. డీటీ కిషోర్, ఆర్ఐ ప్రసాద్, ఈవోపీఆర్డీ నాగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నాగవరప్పాడు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

సీసీ రోడ్డు శంకుస్థాపనలో మున్సిపల్ చైర్మన్ యలవర్తి



నాగవరప్పాడులో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న యలవర్తి, రావి

గుడివాడ టౌన్: పేద, బడుగు, బలహీన వర్గాలు నివసించే నాగవరప్పాడు అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించామని మూడేళ్ళకాలంలో రూ. 2.50 కోట్లతో సీసీ డ్రెయిన్‌లు, రోడ్లు తదితర మౌలిక వసతులు కల్పించామని మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక 1వ వార్డు నాగవరప్పాడులోని ఓల్డేజ్‌హోం వెనుక రూ. 9.99 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులో కలిసి యలవర్తి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రావి, యలవర్తిలు మాట్లాడుతూ మూడేళ్ళలో మూడొంతుల పనులు పూర్తిచేశామని, రెండేళ్లలో పూర్తిగా అభివృద్ధి పనులు చేస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి ఏ మాత్రం జరగలేదని వైసిపి నేత జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రజలను రెచ్చగొడుతున్నారని 13 ఏళ్ళుగా గుడివాడ అభివృద్ధి గురించి పట్టించుకోని ఎమ్మెల్యేని ఏమనాలని ప్రశ్నించారు. 1వ వార్డు కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు మాట్లాడుతూ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఎలివేటర్ రిజర్వాయర్ నిర్మాణం పనులు ప్రారంభించడంతో ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు సమస్య తీరుతుందన్నారు. రావి, యలవర్తిల నేతృత్వంలో నాగవరప్పాడులో రూ. 2.5 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, మేజర్ డ్రెయిన్ కూడా నిర్మాణం చేసి మురుగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పులవర్తి కొర్నేలియస్, కౌన్సిలర్లు పొట్లూరి వెంకట కృష్ణారావు, శొంఠి రామకృష్ణ, మెరుగుమాల మేరిసంతోషం, టీడీపీ నేతలు తంగిరాల మోహన్‌దాస్, వెంపల అప్పారావు, చింతల ప్రసాద్, అంగడాల సతీష్, వడ్డాది నాగరాజు, మెరుగుమాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



దేశ నాయకుల వేషధారణలతో రవీంద్రభారతి చిన్నారులు

మన సంస్కృతి గొప్పది

గుడివాడ (రాజేంద్రనగర్): మన సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని రవీంద్రభారతి స్కూల్ ప్రిన్సిపాల్ జి. చిత్ర అన్నారు. స్థానిక రవీంద్ర భారతి పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో దేశనాయకుల విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో కనిపించారు. డీన్ సుమాకిరణ్, ఏజీఎం శ్రీకాంత్,ఐఐటి ఇన్‌చార్జి రాము పాల్గొన్నారు.

వండర్ కిడ్స్ పాఠశాలలో...

భారతీయ పండుగల ప్రాధాన్యతను భావి తరాలకు తెలపాల్సిన బాధ్యత అందరిపై ఉందని వండర్‌కిడ్స్ ఎండి విష్ణు చైతన్య అన్నారు. స్థానిక వండర్‌కిడ్స్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి, స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికలు, విచిత్ర వేషధారణలో అందరిని అలరించారు. ప్రిన్సిపాల్ వి. కృష్ణకుమారి, పి. చంద్రశేఖర్ పాల్గొన్నారు.



విచిత్ర వేషధారణలో వండర్ కిడ్స్ చిన్నారులు

కొండాలమ్మ ఆలయంలో వరలక్ష్మి వ్రతాలు

గుడవల్లేరు: వేమవరం శ్రీ కొండాలమ్మ తల్లి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జోరు వర్షంలో కూడా పెద్ద సంఖ్యలో మహిళలు వరలక్ష్మి వ్రతాలలో పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వాహకులు పసుపు, కుంకుమ, అమ్మవారి చిత్రపటాలు బహూకరించారు.

ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధాన అర్చకులు శివశరత్‌శర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి జి. లీలాకుమార్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న బాబా ప్రసాద్

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణంలో రోడ్లు, డ్రెయిన్లు, తాగు నీటి కుళాయిలు వంటి మౌలిక వసతులు అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నామని మునిసిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 36వ వార్డులోని రజకుల వీధిలో రోడ్డు నిర్మాణానికి గురు వారం ఛైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ హయాంలో ప్రధాన రహదారులను సీసీ రోడ్లుగా మారుస్తున్నామన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54					కంద	28
వంకాయ	14					బీట్‌రూట్	30
బీర	18					కీరదోస	28
బెండ	18	క్యారెట్	58	దోస	14	బీన్స్	56
దొండ	20	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	32	కాప్సికం	48
కాకర	20	ఉల్లిపాయలు	13	చేమదుంప	24		
మిర్చి	26	గోరుచిక్కుడు	26				

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: లై
నటరాజ్ ఏసీ	:జయ జానకీ నాయక
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,010 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,600 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,600 (కేజీ)

విఘ్నేశ్వరస్వామికి విశేష పూజలు

జగ్గయ్యపేట: పట్టణంలో బంగారపు కొట్ల సెంటర్‌లో ఉన్న స్వయంవ్యక్త విఘ్నేశ్వర స్వామికి సంకష్టహర చతుర్ధిని పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు. ప్రాతఃకాలంలో ప్రత్యేక అభిషేకాలు అనంతరం గరిక, పుష్పాలు, అరటిపండ్లతో అలంకరణ గావించారు. దేవస్థాన అర్చకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. బంగారపు వ్యాపారులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


విశేషాలంకరణలో శ్రీ విఘ్నేశ్వరస్వామి

అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన


మంటలను ఆర్పే విధానంపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అగ్నిమాపక సిబ్బంది

జగ్గయ్యపేట: స్థానిక ఆర్‌సీఎంయూపీ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన చర్యలను ప్రదర్శనపూర్వకంగా వివరించారు. ఫైరింజర్, ఫైర్ మిస్ట్ వాహనం ద్వారా ఇరుకువీధుల్లో ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఫైరాఫీసర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించారు.

సరైన మార్గంలో నడిపించేవాడే నాయకుడు


విద్యార్థులతో మాట్లాడుతున్న నితిన్‌కుమార్

జగ్గయ్యపేట: తాను నమ్ముకున్న వారిని సరైన మార్గంలో నడిపించేవాడే నిజమైన నాయకుడని మద్రాస్ కాలేజ్ ఆఫ్ సోషల్ వర్క్ విద్యార్థి ఎన్.నితిన్‌కుమార్ చెప్పారు. స్థానిక ఎస్జీస్ కళాశాలలో శుక్రవారం నాయకత్వ లక్షణాలపై విద్యార్థులకు నిర్వహించిన సెమినార్‌లో నితిన్ మాట్లాడారు. నాయకత్వ లక్షణాలు అభివృద్ధి పరుచుకోవటం ఎలాగో తెలిపారు. వివిధ ఉద్యోగాల్లో టీం లీడర్లగా రాణించడానికి కావల్సిన లక్షణాలను వివరించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ లతా మంగతాయారు, జీడీవీ ప్రసాద్, ఎస్‌ఎం హసీం తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది గంటల విద్యుత్ ఇవ్వండి

విస్సన్నపేట : వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో బోర్లు క్రింద వేసిన వరినాట్లు ఎండిపోతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయాలని రైతుక్లబ్ కన్వీనర్ దమ్మలపాటి సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కేవలం 7గంటలుమాత్రమే వ్యవసాయ విద్యుత్ ఇస్తున్నారని తెలిపారు. కరెంటులేక పలు ఇబ్బం దులు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలో 9గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందజేస్తే పంట బతుకుతుందన్నారు. స్థానిక విద్యుత్‌శాఖ అధికారులకు వినతిపత్రం అందజేసిన సాంబశివరావు, జిల్లా కలెక్టర్‌కు కూడా వినతి పత్రాన్ని పంపారు.

వైభవంగా కుంకుమ పూజలు

పెనుగంచిప్రోలు: మండలంలోని ముండ్లపాడులోని రామాలయం వద్ద గ్రామస్థులు, నవరసత సేవా ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. మహాలక్ష్మీ అమ్మవారి చిత్రపటాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మందిరంపై ఉంచి సామూహిక కుంకుమ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలుకు చెందిన కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రధాన అర్చకుడు పరాంకుశం సీతారామాచార్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


సాముహిక కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

అదుపులోనే జ్వరాలు

వత్సవాయి : మండలంలోని పెద్దమోదుగపల్లి గ్రామంలో జ్వరాలు అదుపులో ఉన్నాయని పీహెచ్‌సీ వైద్యాధికారి సుష్మా తెలిపారు. శుక్రవారం 25 మందికి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయగా నెగిటివ్ రిజల్స్ వచ్చాయని, ప్రతి రోజు సాయంత్రం వరకు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు.

'మీ ఇంటికి-మీ భూమి'



మండలంలోని గండ్రాయి, బూచవరం గ్రామాల్లో మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు నిర్వహించారు. డీటీ కొండలరావు మాట్లాడుతూ భూ రికార్డులను పరిరక్షించుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు ఈ-పాస్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్వో ఏలూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **- జగ్గయ్యపేటరూరల్**

ఘన సన్మానం



మండలంలోని ముచ్చింతాలలోని ఎంపీయూపీ పాఠశాలలో పనిచేసి జిల్లాలోని పలు పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు గ్రామానికి చెందిన మైత్రీవనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. దాదాపు ఆరు సంవత్సరాల పాటు ఇదే పాఠశాలలో పనిచేసి పాఠశాల అభివృద్ధికి చేసిన వారి సేవలను కొనియాడారు. సర్పంచ్ చవల రామారావు, మైత్రీవనం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పొన్నం నరసింహారావు, నూకవరపు వెంకట నారాయణ, సముద్రాల వెంకటేశ్వరరావు, వాస్తు సిద్ధాంతి చల్లాల శివాజీ, జరబన మురళి, పద్మాల సత్యంబాబు, పద్మాల వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం లింగయ్య, నవీన్ పలువురు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. **- పెనుగంచిప్రోలు**

అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు


మాట్లాడుతున్న ఎంపీపీ వెల్ది జ్యోతి, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాసరావు

పెనుగంచిప్రోలు: మండలంలోని సుబ్బాయిగూడెం, కొళ్లికొళ్ల గ్రామాలకు పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు రూ. 77.50 లక్షల నిధులు మంజూరు చేశారని ఎంపీపీ వెల్ది జ్యోతి, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాస్‌లు తెలిపారు. కొళ్లికొళ్లలో రెండువాగులపై బ్రిడ్జిలు నిర్మించడానికి రూ.30 లక్షలు, సుబ్బాయిగూడెం గ్రామానికి సమీపంలో రెండు వాగులపై బ్రిడ్జిలు ఏర్పాటు చేయడానికి రూ.30లక్షలు, కొళ్లికొళ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణానికి పది లక్షలు, సుబ్బాయిగూడెం గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి రూ.7.50లక్షల నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. రెండు గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి ఉమాకు, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాంలకు ఎంపీపీ వెల్ది జ్యోతి, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాస్, కొళ్లికొళ్ల టీడీపీ అధ్యక్షుడు నంబూరు విశ్వనాథం, సుబ్బాయిగూడెం టీడీపీ ప్రముఖులు కోయా వాసుదేవరావు, బొల్లం వెంకట నారాయణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇన్‌చార్జి చైర్మన్‌కు అభినందనల వెల్లువ

జగ్గయ్యపేట: ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ అక్బర్‌ను పలు సంఘాలు అభినందించాయి. ముస్లిం మైనార్టీ ప్రముఖులు మదార్‌సాహెబ్, బాబుసాహెబ్ తదితరుల ఆధ్వర్యంలో, ఎన్ సుబ్బారావు, మహేష్, అకుల బాజీల నేతృత్వంలో శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి సభ్యులు పూలమాలలువేసి, దుస్సాలువాలతో అక్బర్‌ను సత్కరించారు.



ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్‌ను అభినందిస్తున్న ముస్లింలు, కృష్ణదేవరాయ సేవా సమితి ప్రతినిధులు



గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	7.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	8.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	9.8.17 వరకు	08654 - 225666	9848824365

లిటిల్‌ఏంజిల్స్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్



ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

జగ్గయ్యపేట: పట్టణంలో లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్‌లో శుక్రవారం ఎంఆర్ వ్యాక్సినేషన్ జరిగింది. లయన్స్ క్లబ్ డీసీ బండారు రవికుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ల సమక్షంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వ్యాక్సిన్‌లు వేశారు.

ర్యాగింగ్ నిరోధించాలి

ర్యాగింగ్‌ను నిరోధించాలని కోరుతూ పెనుగంచిప్రోలులో ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

-పెనుగంచిప్రోలు



అక్రమ విద్యుత్ వినియోగదారులపై

విజిలెన్స్ దాడులు

పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలంలో ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడులు చేసి అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న కొందరిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాన్స్‌కో మండల ఏఈ యలమంద తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రెండు వేల సర్వీస్‌లను తనిఖీ చేసి ఏడుగురిపై మాల్ ప్రాక్టీస్ కేసులు, మీటర్ లేకుండా అక్రమంగా విద్యుత్ వాడుతున్న 13 మందిపై, అదనపు లోడ్‌లను అక్రమంగా వినియోగిస్తున్న కొంతమందిపై దాడులు జరిపి రూ.1.20లక్షలు జరిమానా వేయడంతోపాటు కేటగిరి ఒకటి నుంచి రెండుకు మార్చిన మూడు కేసులు నమోదు చేసినట్లు ఏఈ యలమంద తెలిపారు. దాడులలో విజయవాడరూరల్ డీఈఈ పి.సుధాకర్, విజిలెన్స్ డీఈ వెంకట కృష్ణ, జగ్గయ్యపేట ఏడీఈ రవిచంద్ర,, డివిజన్ పరిధిలోని సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయ భూముల క్రమబద్ధీకరణ



తిరుపతమ్మ దేవస్థానానికి చెందిన భూములను ధర్మకర్తల మండలి చైర్మన్ కర్ల వెంకట నారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ సర్వేయర్‌లచే సర్వే జరిపి హద్దులు క్రమబద్ధం చేస్తున్నారు. అమ్మవారి ఆలయానికి చెందిన పొలాలు కొన్నిచోట్ల ప్రక్క పొలాల వాళ్లు ఆక్రమిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో స్పందించిన చైర్మన్ కర్ల వెంకట నారాయణ రెవెన్యూ సర్వేయర్‌లచే సర్వే జరిపించి సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో సర్వేయర్‌లు రాధాకృష్ణ, శ్రీనివాస్, ఏఈవో మేడా గోపాలరావు, ధర్మకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-పెనుగంచిప్రోలు

‘నారాయణ’లో కృష్ణాష్టమి

జగ్గయ్యపేట: పట్టణంలో నారాయణ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు బాలకృష్ణుల వేషధారణలో తయారై ఉట్టి కొట్టారు. పిల్లలకు సంప్రదాయాల పట్ల, హిందు పండుగల పట్ల అవగాహన కల్పించేందుకు కృష్ణాష్టమిని నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.

ధనలక్ష్మిగా మహాలక్ష్మి

మహిళల సామూహిక కుంకుమార్చనలు

జగ్గయ్యపేట: పట్టణంలో మహాలక్ష్మి వెండి దేవాలయంలో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారిని ధనలక్ష్మీదేవిగా అలంకరించారు. కరెన్సీ నోట్లతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. సువాసిని స్త్రీలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. దేవస్థానం ప్రైవేట్ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ అత్తులూరి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, మహిళా భక్తబృంధం ఏర్పాట్లు చేశారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



బాక్సులు, పుస్తకాలు అందజేస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

జగ్గయ్యపేట: పట్టణ ఆర్యవైశ్య ప్రముఖుడు ఉడతా నీలకంఠం ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక (పొగాకు సందు బడి) సీఎస్సార్ హెచ్‌యూపీ స్కూల్ విద్యార్థులకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు జామెంట్రీ బాక్సులు, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉడతా కుటుంబ సభ్యులు, వార్డు కౌన్సిలర్ చారుగుండ్ల కొండా, క్లబ్ ప్రతినిధులు సీఎస్సార్ ప్రసాద్, రాము, కొత్తా సురేష్‌కుమార్, పబ్బతి సత్యనారాయణ, హెచ్‌ఎం ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

18న పేట నియోజకవర్గ వైసీపీ సమావేశం

జగ్గయ్యపేట: నవ్యాంధ్ర అభివృద్ధికి నవరత్నాల వంటి పథకాలు అందించేందుకు వైసీపీ సిద్ధంగా ఉందని జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఇంటూరి చిన్నా, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మదార్‌సాహెబ్, మునిసిపల్ ఇన్‌చార్జి చైర్మన్ మహ్మద్ అక్బర్, మాజీచైర్మన్ ముత్యాల చలంలు అన్నారు. రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను నివాసంలో శుక్రవారం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా మభ్యపెడుతుందన్నారు. స్థానిక శుభమస్తు కళ్యాణ మండపంలో ఈ నెల 18న పార్టీ అన్ని విభాగాల ప్రతినిధులకు నవరత్న పథకాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సీ.శ్రీనివాసరావు, మాదిరాజు కేశవరావు, మోరె వినోద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



నవరత్న పథకాల కరపత్రాలు విడుదల చేస్తున్న ఇంటూరి చిన్నా, మదార్, అక్బర్, చలం తదితరులు

బెల్టుషాపుల నివారణకు సహకరించాలి

ముసునూరు : గ్రామాల్లో బెల్టుషాపులను పూర్తిస్థాయిలో నివారిం చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషిచేయాలని మండల స్పెషలాఫీసర్ వి.ఎస్.సత్యనారాయణ అన్నారు. వేల్పుచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో బెల్టుషాపుల నివారణపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో బెల్టుషాపులు నివారించాలంటేగ్రామస్థుల సహాయ సహకారాలు అవసరమన్నారు. బెల్టుషాపులు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం అమ్మకాలను చేస్తుంటే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. గ్రామా ల్లో మద్యంఅమ్మకాలు చేసే వారికి రూ.2లక్షలు జరిమానాతో పాటు ఆరు నెలలు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. సర్పంచ్ మేరుగు తేరేజమ్మ, ఎంపీడీవో పార్ధ సారథి, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎస్సై, గ్రామస్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కుర్చీలు వితరణ

ముసునూరు : రమణక్కపేటలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు ఆర్య వైశ్య సంఘం వితరణగా ఇచ్చిన 50 కుర్చీలను జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.బి. సీతారామ్, సొసైటీ అధ్యక్షులు రంగు ఆంజనేయులు, గ్రామపార్టీ అధ్యక్షులు రంగు వెంకటేశ్వరరావు శుక్రవారం అంగన్‌వాడీ కార్య కర్తలకు అందజేశారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 35, వంగ 24, వంగ (గుండ్రం)24, బెండ 14, పచ్చిమిర్చి 27, బజ్జిమిర్చి 24, కాకర 15, బీర 12, క్యాబేజి 19, క్యారెట్ 50, దొండ 12, బంగాళాదుంప 13, ఉల్లిపాయలు 29, గోరుచిక్కుళ్లు, 20, దోస 12, సొర 6/5, పొట 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 24, చామదుంప 25, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 25, బీట్‌రూట్ 26, కీర దోస 20 ఫ్రెంచ్ బీన్స్ 57, కాప్సికం 44, బఠాణి కాయలు--, ఆకాకర 100, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 25, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, కాకరస్టార్ ---, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 10/8, కోడిగుడ్డు -1 రూ.3.70

జగన్ దిష్టిబొమ్మకు ఉరి, దహనం

ముసునూరు : సీఎం చంద్రబాబును నడిరోడ్డుపై ఉరివేయాలన్న ప్రతిపక్ష నేత జగన్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గుడిపాడు టీడీపీ నాయకులు మూడు రోడ్ల సెంటర్లో జగన్ దిష్టిబొమ్మకు ఉరి వేసి, దహనం చేసి నిరసన తెలిపారు. జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొల్లిగంగారామ్, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గద్దె రఘుబాబు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మందలపు రాధాకృష్ణ తదితరులు మా ట్లాడుతూ నంద్యాల ఉపఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలు అవుతుందనే భయంతోనే జగన్ మతిభ్రమించి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నాడని విమర్శించారు. గుడిపాడు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ ఇంటికి-మీ భూమిలో 144 అర్జీలు

చాట్రాయి : మండలంలోని కోటపాడు, చీపురుగూడెం గ్రామాల్లో శుక్రవారం మీఇంటికి మీభూమి గ్రామసభలు నిర్వహించారు. మీఇంటికి మీభూమి ఉద్దేశాల గురించి తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగంరైతులకు వివరించారు. కోటపాడులో 83 మంది, చీపురుగూడెంలో 61మంది రైతులు దరఖాస్తులు అందజేశారు. సర్పంచ్ ఘంటసాల మన్మథరావు, ఎంపీటీసీ సభ్యురాలు బోబత్తుల మాధవి, తెలుగుదేశం నాయకులు మంచిన పూర్ణచంద్రరావు, బొట్టువిజయచౌదరి, చీకటి చెన్నారావు, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

వరలక్ష్మీదేవిగా దుర్గాదేవి

విస్సన్నపేట : విస్సన్నపేటలో కొలువైవున్న కనకదుర్గాదేవి అమ్మవారు శుక్రవారం వరలక్ష్మిదేవిగా భక్తులకుదర్శనమిచ్చారు. వేకువజాము నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారు.

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి




ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజెన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్రయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి	
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి	
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ	
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి	
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి	
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి	
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి	
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి	
		25) ఎ	35) సి	45) ఎ	55) బి	
		26) సి	36) డి	46) బి		

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌ల** భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ఖాళీలు: 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీలు: 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

ఆంధ్రజ్యోతి
17
నందిగామ
కృష్ణా ● శనివారం 12 ఆగస్టు 2017
నందిగామ । కంచికచర్ల । చందర్లపాడు । వీరులపాడు

జగన్ ... నోరు అదుపులో పెట్టుకో : ఎంపీపీ వేల్పుల

కంచికచర్లరూరల్: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ హద్దుమీరి ప్రవర్తించటం తగదని ఎంపీపీ వేల్పుల ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉప ఎన్నిక ప్రచారంలో జగన్ పలు చోట్ల సీఎం చంద్రబాబును అత్యంత దారుణంగా విమర్శించటం వెనుక ఏదో భారీ కుట్ర పన్నాగం దాగి ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఓటమిని తట్టుకోలేక అశాంతి, అలజడి, అరాచకం సృష్టించేందుకు జగన్ రెచ్చగొట్టేటట్టుగా మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా జగన్ తన పద్ధతి మార్చుకోవాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

ప్రాణాలు పోయినా ఖాళీ చేయం

● తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉమా కాలనీవాసుల ఆందోళన

నందిగామ: సుదీర్ఘ కాలంగా నివాసముంటున్న తమను ఖాళీ చేయించి నిర్వాసితులను చేయడం దారుణమంటూ పట్టణంలోని ఉమా కాలనీ వాసులు తహసీల్దార్ కార్యాలయం వద్ద భైఠాయించి ఆందోళనకు దిగారు. నందిగామ పట్టణంలోని పేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా జీప్లస్ త్రీ ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్లాట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల దరఖాస్తులు కూడా స్వీకరించింది. పట్టణంలోని వివిధ వర్గాలకు చెందిన పేదలు 25 వందల వరకూ దరఖాస్తులు అందజేశారు. దీంతో ఇళ్ల నిర్మాణానికి ఉమా కాలనీని వినియోగించాలని భావించింది. ఈమేరకు తహసీల్దార్ నుండి అనుమతిని కూడా తీసుకున్నారు. మొత్తం 26 ఎకరాల విస్తీర్ణం గల సదరు భూమిలో ఇప్పటికే పెద్దయెత్తున ప్రజలు ఇళ్లు, గుడిసెలు నిర్మించుకొని జీవిస్తున్నారు. గతంలో పలు పర్యాయాలు తాము నివాసం ఉంటున్న స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు కూడా చేశారు. ఈక్రమంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. తమకు పట్టాలు ఇవ్వడం మాని చివరకు తమను అక్కడ నుంచి పంపే ప్రయత్నం చేయడం హేయమన్నారు. ప్రాణాలు పోయినా ఆ స్థలం ఖాళీ చేసేది లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీ వాసుల ఆందోళనకు సీపీఎం నాయకులు కటారపు గోపాల్, సయ్యద్ ఖాసిం, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మొండితోక జగన్మోహనరావు తదితరులు మద్దతు తెలిపారు.


తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఉమా కాలనీ వాసులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వేల్పుల ప్రశాంతి

చౌకడిపోల్లో పంచదార, కిరోసిన్ ఇవ్వాలి

కంచికచర్లరూరల్: కిరోసిన్, పంచదార చౌక డిపోల ద్వారా పంపిణీ చేయాలని పలువురు సభ్యులు కోరారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో మండల ఆహార సలహా కమిటీ సమావేశం జరిగింది. పలువురు సభ్యులు మాట్లాడుతూ బియ్యం పంపిణీలో ఎలాంటి సమస్యలు లేనప్పటికీ, ప్రజా పంపిణీ వ్యవస్థ నుంచి కిరోసిన్, పంచదార ఎత్తివేయటం దారుణమని, వాటిని కూడా కార్డుదారులకు అందేలా చూడాలన్నారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ ఈ అంశం తమ పరిధిలో లేనందున ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, తహసీల్దార్ విజయకుమార్, ఎంపీడీవో వై.పి.రెడ్డి, పీడీఎస్ డీటీ షేక్ ఇస్మాయిల్, ఆర్ఐ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

పేదలెవరికీ అన్యాయం చేయం : ఎమ్మెల్యే సౌమ్య


కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

పేదలెవరికీ అన్యాయం జరగకుండా ఉమా కాలనీలో గృహ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం ఉమా కాలనీ వాసులు ఎమ్మెల్యేను కలిసి తమ నివాస ప్రాంతాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇళ్ల నిర్మించరాదని కోరారు. దీనిపై స్పందించిన ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం నివాసముంటున్నవారికి అన్యాయం జరగకుండా చర్యలు చేపడతామని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, వైస్ చైర్ పర్సన్ వడ్డెలి అశోకకుమారి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొండూరు వెంకట్రావు పాల్గొన్నారు.



సత్కారం

నందిగామ మార్కెట్ యార్డు చైర్మన్‌గా నియమితుడైన చిరుమామిళ్ల శ్రీనివాసరావును కేసీపీ ప్రతినిధులు సత్కరించారు. శుక్రవారం యార్డులో చిరుమామిళ్లను కలిసిన కేసీపీ మేనేజర్ రాజగోపాల్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు కేసీపీ ప్రతినిధులు పాల్గొన్నారు.
(నందిగామ)

జగన్‌ది వికృత మనస్తత్వం

నందిగామ: అవినీతి రహిత పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును ఉరి తీస్తే, లక్ష కోట్ల అవినీతికి పాల్పడి రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్న నిన్నేమి చేయాలని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు ప్రతిపక్ష నేత జగన్‌ను ప్రశ్నించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేర ప్రవృత్తి ఉన్న వ్యక్తి కావడం వల్లనే ఈసీకి వివరణ ఇచ్చిన మరుక్షణమే చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశాడన్నారు. జగన్‌ది వికృత మనస్తత్వమన్నారు. నంద్యాలలో ఓటమి భయంతోనే జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. లోటు బడ్జెట్‌లో సైతం ప్రజారంజక పాలన అందిస్తున్న చంద్రబాబును ఉరి తీస్తే ప్రజల సొమ్మును దోచుకొని దాచిపెట్టుకున్న జగన్‌ను ఏమి చేయాలో ప్రజలే నిర్ణయించాలన్నారు.



ఉట్టి కొడుతున్న చిన్నారులు

చందర్లపాడు నాగార్జున పబ్లిక్ స్కూలులో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విద్యార్థులు మోడల్ డ్రస్సులు వేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉట్టి కొట్టి, కోలాట నృత్యాలు నిర్వహించారు. ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు.
- చందర్లపాడు


మానవహారంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు

సమస్యలపై పోరాటం ఆగదు

నందిగామ: విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతున్న ఏఐఎస్ఎఫ్ రానున్న రోజుల్లో మరిన్ని నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టబోతుందని సమైఖ్య జిల్లా కార్యదర్శి పరుచూరి రాజేంద్ర అన్నారు. ఏఐఎస్ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలతో పాటు సమాజంలోని అనేక సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరాటాలు చేస్తుందన్నారు. అనంతరం గాంధీ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలువురు ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

'మీ ఇంటికి మీ భూమి'కి అపూర్వ స్పందన

నందిగామరూరల్: మండలంలోని గొల్లముడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీ ఇంటికి మీ భూమి గ్రామసభకు రైతుల నుంచి మంచి స్పందన వచ్చింది. దీర్ఘకాలిక భూసమస్యలపై రైతులు 71 అర్జీలు అందచేశారని తహసీల్దార్ శ్రీరామకృష్ణ తెలిపారు. సర్పంచ్ అమరేష్ తిరుపతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ అధికారుల గ్రామసభల ద్వారా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు గాదెల బాబు, టీడీపీ పార్టీ నాయకులు బత్తిన రవి, అమరేష్ , కోటేష్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గొల్లముడి గ్రామసభలో రైతులతో మాట్లాడుతున్న రెవెన్యూ అధికారులు

రైతు సమస్యలు సత్వర పరిష్కారానికే ...

వీరులపాడు: రైతుల సమస్యల సత్వర పరిష్కారానికే ప్రభుత్వం మీ ఇంటికి మీభూమి కార్యక్రమం ప్రవేశపెట్టిందని తహసీల్దార్ రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ పరమైన ప్రతి సమస్యను మీ ఇంటికి మీ భూమిలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల మాధవి, జిల్లా తెలుగురైతు ఉపాధ్యాక్షుడు దాములూరి మధుసూదనరావు, కాపు సంక్షేమ సంఘం జిల్లా కారదర్శి నిమ్మల రాజేంద్ర, ఎంపీటీసీ సభ్యురాలు కోటేరు శ్రీలక్ష్మి, రైతులు బొజ్జా మాధవరావు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

జగన్ ... నోరు అదుపులో పెట్టుకో : ఎంపీపీ వేల్పుల

కంచికచర్లరూరల్: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ హద్దుమీరి ప్రవర్తించటం తగదని ఎంపీపీ వేల్పుల ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉప ఎన్నిక ప్రచారంలో జగన్ పలు చోట్ల సీఎం చంద్రబాబును అత్యంత దారుణంగా విమర్శించటం వెనుక ఏదో భారీ కుట్ర, పన్నాగం దాగి ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఓటమిని తట్టుకోలేక అశాంతి, అలజడి, అరాచకం సృష్టించేందుకు జగన్ రెచ్చ గొట్టేటట్టుగా మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా జగన్ తన పద్ధతి మార్చుకోవాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

ప్రాణాలు పోయినా ఖాళీ చేయం

● తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉమా కాలనీవాసుల ఆందోళన



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఉమా కాలనీ వాసులు

నందిగామ: సుదీర్ఘ కాలంగా నివాసముంటున్న తమను ఖాళీ చేయించి నిర్వాసితులను చేయడం దారుణమంటూ పట్టణంలోని ఉమా కాలనీ వాసులు తహసీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు. నందిగామ పట్టణంలోని పేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా జీప్లస్ త్రీ ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్లాట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల దరఖాస్తులు కూడా స్వీకరించింది. పట్టణంలోని వివిధ వర్గాలకు చెందిన పేదలు 25 వందల వరకూ దరఖాస్తులు అందజేశారు. దీంతో ఇళ్ల నిర్మాణానికి ఉమా కాలనీని వినియోగించాలని భావించింది. ఈమేరకు తహసీల్దార్ నుండి అనుమతిని కూడా తీసుకున్నారు. మొత్తం 26 ఎకరాల విస్తీర్ణం గల సదరు భూమిలో ఇప్పటికే పెద్దయెత్తున ప్రజలు ఇళ్లు, గుడిశెలు నిర్మించుకొని జీవిస్తున్నారు. గతంలో పలు పర్యాయాలు తాము నివాసం ఉంటున్న స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు కూడా చేశారు. ఈక్రమంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. తమకు పట్టాలు ఇవ్వడం మాని చివరకు తమను అక్కడ నుంచి పంపే ప్రయత్నం చేయడం హేయమన్నారు. ప్రాణాలు పోయినా ఆ స్థలం ఖాళీ చేసేది లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీ వాసుల ఆందోళనకు సీపీఎం నాయకులు కటారపు గోపాల్, సయ్యద్ ఖాసిం, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మొండితోక జగన్మోహనరావు తదితరులు మద్దతు తెలిపారు.

పేదలెవరికీ అన్యాయం చేయం : ఎమ్మెల్యే సౌమ్య



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

పేదలెవరికీ అన్యాయం జరగకుండా ఉమా కాలనీలో గృహ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం ఉమా కాలనీ వాసులు ఎమ్మెల్యేను కలసి తమ నివాస ప్రాంతాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇళ్లు నిర్మించరాదని కోరారు. దీనిపై స్పందించిన ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం నివాసముంటున్నవారికి అన్యాయం జరుగకుండా చర్యలు చేపడతామని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, వైస్ చైర్ పర్సన్ వడ్డెలి అశోకకుమారి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొండూరు వెంకట్రావు పాల్గొన్నారు.

జగన్‌ది వికృత మనస్తత్వం

నందిగామ: అవినీతి రహిత పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును ఉరి తీస్తే, లక్ష కోట్ల అవినీతికి పాల్పడి రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్న నిన్నేమి చేయాలని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు ప్రతిపక్ష నేత జగన్‌ను ప్రశ్నించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేర ప్రవృత్తి ఉన్న వ్యక్తి కావడం వల్లనే ఈసీకి వివరణ ఇచ్చిన మరుక్షణమే చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశాడన్నారు. జగన్‌ది వికృత మనస్తత్వమన్నారు. నంద్యాలలో ఓటమి భయంతోనే జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. లోటు బడ్జెట్‌లో సైతం ప్రజారంజక పాలన అందిస్తున్న చంద్రబాబును ఉరి తీస్తే ప్రజల సొమ్మును దోచుకొని దాచిపెట్టుకున్న జగన్‌ను ఏమి చేయాలో ప్రజలే నిర్ణయించాలన్నారు.



ఉట్టి కొడుతున్న చిన్నారులు

చందర్లపాడు నాగార్జున పబ్లిక్ స్కూలులో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విద్యార్థులు మోడల్ డ్రస్సులు వేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉట్టి కొట్టి, కోలాట నృత్యాలు నిర్వహించారు. ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు.

- చందర్లపాడు

'మీ ఇంటికి మీ భూమి'కి అపూర్వ స్పందన

నందిగామరూరల్: మండలంలోని గోళ్లముడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీ ఇంటికి మీ భూమి గ్రామసభకు రైతుల నుంచి మంచి స్పందన వచ్చింది. దీర్ఘకాలిక భూసమస్యలపై రైతులు 71 అర్జీలు అందచేశారని తహసీల్దార్ శ్రీరామకృష్ణ తెలిపారు. సర్పంచ్ అమరేష్ తిరుపతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ అధికారుల గ్రామసభల ద్వారా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు గాదెల బాబు, టీడీపీ పార్టీ నాయకులు బత్తిన రవి, అమరేష్ , కోటేష్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గోళ్లముడి గ్రామసభలో రైతులతో మాట్లాడుతున్న రెవెన్యూ అధికారులు

రైతు సమస్యలు సత్వర పరిష్కారానికే ...

వీరులపాడు: రైతుల సమస్యల సత్వర పరిష్కారానికే ప్రభుత్వం మీ ఇంటికి మీభూమి కార్యక్రమం ప్రవేశపెట్టిందని తహసీల్దార్ రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ పరమైన ప్రతి సమస్యను మీ ఇంటికి మీ భూమిలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల మాధవి, జిల్లా తెలుగురైతు ఉపాధ్యాక్షుడు దాములూరి మధుసూదనరావు, కాపు సంక్షేమ సంఘం జిల్లా కారదర్శి నిమ్మల రాజేంద్ర, ఎంపీటీసీ సభ్యురాలు కోటేరు శ్రీలక్ష్మి, రైతులు బొజ్జా మాధవరావు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వేల్పుల ప్రశాంతి

చౌకడిపోల్లో పంచదార, కిరోసిన్ ఇవ్వాలి

కంచికచర్లరూరల్: కిరోసిన్, పంచదార చౌక డిపోల ద్వారా పంపిణీ చేయాలని పలువురు సభ్యులు కోరారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో మండల ఆహార సలహా కమిటీ సమావేశం జరిగింది. పలువురు సభ్యులు మాట్లాడుతూ బియ్యం పంపిణీలో ఎలాంటి సమస్యలు లేనప్పటికీ, ప్రజా పంపిణీ వ్యవస్థ నుంచి కిరోసన్, పంచదార ఎత్తివేయటం దారుణమని, వాటిని కూడా కార్డుదారులకు అందేలా చూడాలన్నారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ ఈ అంశం తమ పరిధిలో లేనందున ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, తహసీల్దార్ విజయకుమార్, ఎంపీడీవో వై.పి.రెడ్డి, పీడీఎస్ డీటీ షేక్ ఇస్మాయిల్, ఆర్ఐ నాగుల్‌మీరా పాల్గొన్నారు.



సత్కారం

నందిగామ మార్కెట్ యార్డు చైర్మన్‌గా నియమితుడైన చిరుమామిళ్ల శ్రీనివాసరావును కేసీపీ ప్రతినిధులు సత్కరించారు. శుక్రవారం యార్డులో చిరుమామిళ్లను కలసిన కేసీపీ మేనేజర్ రాజగోపాల్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు కేసీపీ ప్రతినిధులు పాల్గొన్నారు.

(నందిగామ)



మానవహారంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

సమస్యలపై పోరాటం ఆగదు

నందిగామ: విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతున్న ఏఐఎస్ఎఫ్ రానున్న రోజుల్లో మరిన్ని నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టబోతుందని సమైఖ్య జిల్లా కార్యదర్శి పరుచూరి రాజేంద్ర అన్నారు. ఏఐఎస్ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలతో పాటు సమాజంలోని అనేక సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరాటాలు చేస్తుందన్నారు. అనంతరం గాంధీ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలువురు ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నేనే రాజు నేనే మంత్రి
విజయ : లై
మయూరి : జయ జానకి
● కంచికచర్ల..
పీవీఆర్ సినీప్లెక్స్ స్క్రీన్ 1: నేనే రాజు
స్క్రీన్ 2 : జయ జానకి
శ్రీనివాస ఏసీ : లై

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	10 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	10 వరకు	275238	9848824365


మరిడీ మహాలక్ష్మి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


గొల్లముడిలో మంగళ దేవిగా ...


పల్లగిరి త్రిమాతల ఆలయంలో ...


కూడలి గ్రామంలో మహాగణపతికి ప్రత్యేక అలంకరణ

శ్రావణ శుక్రవారంతో ఆలయాలు కిటకిట

నందిగామ: శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని పలు దేవీ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శుక్రవారం ఉదయం నుంచి పట్టణంలోని శుక శ్యామలాంబ, మరిడీ మహలక్ష్మి, వాసవీ అమ్మవారి ఆలయాల్లో భక్తులు పెద్ద యెత్తున పూజలు నిర్వహించారు. వాసవీ మాతకు కరెన్సీ నోట్లతో అలంకరించారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

● **కంచికచర్లరూరల్:** శ్రీ మహలక్ష్మి అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. వందలాది మంది మహిళలు ఈవ్రతంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకుడు నాయుడు, శ్రీ యోగానంద స్వామి, టి.అనసూయ, పెద్దినీడి కోటేశ్వరరావు, బి.విమల, పి.లక్ష్మినారాయణ, లగడపాటి నాగేశ్వరరావు, ఝాన్సీ, పద్మ, భారతి పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

నందిగామరూరల్: మండలంలోని పలు శైవ క్షేత్రాలు జగన్మాత నామస్మరణతో మార్మోగాయి. శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా మూడో శుక్రవారం, గొల్లమూడి శంభులింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతి అమ్మవారికి అర్చకులు రాజోలు సతీష్ శర్మ ఆధ్వర్యంలో పుష్పార్చన, ప్రత్యేక అలంకరణలు, కుంకుమ పూజలు నిర్వహించారు. పల్లగిరిగట్టుపై ఉన్న త్రిమాతల ఆలయంలో అర్చకులు రాజేష్ శర్మ ఆధ్వర్యంలో కనకదుర్గ, కనకమహాలక్ష్మి, జ్ఞాన సరస్వతి అమ్మవార్లకు అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, శ్రీచక్ర నవర్ణార్చన పూజలు జరిగాయి.

దాములూరి కూడలి సంగ మేశ్వర స్వామి ఆలయంలో పార్వతి అమ్మవారికి అర్చకులు శ్రీనివాసశర్మ, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పలు శివాలయాల్లో సంకష్టహర చతుర్థి సందర్భంగా మహాగణపతికి అభిషేకాలు, మూల మంత్ర హోమాలు, గరికతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

చందర్లపాడు: మెక్కలను పెద్దయెత్తున నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జడ్‌పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలపాడు గ్రామంలో వనం మనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రెండు కిలోమీటర్ల మేర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సం రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుంగం శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు బొందలపాటి రామలింగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చనుబండలో ఎంఆర్ వ్యాక్సినేషన్

చాట్రాయి : చనుబండలో అన్ని పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. చనుబండ జిల్లాపరిషత్ హైస్కూల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు, శివారు గ్రామం సూరం పాలెం సీయస్‌ఐ స్కూల్లో మండల టీడీపీ ప్రచార కార్యదర్శి నక్కా రాము ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు చంద్రకుమార్, రత్తయ్య, విజయకుమారి, ఏఎన్ఎమ్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	30	34
వంగ	20	24
బెండ	14	13
పచ్చిమిర్చి	27	27
బజ్జీ మిర్చి	22	22
కాకర	14	15
బీర	12	12
కాలిఫ్లవర్	18	17
క్యాబేజి	16	18
క్యారెట్	49	49
దొండ	12	13
బంగాళ దుంప	13	13
ఉల్లిపాయలు	29	28
గోరు చిక్కుళ్లు	18	20
దోస	12	14
సొరకాయ	6	6
అరటికాయ	7	8
చామ దుంప	26	26
మునగకాయ	5	5
కంద	25	26
బీట్‌రూట్	24	26
కీరదోస	18	20
బీన్స్	48	58
కాప్సికం	48	44
చిలకడ దుంప	22	22


అధ్వానంగా గొట్టుముక్కల వెళ్లే రోడ్డు

కంచికచర్ల - గొట్టుముక్కల

రహదారి అధ్వానం

కంచికచర్ల: కంచికచర్ల నుంచి గొట్టుముక్కల వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. తారుపోవటంతో రోడ్డుపై పలుచోట్ల గుంతలు పడ్డాయి. ద్విచక్ర వాహనదారులు నరకం చూస్తున్నారు. ప్రతిరోజూ ఒకరిద్దరు మోటారు సైక్లిస్టులు కిందపడి గాయాల పాలవుతున్నారు. దీనికితోడు వర్షాకాలంలో ఈ రోడ్డు తటాకంలా మారుతుంది. ముఖ్యంగా పట్టణంలో రెండు వైపుల ఉన్న ఇళ్ల ముందు మెరక చేయటంతో రోడ్డు లోతట్టుగా తయారైంది. వర్షపు నీరు డ్రైనేజీలోకి వెళ్లే మార్గం లేక రోడ్డుపైనే నిలబడుతున్నాయి. దీంతో తారు రోడ్డు నామరూపాలు లేకుండా దెబ్బతింటుంది. ఈ రోడ్డును బాగు చేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాం
రవికుమార్, పంచాయతీరాజ్ ఏఈ

దీనిపై పంచాయతీరాజ్ ఏఈ రవికుమార్ మాట్లాడుతూ 3.5 కిలోమీటర్ల పొడవైన ఈరోడ్డు అభివృద్ధికి ప్రతిపాదనలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపామన్నారు. పట్టణం పరిధిలో ఒక కిలోమీటరు సిమెంట్ రోడ్డు, మిగతా 2.5 కిలోమీటర్లు తారు వేసేందుకు 1.20 కోట్ల రూపాయలు అవసరమన్నారు. జల వనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నారు.

ఆహార భద్రతపై అప్రమత్తత అవసరం

● ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ: ఆహార భద్రత విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆహార భద్రతపై సమీక్షా సమావేశం జరిగింది.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ఆమె మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థతోపాటు నకిలీ సరుకు అమ్మకాలపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.శ్రీరామకృష్ణ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



కాల్వల్లో పూడికతీత పనుల పరిశీలన

అంటురోగాలు ప్రబలకుండా ప్రతిఒక్కరూ ఇళ్లముందు పరిసరాల శుభ్రత, మురుగు కాల్వల్లో నీరు పారుదల అయ్యేలా చూసుకోవాలని తక్కెళ్లపాడు సర్పంచ్ మార్కపూడి వీరాస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సర్పంచ్ వీరాస్వామి పర్యవేక్షణలో 3, 6 వార్డుల్లో 250 మీటర్ల పొడవున కాల్వల్లో పూడిక తీత, పారుదల కాని కాల్వలలో ప్రొక్లెయిన్‌తో తీయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు. **- నందిగామరూరల్**


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

రేషన్ పంపిణీలో లోపాలుంటే చెప్పండి

వీరులపాడు: రేషన్ పంపిణీ, మధ్యాహ్న భోజనానికి సంబంధించి లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండల అహార సలహా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పంపిణీ సక్రమంగా జరగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి లోపాలున్నా అమృతహస్తంపై సమస్యలున్నా ఆహార సలహా సంఘం దృష్టికి తీసుకురావాలని అధికారులు చెప్పారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రాజకుమారి, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీపీ జయపాల్, ఏఎంసీ డైరెక్టర్ వీలాసాగరపు మల్లికార్జునరావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి యర్రగుంట కృష్ణారావుతోపాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నువముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ


18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

		17) ఎ	27) ఎ	37) సి	47) డి
1) సి	9) బి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
2) బి	10) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
3) ఎ	11) సి	20) బి	30) ఎ	40) సి	50)డి
4) డి	12) ఎ	21) ఎ	31) ఎ	41) బి	51) సి
5) బి	13) సి	22) ఎ	32) సి	42) సి	52) సి
6) ఎ	14) బి	23) ఎ	33) డి	43) బి	53) సి
7) డి	15) డి	24) సి	34) బి	44) సి	54) బి
8) సి	16) డి	25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**‌ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

సినిమాలు

కమల	: లై
నటరాజ్ ఏసీ	:జయ జానకీ నాయక
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,010 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,600 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,600 (కేజీ)

వైభవంగా కుంకుమ పూజలు

పెనుగంచిప్రోలు: మండలంలోని ముండ్లపాడులోని రామాలయం వద్ద గ్రామస్థులు, నవరసత సేవా పౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. మహాలక్ష్మీ అమ్మవారి చిత్రపటాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మందిరంపై ఉంచి సామూహిక కుంకుమ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలుకు చెందిన కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రధాన అర్చకుడు పరాంకుశం సీతారామాచార్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


సాముహిక కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

విఘ్నేశ్వరస్వామికి విశేష పూజలు

జగ్గయ్యపేట: పట్టణంలో బంగారపు కొట్ల సెంటర్‌లో ఉన్న స్వయంవ్యక్త విఘ్నేశ్వర స్వామికి సంకష్టహర చతుర్ధిని పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు. ప్రాతః కాలంలో ప్రత్యేక అభిషేకాలు అనంతరం గరిక, పుష్పాలు, అరటిపండ్లతో అలంకరణ గావించారు. దేవస్థాన అర్చకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. బంగారపు వ్యాపారులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


విశేషాలంకరణలో శ్రీ విఘ్నేశ్వరస్వామి

అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన


మంటలను ఆర్పే విధానంపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అగ్నిమాపక సిబ్బంది

జగ్గయ్యపేట: స్థానిక ఆర్‌సీఎంయూపీ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన చర్యలను ప్రదర్శనపూర్వకంగా వివరించారు. ఫైరింజర్, ఫైర్ మిస్ట్ వాహనం ద్వారా ఇరుకువీధుల్లో ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఫైరాఫీసర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించారు.

సరైన మార్గంలో నడిపించేవాడే నాయకుడు


విద్యార్థులతో మాట్లాడుతున్న నితిన్‌కుమార్

జగ్గయ్యపేట: తాను నమ్ముకున్న వారిని సరైన మార్గంలో నడిపించేవాడే నిజమైన నాయకుడని మద్రాస్ కాలేజ్ ఆఫ్ సోషల్ వర్క్ విద్యార్థి ఎన్.నితిన్‌కుమార్ చెప్పారు. స్థానిక ఎస్జీస్ కళాశాలలో శుక్రవారం నాయకత్వ లక్షణాలపై విద్యార్థులకు నిర్వహించిన సెమినార్‌లో నితిన్ మాట్లాడారు. నాయకత్వ లక్షణాలు అభివృద్ధి పరుచుకోవటం ఎలాగో తెలిపారు. వివిధ ఉద్యోగాల్లో టీం లీడర్లగా రాణించడానికి కావల్సిన లక్షణాలను వివరించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ లతా మంగతాయారు, జీడీవీ ప్రసాద్, ఎస్ఎం హసీం తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది గంటల విద్యుత్ ఇవ్వండి

విస్సన్నపేట : వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో బోర్లు క్రింద వేసిన వరినాట్లు ఎండిపోతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయాలని రైతుక్లబ్ కన్వీనర్ దమ్మలపాటి సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కేవలం 7గంటలుమాత్రమే వ్యవసాయ విద్యుత్ ఇస్తున్నారని తెలిపారు. కరెంటులేక పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలో 9గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందజేస్తే పంట బతుకుతుందన్నారు. స్థానిక విద్యుత్‌శాఖ అధికారులకు వినతిపత్రం అందజేసిన సాంబశివరావు, జిల్లా కలెక్టర్‌కు కూడా వినతి పత్రాన్ని పంపారు.

అదుపులోనే జ్వరాలు

వత్సవాయి : మండలంలోని పెద్దమోదుగపల్లి గ్రామంలో జ్వరాలు అదుపులో ఉన్నాయని పీహెచ్‌సీ వైద్యాధికారి సుష్మ తెలిపారు. శుక్రవారం 25 మందికి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయగా నెగిటివ్ రిజల్ట్స్ వచ్చాయని, ప్రతి రోజు సాయంత్రం వరకు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు.

'మీ ఇంటికి-మీ భూమి'



మండలంలోని గండ్రాయి, బూచవరం గ్రామాల్లో మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు నిర్వహించారు. డీటీ కొండలరావు మాట్లాడుతూ భూ రికార్డులను పరిరక్షించుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు ఈ-పాస్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్వో ఏలూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **- జగ్గయ్యపేటరూరల్**

ఘన సన్మానం



మండలంలోని ముచ్చింతాలలోని ఎంపీయూపీ పాఠశాలలో పనిచేసి జిల్లాలోని పలు పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు గ్రామానికి చెందిన మైత్రీవనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. దాదాపు ఆరు సంవత్సరాల పాటు ఇదే పాఠశాలలో పనిచేసి పాఠశాల అభివృద్ధికి చేసిన వారి సేవలను కొనియాడారు. సర్పంచ్ చవల రామారావు, మైత్రీవనం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పొన్నం నరసింహారావు, నూకవరపు వెంకట నారాయణ, సముద్రాల వెంకటేశ్వరరావు, వాస్తు సిద్ధాంతి చల్లాల శివాజీ, జరబన మురళి, పద్మాల సత్యంబాబు, పద్మాల వెంకటేశ్వరరావు, హెచ్ఎం లింగయ్య, నవీన్ పలువురు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. **- పెనుగంచిప్రోలు**

అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు


మాట్లాడుతున్న ఎంపీపీ వెల్ది జ్యోతి, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాసరావు

పెనుగంచిప్రోలు: మండలంలోని సుబ్బాయిగూడెం, కొళ్లికొళ్ల గ్రామాలకు పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు రూ. 77.50 లక్షల నిధులు మంజూరు చేశారని ఎంపీపీ వెల్ది జ్యోతి, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాస్‌లు తెలిపారు. కొళ్లికొళ్లలో రెండువాగులపై బ్రిడ్జిలు నిర్మించడానికి రూ.30 లక్షలు, సుబ్బాయిగూడెం గ్రామానికి సమీపంలో రెండు వాగులపై బ్రిడ్జిలు ఏర్పాటు చేయడానికి రూ.30లక్షలు, కొళ్లికొళ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణానికి పది లక్షలు, సుబ్బాయిగూడెం గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి రూ.7.50లక్షల నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. రెండు గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి ఉమాకు, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాంలకు ఎంపీపీ వెల్ది జ్యోతి, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాస్, కొళ్లికొళ్ల టీడీపీ అధ్యక్షుడు నంబూరు విశ్వనాథం, సుబ్బాయిగూడెం టీడీపీ ప్రముఖులు కోయా వాసుదేవరావు, బొల్లం వెంకట నారాయణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇన్‌చార్జి చైర్మన్‌కు అభినందనల వెల్లువ

జగ్గయ్యపేట: ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ అక్బర్‌ను పలు సంఘాలు అభినందించాయి. ముస్లిం మైనార్టీ ప్రముఖులు మదార్‌సాహెబ్, బాబుసాహెబ్ తదితరుల ఆధ్వర్యంలో, ఎన్ సుబ్బారావు, మహేష్, అకుల బాజీల నేతృత్వంలో శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి సభ్యులు పూలమాలలువేసి, దుస్సాలువాలతో అక్బర్‌ను సత్కరించారు.



ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్‌ను అభినందిస్తున్న ముస్లింలు, కృష్ణదేవరాయ సేవా సమితి ప్రతినిధులు

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 12వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 12వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనే రాజు..నేనే మంత్రి
తిరుమల - లై
సత్యనారాయణ - జయ జానకి నాయక
మినీసత్యనారాయణ - దర్శకుడు

వలసపల్లి బ్రిడ్జి పనుల పరిశీలన

ముసునూరు : 'వలసపల్లి వంతెన నిర్మాణంలో నిర్లక్ష్యం' శీర్షికతో ఆంధ్రజ్యోతి ఇటీవల వచ్చిన కథనానికి ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు. కృష్ణా-పశ్చిమగోదావరి జిల్లాలను కలుపుతూ వలసపల్లి వద్ద తమ్మిలేరుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.బిసీతారామ్, టీడీపీ నాయకులు కొల్లి గంగారామ్, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు గద్దెం ^ఘుబాబు తదితరులు పరిశీలించారు.

ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్, వర్క్ ఇంజినీర్ సర్వేష్ రెడ్డిలను పనులు ఆలస్యం అవ్వడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్, వర్క్ఇంజినీర్‌లకు ఆయన సూచించారు. హైలెవల్ బ్రిడ్జిపై 11 కె.వి విద్యుత్ తీగలు చేతి కందే విధంగా ప్రమాదకరంగా ఉన్నాయని, వీటిని వెంటనే తొలగించాలని వలసపల్లి సర్పంచ్ కొండపల్లి యాకోబు, వైసీపీ నాయకులు దారగంటి సుబ్బారావు, సొసైటీ అధ్యక్షులు దేవినేని సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు జడ్పీటీసీ దృష్టికి తీసుకువచ్చారు. కాంట్రాక్ట్‌లో భాగంగానే విద్యుత్‌లైను మార్పుకు రూ.1.40 లక్షలతో ఎస్టిమేట్ వేయటం జరిగిందని, ఈ పనులను వెంటనే ప్రారంభించాలని వర్క్ ఇంజినీర్‌కు సూచించారు. బ్రిడ్జి నిర్మాణాన్ని నాణ్యతాప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షులు మందలపు రాధాకృష్ణ, గ్రామపార్టీ అధ్యక్షులు సురేంద్ర, తమ్మిలేరు ఇరిగేషన్ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరావు


జగన్ దిష్టిబొమ్మకు ఉరి వేసి, అనంతరం దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

జగన్ దిష్టిబొమ్మకు ఉరి, దహనం

ముసునూరు : సీఎం చంద్రబాబును నడిరోడ్డుపై ఉరివేయాలన్న ప్రతిపక్ష నేత జగన్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గుడిపాడు టీడీపీ నాయకులు మూడు రోడ్ల సెంటర్లో జగన్ దిష్టిబొమ్మకు ఉరి వేసి, దహనం చేసి నిరసన తెలిపారు. జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొల్లిగంగారామ్, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గద్దె రఘుబాబు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మందలపు రాధాకృష్ణ తదితరులు మా ట్లాడుతూ నంద్యాల ఉపఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలు అవుతుందనే భయంతోనే జగన్ మతిభ్రమించి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నాడని విమర్శించారు. గుడిపాడు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కుర్చీలను అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అంగన్‌వాడీలకు కుర్చీలు వితరణ

ముసునూరు : రమణక్కపేటలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు ఆర్య వైశ్య సంఘం వితరణగా ఇచ్చిన 50 కుర్చీలను జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.బి. సీతారామ్, సొసైటీ అధ్యక్షులు రంగు ఆంజనేయులు, గ్రామపార్టీ అధ్యక్షులు రంగు వెంకటేశ్వరరావు శుక్రవారం అంగన్‌వాడీ కార్య కర్తలకు అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దుర్గాభవానీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్టుషాపుల నివారణకు సహకరించాలి

ముసునూరు : గ్రామాల్లో బెల్టుషాపులను పూర్తిస్థాయిలో నివారించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని మండల స్పెష లాఫీసర్ వి.ఎస్.సత్యనారాయణ అన్నారు. వేల్పుచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో బెల్టుషాపుల నివారణపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బెల్టుషాపులు నివారించాలంటే గ్రామస్థుల సహాయ సహకారాలు అవసరమన్నారు. సర్పంచ్ మేరుగు తేరేజమ్మ, ఎంపీడీవో పార్థసారథి, ఎక్సైజ్ ఎస్సై, గ్రామస్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సత్యనారాయణ

చనుబండలో ఎంఆర్ వ్యాక్సినేషన్

చాట్రాయి : చనుబండలో అన్ని పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. చనుబండ జిల్లాపరిషత్ హైస్కూల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు, శివారు గ్రామం సూరం పాలెం సీయస్ఐ స్కూల్లో మండల టీడీపీ ప్రచార కార్యదర్శి నక్కా రాము ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు చంద్ర కుమార్, రత్తయ్య, విజయకుమారి, ఏఎన్ఎమ్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మీఇంటికి మీభూమిలో అర్జీలు

చాట్రాయి : మండలంలోని కోటపాడు, చీపురుగూడెం గ్రామాల్లో శుక్రవారం మీఇంటికి మీభూమి గ్రామసభలు నిర్వహించారు. మీఇంటికి మీభూమి ఉద్దేశాల గురించి తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగంరైతులకు వివరించారు. కోటపాడులో 83 మంది, చీపురుగూడెంలో 61మంది రైతులు దరఖాస్తులు అందజేశారు. సర్పంచ్ ఘంటసాల మన్మథరావు, ఎంపీటీసీ సభ్యురాలు బోబత్తుల మాధవి, తెలుగుదేశం నాయకులు మంచిన పూర్ణచంద్రరావు, బొట్టువిజయచౌదరి, చీకటి చెన్నారావు, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

తొమ్మిది గంటల విద్యుత్ ఇవ్వండి

విస్సన్నపేట : వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో బోర్ల క్రింద వేసిన వరినాట్లు ఎండిపోతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయాలని రైతుక్లబ్ కన్వీనర్ దమ్మలపాటి సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 7గంటలుమాత్రమే వ్యవసాయ విద్యుత్ ఇస్తున్నారని తెలిపారు. కరెంటులేక పలు ఇబ్బం దులు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలో 9గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందజేస్తే పంట బతుకుతుందన్నారు. విద్యుత్‌శాఖ అధికారు లకు వినతిపత్రం అందజేసిన సాంబశివరావు, కలెక్టర్‌కు కూడా పంపారు.

తాతకుంట్ల మాజీ సర్పంచ్ మృతి

విస్సన్నపేట : తాతకుంట్ల గ్రామ మాజీసర్పంచ్ దమ్మలపాటి చెన్నారావు శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. చెన్నారావు తాతకుంట్ల గ్రామ పంచాయతీకి 1988 నుండి 1993 వరకు గ్రామసర్పంచ్‌గా పనిచేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. చెన్నారావు మృతిపట్ల గ్రామ ప్రముఖులు ఎన్.టి.వెంకటేశ్వరరావు, వీరమాచినేని అమరేంద్ర ప్రసాద్, కృష్ణప్రసాద్, దమ్మలపాటి సాంబశివరావు, సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ సభ్యులు ఎల్.మాధవరావు, మాజీ సర్పంచ్ సిహెచ్ వెంకటేశ్వరరావు (గోపాల్) కె.రంగారావు తదితరులు సంతాపం తెలిపారు.

పత్తిసాగులో మెలకువలపై శిక్షణ

విస్సన్నపేట : పుట్రేలశివారు రామానగరంలో పత్తిపంట సాగుపై రైతులకు శిక్షణా శిబిరం నిర్వహించారు. విజయవాడ రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ కె.ఉషశ్రీ, ఏవో చాముండేశ్వరి, రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. పత్తిపంటలో సమగ్ర సస్య రక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. పత్తిపంటను పరిశీలించారు. ఆత్మా బీటీఎం విక్రమ్, ఏటీఎం రాము, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

చనుబండలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

చాట్రాయి : శ్రావణశుక్రవారం సందర్భంగా చనుబండ శ్రీకోదండరామస్వామి దేవస్థానం ఆవరణలో సత్య సాయి భజనమండలి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. సత్యసాయిభజనమండలి కన్వీనర్ జంగాల శ్రీనివాసరావు సభ్యులు వనమాకేశవరావు, హేమసుందర్‌రావు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయగా అన్ని గ్రామాల్లో అన్నిగృహాల్లో వరలక్ష్మి వ్రతాలు ఆచరించారు.



విస్సన్నపేటలో

పట్టణంలోని కనకదుర్గాదేవి అమ్మవారు శుక్రవారం వరలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.


డ్రైనేజీ పూడికతీత పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఈవోపీఆర్డీ తదితరులు

పారిశుధ్యం మెరుగుకు చర్యలు

ముసునూరు : గ్రామాల్లో పారిశుధ్య మెరుగుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రణాళికబద్ధంగా పనులు చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో కె.పార్థసారథి, ఈవోపీఆర్డీ శంకర్‌రావు అన్నారు. ముసునూరు సర్పంచ్ రేగుల గోపాలకృష్ణ, రమణక్కపేట సర్పంచ్ జుజ్జునూరివెంకమ్మ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో జరుగుతున్న డ్రైనేజీ పూడికతీత పనులతో పాటు పారిశుధ్యం మెరుగుకు చేపట్టిన పలు పనులను శుక్రవారం పరిశీలించారు. చెత్తసేకరించి సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ సెంటర్‌కు తరలిస్తున్నామన్నారు. రమణక్కపేట గ్రామంలో అస్తవ్యస్తంగా వున్న పారిశుధ్యాన్ని మెరుగు పరిచేందుకు ప్రణాళికబద్ధంగా పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

వంకాయ- రూ.19	చామదుంప - రూ.27
బెండ - రూ.13	ఉల్లిపాయలు - రూ.30
బీర - రూ.12	క్యారెట్ - రూ.51
టమాట - రూ.31	దొండ - రూ.15
పచ్చిమిర్చి - రూ.28	కంద - రూ.28
బంగాళదుంప - రూ.16	కాకర - రూ.16

విద్యుత్ సరఫరా నిలిపివేత నేడు

ముసునూరు : మండలంలోని నాలుగు సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 8గంటల నుండి 12 గంటల వరకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రమణక్కపేట ట్రాన్స్‌కో ఏఈ రమేష్‌బాబు తెలిపారు. రమణక్కపేట, చెక్కపల్లి, గుడిపాడు, బాసవరప్పాడు గ్రామాల్లోని సబ్‌స్టేషన్‌ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

'మీ సేవ'లు బాగుండాలి

అవకతవకలకు పాల్పడితే చర్యలు : ఆర్డీవో హెచ్చరిక

నూజివీడు : సర్టిఫికెట్ల జారీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో చెరుకూరి రంగయ్య హెచ్చరించారు. కేటాయించిన మీసేవా కేంద్రాల నిర్వహణను బినామీలకు అప్పగిస్తే వారు జరిపే అవకతవకలకు యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆర్డీవో స్పష్టం చేశారు. మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో శుక్రవారం ఆర్డీవో సమీక్షా సమావేశం నిర్వహించారు.

డివిజన్‌లో ప్రస్తుతం పని చేస్తున్న 93 మీసేవా కేంద్రాల నిర్వాహకులు, నూతనంగా మంజూరైన 118 మీసేవా కేంద్రాల నిర్వాహకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆర్డీవో మాట్లాడుతూ మీసేవా కేంద్రాలంటే ప్రభుత్వ కేంద్రాలు కాదని, ప్రజలకు సేవ చేయటానికి ఏర్పాటు చేసిన కార్యాలయాలనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రజ లతో మర్యాద పూర్వకంగా మెలగాలని, దురుసుగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. సర్టిఫికెట్ల జారీకి , దరఖాస్తుతో పాటు జతచేసే డాక్యుమెంట్ల స్కానింగ్ కు అధికంగా డబ్బులు వసూలుచేస్తున్నారనే ఫిర్యా దులు అందుతున్నాయని, అలా చేస్తే ఆయా కేంద్రాల లైసెన్సు రద్దు చేయటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజును మాత్రమే వసూలు చేయాలని, ప్రతి మీసేవా కేంద్రం వద్ద ఏ సర్టిఫికెట్‌కు ఎంత డబ్బులు చెల్లించాలో వివరాలు తెలుపుతూ నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మీ సేవా కేంద్రాలను తరచూ తనిఖీ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. దరఖాస్తులను అప్‌లోడ్ చేసేటప్పుడు తప్పనిసరిగా ఫోన్‌నంబర్‌ను నమోదు చేయాలని సూచించారు. మీసేవాకేంద్రాల నిర్వాహకులందరూ కేంద్రంలో ఉన్న సమయంలో ఐడీకార్డులు ధరించి ఉండాలన్నారు. ఏదైనా దరఖాస్తుకు సంబంధించిన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేసేటప్పుడు మొదటి ఐదుపేజీలు ఉచితంగా అప్‌లోడ్ చేయాలని, తరువాత ప్రతిపేజీకి రూ.2లు మాత్రమే వసూలు చేయాలన్నారు. కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. మీసేవా కేంద్రాల జిల్లాకో ఆర్డినేటర్‌లు వీరభద్రం, ఏపీఆన్‌లైన్‌కు చెందిన రాకేష్, ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

రుణాలిచ్చి బ్యాంకర్లు సహకరించాలి

చాట్రాయి : ప్రణాళిక ప్రకారం రుణాలిచ్చి పేదల ఆర్థికాభివృద్ధికి సహకరించాలని ఎమ్డీవో లలితకుమారి బ్యాంకర్లను కోరారు. మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఎమ్డీవో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ 100, బీసీ కార్పొరేషన్ 65, కాపు కార్పొరేషన్ 80, ఎస్టీ కార్పొరేషన్ నాలుగు, మైనార్టీ కార్పొరేషన్ మూడు మొత్తం 252 యూనిట్లు మండలానికి కేటాయించారన్నారు. మండల రుణ కమిటీ సభ్యుడు, జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మందపాటి బసవారెడ్డి మాట్లాడుతూ విస్సన్నపేట ఇండియన్ బ్యాంకుకు కేటాయిస్తున్నా ఇవ్వకపోవడం వల్ల మురిగిపోతున్నాయని, ఆ రుణాలను చాట్రాయి మండలంలోని బ్యాంకులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. బ్యాంకు అధికారులు అంగీకరించడంతో స్థానిక బ్యాంకులకు మార్పుచేస్తూ తీర్మానించారు. జడ్పీటీసీ దేశిరెడ్డి రాఘవరెడ్డి, చాట్రాయి ఎస్‌బీఐ మేనేజరు ప్రతాప్‌కుమార్, సప్తగిరి మేనేజరు అనిల్‌కుమార్, కేడీసీసీ బ్యాంకు అధికారి ఏసుదాస్, మండల రుణ కమిటీసభ్యులు మరిడి వెంకటేశ్వరరావు, రామదాసు, షేక్‌మౌలాలీ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలు నిరోధించాలి

ఆగిరిపల్లి : ఈదర జడ్పీ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవాలని పాఠశాల ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం ఆగిరిపల్లి ఎస్సైకి వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో వాచ్‌మెన్‌లేని కారణంగా మందుబాబుల అడ్డాగా మారిందని, అసాంఘికశక్తులు పాఠశాలలో టాయ్‌లెట్లను ధ్వంసం చేస్తున్నారని వాపోయారు. ఇటీవల మధ్యాహ్నం భోజన పథకం బియ్యం కూడా దొంగిలించుకుపోయారని చెప్పారు. సీసీ కెమెరాను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన రక్షణ కల్పించాలని ఎస్ఎంసీ ఛైర్మన్ ముల్లంగి రాంబాబు సామాజిక కార్యకర్త అయ్యంకి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఎస్సై ఎం.లక్ష్మణ్‌ను కోరారు.

మిలియన్ మార్చ్ ర్యాలీని విజయవంతం చేయాలి

ఆగిరిపల్లి : కాంట్రీబ్యూటరీ పింఛన్ స్కీం రద్దు చేయాలన్న డిమాండ్‌తో సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో ప్రభుత్వ ఉద్యోగులు నిర్వహించే మిలియన్ మార్చ్ ర్యాలీని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రీబ్యూటరీ పింఛన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మండల మహిళా నాయకత్వం పిలుపునిచ్చింది. మహిళానేతలు పలుగ్రామాల్లో వివిధశాఖల ప్రభుత్వ ఉద్యోగులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ర్యాలీకి పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి షాజితాబేగం, సహ అధ్యక్షులు బి.సునీత, ఉపాధ్యక్షులు ఎం.సుహాసిని, లావణ్య, కార్యదర్శి శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో మీ ఇంటికి మీభూమి

నూజివీడు రూరల్ : మీఇంటికి మీభూమి కార్యక్రమంలో అన్ని రకాల భూసమస్యల పరిష్కారంతో పాటు ఆధార్‌నంబర్‌తో అను సంధానం చేయడం ముఖ్య ఉద్దేశమని తహసీల్దార్ డి.వనజాక్షి అన్నారు. గొల్లపల్లి, బత్తులవారిగూడెం గ్రామాల్లో శుక్రవారం మీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. గొల్లపల్లి లో పట్టాదార్ పాస్‌పుస్తకాల కోసం పది అర్జీలు, అడంగల్ సవరణ కోసం 15 అర్జీలు, భూసర్వేకోసం ఒక అర్జీరాగా, బత్తులవారి గూడెంలో పట్టాదార్ పాస్‌పుస్తకం కోసం 24 అర్జీలు, అడంగల్ సవరణ కోసం 43 అర్జీలు అందాయని తహసీల్దార్ వనజాక్షి తెలిపారు. సర్వేయర్ రవీంద్ర, ఆర్ఐ అనిల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



దిగవల్లి పాఠశాల క్రీడాప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఏపీవో రామారావు

జడ్పీ పాఠశాలల్లో ఆట స్థలాల అభివృద్ధి

నూజివీడు రూరల్ : మండలంలోని క్రీడాప్రాంగణాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీవో జె.రామారావు తెలిపారు. దిగవల్లి గ్రామంలో క్రీడా ప్రాంగణం అభివృద్ధి పనులను ఏపీవో జె.రామారావు పరిశీలించారు. గొల్లపల్లి, మీర్జాపురం, దిగవల్లి, అన్నవరం, యనమదల, పల్లెర్లమూడి పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



నోటు పుస్తకాలను అందజేస్తున్న మూల్పూరి లక్ష్మణస్వామి

దాతల సహకారం అభినందనీయం

నూజివీడు రూరల్ : మూల్పూరి చారిటబుల్‌ట్రస్ట్, రోటరీక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో నోటుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మూల్పూరి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మూల్పూరి లక్ష్మణస్వామి, రోటరీ క్లబ్ అధ్యక్షులు మల్లిశెట్టిశ్రీనివాసరావు శుక్రవారం నిర్వహించారు. యానాదికాలనీ ఎంపీయూపీ పాఠశాల, అజరయ్యపేటలోని ఎంపీయుపీ పాఠశాల భవిత కేంద్రంలో 170మంది విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్సిళ్ళు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బసవా రేవతి మాట్లాడుతూ దాతల సహకా రం అభినందనీయమన్నారు. వైస్ ఛైర్‌పర్సన్ బసవారేవతి, అన్నే మమత, కో-ఆప్షన్‌సభ్యులు బసవా భాస్కర్‌రావు, అన్నేనాని, పైడి అనిల్‌కుమార్, కొమరగిరి పెద వెంకటేశ్వరరావు, బోయపాటి అంజిబాబు, కౌన్సిలర్లు కాలిసురేష్‌బాబు, రూత్‌మెర్సీ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్

నూజివీడు రూరల్ : మండలంలోని దిగవల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కొత్తూరు, కొన్నంగుంట రేగుంట, మీర్జాపురం గ్రామాల్లోని పిల్లలతో పాటు కుమార్ స్కూల్ విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. డాక్టర్ అరుణశ్రీ , దిగవల్లి, గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కుమార్‌స్కూల్ ప్రిన్సిపల్ పి.వి.కుమార్ పాల్గొన్నారు.

మీఇంటికి మీభూమిలో ఆరు దరఖాస్తులు

ఆగిరిపల్లి : మూడో విడత మీఇంటికి మీభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బొద్దనపల్లి, సింహాద్రిఅప్పారావుపేట గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామసభల్లో ఆరు అర్జీలు వచ్చాయని తహసీల్దార్ ఉమామహేశ్వరరావు చెప్పారు. ఈ రెండుగ్రామాల్లో ఏడుగురు రైతులకు పట్టాదార్‌పాస్‌పుస్తకాలు, ఆరుగురు కౌలురైతులకు రుణ అర్హత పత్రాలు అందజేశారు. నూజివీడు ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ పాల్గొని గ్రామాల్లో బెల్టుషాపుల నియంత్రణకు గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఈవో జోగిరాంబాబు, ఆర్ఐ టి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల తనిఖీ

ఆగిరిపల్లి : అడవినెక్కలం ఎన్‌ఆర్ఐ పెట్రోల్ బంకును శుక్రవారం ఆగిరిపల్లి తహసీల్దార్ సిహెచ్ ఉమామహేశ్వరరావు సిబ్బందితో తనిఖీ చేశారు. పెట్రోల్‌బంకులో కొలత, స్టాకు వివరాలు పరిశీలించారు. అనంతరం స్థానిక భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ కంపెనీ గోదామును అవుట్ లెట్‌ను షోరూమ్‌ను తనిఖీ చేసి తగుసూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పి.విజయలక్ష్మి, వీఆర్వో ప్రసాద్ పాల్గొన్నారు.

వలసపల్లిని రెవెన్యూ గ్రామంగా ప్రకటించాలి

ముసునూరు : వలసపల్లి గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటించడంతో పాటు స్మశాన వాటిక స్థలాన్ని వెంటనే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కె.బి.సీతారామ్‌కు వలసపల్లి సర్పంచ్ కొండపల్లి యాకోబు, సొసైటీ అధ్యక్షులు దేవినేని సుబ్రహ్మణ్యేశ్వరరావు, గ్రామస్థులు అర్జీ అందజేశారు. గుళ్ళపూడి, వలసపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ లు ఊరకర్ణం, వల్లీశాంతకుమారి, యాకోబు అధ్యక్షతన మీఇంటికి మీభూమి గ్రామసభలను నిర్వహించారు. వలసపల్లిని రెవెన్యూ గ్రామంగా ప్రకటించేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని, సర్వే కూడా చేశారని పేర్కొన్నారు. శ్మశాన వాటికకు స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామన్నారు. వెంటనే ఈ రెండుసమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు పట్టాదార్‌పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. భూసమస్యలపై 121 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. పట్టాదార్‌పాస్‌పుస్తకాల మంజూరుకు 30అర్జీలు, అడంగల్ సవరణకు 81 అర్జీలు, ఆధార్ అనుసంధానానికి ఒక అర్జీ, సర్వే నిమిత్తం మూడు అర్జీలు, ఇతర సమస్యలపై ఆరు అర్జీలు వచ్చాయన్నారు. టీడీపీ నాయకులు గద్దెరఘుబాబు, సురేంద్ర, వీఆర్వో పద్మావతి, ఆర్ఐ మరియన్న తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ జీపు వేలం 24న

నూజివీడు రూరల్ : నూజివీడు ఐసీడీఎస్ కార్యాలయ జీపును ఈనెల 24వ తేదీ బహిరంగవేలం వేయనున్నట్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు నూజివీడు సీడీపీవో జి.మంగమ్మ తెలిపారు. ఐసీడీఎస్ కార్యాలయ జీపు నెం.ఏపీ16డి0392 మోడల్ (1990)ఎక్కడ ఉన్నది అక్కడే బహిరంగ వేలం వేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కనీస మద్ధతు ధర రూ.35 వేలని, ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీలోగా కార్యాలయం పనిదినాల్లో దరఖాస్తు పొందటానికి రూ.500లు డిమాండ్ డ్రాఫ్టును ఛైల్డ్‌డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్, ఐసీడీఎస్ ప్రాజెక్టు నూజివీడుకు ఆధార్ కార్డు జిరాక్స్‌ను జత చేసి ఈనెల 23వ తేదీ సాయంత్రంలోగా అందజేయాలన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా వాహన రుణమేళా

నూజివీడు టౌన్ : బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో ప్రజల వద్దకే బ్యాంకుసేవలు పథకంలో భాగంగా శుక్రవారం నూజివీడు పట్టణంలో వాహన రుణ మేళా నిర్వహించారు. మేనేజరు ఫణేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒక్కొక్క గ్రామంలో బ్యాంకు సేవల పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు. అసిస్టెంట్ మేనేజరు ఎం.రవికాంత్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

నూజివీడులో సీసీ కెమెరాల నిఘా

నూజివీడు టౌన్ : సీసీ కెమెరాల నిఘాలో నూజివీడు పట్టణాన్ని ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లుడిఎస్పీ వి.శ్రీనివాసరావు అన్నారు. నూజివీడు బస్టాండు ఎదుట, ప్రధాన కూడళ్ళు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రధానంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేరాలు జరిగిన వెంటనే నిందితులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు నిఘా ఉపయోగ పడుతుందన్నారు. అపార్ట్‌మెంట్‌లు, ప్రధాన కార్యాలయాలు, బ్యాంకులు, ఇతర సంస్థల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల రక్షణ మరింత పటిష్ఠంగా ఉండటంతో పాటు అనుమానితులను ఎప్పటికప్పుడు గుర్తించి జాగ్రత్తలు తీసుకునేందుకు అవకాశం ఉంటుం దన్నారు. వర్తక వ్యాపార సముదాయాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

కల్లుగీత కార్మికుల సంక్షేమానికి కృషి

నూజివీడు రూరల్ : కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ మురళీధర్ అన్నారు. ఎక్సైజ్ స్టేషన్‌పరిధిలోని 40 మంది కల్లుగీత కార్మికులకు శుక్రవారం గుర్తింపు కార్డులు జారీ చేశారు. కల్లుగీత కార్మికులకు బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం ఉచితంగా కల్పించటం జరుగుతుందన్నారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఏఈఎస్ డాక్టర్ రమణమూర్తి, నూజివీడు సీఐ జె.శ్రీనివాస్, ఎస్సై దుర్గాప్రసాదరావు, కల్లుగీత కార్మికులు, ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి




ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
● శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర - నేనేరాజు నేనే మంత్రి
న్యూప్యాలెస్ - నిన్నుకోరి
శ్రీకృష్ణా - లై
వెంకట్రామా - జయ జానకి నాయక

నూరుశాతం రుణాలు అందించాలి

తిరువూరు: వివిధ కార్పొషన్లద్వారా రుణం కోసం ధరఖాస్తుచేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించేలా బ్యాంక్ అధికారులు శ్రద్ధ చూపించాలని మున్సిపల్ కమిషనర్ జి.రఘుకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లలో ఋణాల మంజూరుపై బ్యాంక్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిట్ల ఎంపికలో, క్షేత్రస్థాయిలో యూనిట్ల ఏర్పాటు తదితర అంశాలపట్ల బ్యాంక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణంలో అమలు కానున్న జి ప్లస్3 గృహాల నిర్మాణంలో లబ్ధిదారుడికి రుణం మంజూరులో ప్రభుత్వం అందిస్తున్న నివేశన స్థలం హామీగా ఉంటుందని, లబ్ధిదారుడు ఎటువంటి హామీ ఇవ్వవల్సిన అవసరం లేదని అన్నారు. కార్పొరేషన్ రుణాలతో పాటుగా గృహనిర్మాణ పథకం లబ్ధిదారులకు రుణాలు అందించడంలో బ్యాంక్‌లు ముందుండాలని కోరారు. ఈ సమీక్షలో మున్సిపల్ చైర్పర్సన్ మరకాల కృష్ణకుమారి, పట్టణంలోని వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న కమిషనర్ రఘుకుమార్

ఉపాధ్యాయులకు సన్మానం

అనుముల్లంక-గంపలగూడెం: గత 8 సంవత్సరాలుగా అనుముల్లంక ప్రభుత్వ యూపీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ గంపలగూడెం బదిలీపై వెళ్ళిన చిల్లపల్లి రమేష్, జొన్నవరపు శ్రీనివాసరెడ్డిలను అనుముల్లంక గ్రామస్థులు గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకుడు గౌరసాని రంగారెడ్డి మాట్లాడుతూ, రమేష్ పిల్లలకు విద్య నేర్పడంలో చిత్తశుద్ధితో పనిచేశారని, ఆయన పిల్లల తల్లిదండ్రులతోకూడా ఎంతో స్నేహభావంగా ఉండి నా స్కూలు-నా పిల్లలు అన్నవిధంగా పనిచేశారన్నారు. సన్మాన గ్రహీత రమేష్ తనకు జరిగిన సన్మానానికి గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మిరియాల రుక్మిణి, మాజీ ఎస్ఎంపీ చైర్మన్ పి.నాగేశ్వరరావు, గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు భీమవరపు రఘురామరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు మంపాటి వెంకటరెడ్డి, నాగారపు శ్రీనివాసరావు, గాదె వేణుగోపాలరెడ్డి, వార్డు సభ్యుడు గాదె కోటిరెడ్డి, సీపీఎం నాయకుడు మద్దిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నగదు పంపిణీ

ఎ.కొండూరు: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతిచెందిన గర్నెపూడి నాగేశ్వరరావు కుటుంబానికి చంద్రన్న బీమా పథకం ద్వారా మంజూరైన తక్షణ ఆర్థికసహాయం రూ.5వేలు మృతుని భార్య శాంతికి పీఏసీఎస్ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీమా మిత్ర వెంకటలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కుమారి, స్థానిక వీవో అధ్యక్షురాలు పూజల కుమారి పాల్గొన్నారు



ఎరువుల ఈపాస్ ద్వారా అమ్మకాలు చెయ్యాలి

తిరువూరు: డివిజన్ పరిధిలోని తిరువూరు,ఎ.కొండూరు,గంపలగూడెం మండలాల్లో ఎరువుల వ్యాపారులు రైతులకు ఎరువుల్ని ఈపాస్ ద్వారానే అమ్మకాలు చెయ్యాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఏడీఏ బి.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం ఏడీఏ కార్యాలయంలో డివిజన్ పరిధిలో ఎరువుల విక్రయాలను ఆన్‌లైన్‌లో పరిశీలించారు. జూన్‌లో ఎరువుల విక్రయాల వివరాలు లేకపోవడంపై సంబంధిత డీలర్లను సంప్రదించి పలు సూచనలు అందించారు. ఈపాస్ ద్వారా ఎరువుల విక్రయాలు నిర్వహించకపోతే షాపు అనుమతులు రద్దు చేస్తారన్నారు. డివిజన్ పరిధిలో తిరువూలో 30, ఎ.కొండూరులో 20, గంపలగూడెంలో 31 ఎరువులు,పురుగుమందులు, విత్తనాల అమ్మకాల షాపులు ఉన్నాయని తెలిపారు. రైతులకు అవసరం అయిన ఎరువులు ఈపాస్ మిషన్‌ద్వారా రైతుల ఆధార్‌కార్డు పరిశీలించిన తదుపరి అమ్మకాలు జరపాలని తెలిపారు. ఈపోస్ మిషన్లలో సాంకేతికపరమైన ఇబ్బంది ఎదురైతై తిరువూరు ప్రాంత వ్యాపారులు సెల్‌నెంబర్లు 8886613382-8996305562 ఎ.కొండూరు వ్యాపారులు 8886613383. గంపలగూడెం-8886613384-9133653123. నెంబర్లకు సంప్రదించాలని ఏడీఏ వెంకటేశ్వరరావు తెలిపారు.

దేవాదాయశాఖకు ఆంజనేయస్వామి ఆలయం

తిరువూరు: మండలంలోని కాకర్ల గ్రామం శివారు వెంసూర్ అడ్డరోడ్డు సమీపంలోని దాసాంజనేయస్వామి ఆలయాన్ని దేవాదాయదర్మాదాయ శాఖకు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.శుక్రవారం దేవాదాయ శాఖ అధికారులు ఆలయం స్వీకరణకై కమిటీ పంపిన ప్రతిపాదనలు పరిశీలించి అనుమతికోసం కమిషనర్‌కు పంపినట్లు స్థానిక కమిటీకి సమాచారం అందించినట్లు తెలిసింది.

రైతుల ఇబ్బందులు తొలగించేందుకే..

గంపలగూడెం: రైతులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకే మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకట కృష్ణారావు అన్నారు. గురువారం మండలంలోని పెదకొమెర, పెనుగొలను గ్రామ పంచాయితీ కార్యాలయాలవద్ద మీ ఇంటికి మీ భూమి గ్రామసభలను రెవిన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ, రైతులకు సంబంధించి తమ భూములను ఆన్‌లైన్ చేయించుకుంటే ప్రభుత్వం అందిస్తున్న పలు సబ్సిడీ పథకాలకు అర్హులు అవుతారన్నారు. తమ గ్రామాలలో ప్రభుత్వ భూములు, దేవాలయ, అటవీ భూములకు సంబంధించిన సమాచారం గ్రామసభల్లో తెలుసుకోవచ్చున్నారు. ప్రభుత్వ భూములు ఏమైనా ఆక్రమణలో ఉంటే గ్రామసభల్లో ఫిర్యాదు చేయవచ్చున్నారు. మొత్తం 103 పిర్యాదులు అందగా అందులో పెదకొమెరలో 28, పెనుగొలనులో 75 పిర్యాదులను అధికారులకు అందజేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వై.వి. ప్రసన్నలక్ష్మి, సర్పంచులు బంధం రాజ్యలక్ష్మి, దంతాల రమాదేవి, ఎంపీటీసీ తంగెళ్ళ జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ షేక్ హుస్సేన్, సీనియర్ అసిస్టెంట్ నాగమల్లేశ్వరరావు, వీఆర్‌వోలు, జన్మభూమి కమిటీ సభ్యుడు నామా సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందజేత

తిరువూరు: పత్తిలో అంతర పంటగా కంది వేసిన రైతులకు రాష్ట్ర జలవనరుల అధ్యయన ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఎరువులు శుక్రవారం ఉచితంగా అందించారు. పత్తిపంట వేసిన రైతులు కంది అంతరపంటగా వేసి అదనంగా లబ్ధిపొందాలనే లక్ష్యంగా మండలంలోని కాకర్ల గ్రామలో పత్తిలో కంది సాగుఅవుతున్న 50 ఎకరాలకు చెందిన 21 మంది రైతులకు స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో పంట ఎదుగుదల చీడల నివారణకు ఉపయుక్తంగా ఉండే ఉత్పాదకాలు అందజేశారు. తిరువూరు వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ఎ.కొండూరు మండలంలో జీళ్ళకుంట్లలో 50 ఎకరాలకు చెందిన 28 మంది రైతులకు కుమ్మరికుంట్లలో 50 ఎకరాలకు చెందిన 28 మంది రైతులకు ఈ ఎరువులు త్వరలో అందిస్తామని ఏడీఏ బి,వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మురళి, ఆత్మట్రిబుల్‌పి వీరభద్రాచారి. పలువురు రైతులు పాల్గొన్నారు.


రైతులకు కీలకఉత్పాదకాలు అందిస్తున్న ఏడీఏ

తాగునీటి ఎద్దడి నివారణకు రూ.20 లక్షలు మంజూరు

తిరువూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకై బోర్లు, పైపులైన్ విస్తరణ పనులకై రూ.20 లక్షల నిధులు మంజూరు అయినట్లు ఆర్‌డబ్లుఎస్ ఎఈ పాపారావు శుక్రవారం తెలిపారు. మండలంలోని కోకిలంపాడు శివారు సంజీవపురం,మునుకుళ్ళ, ముష్టికుంట్ల, రోలుపడి ఎస్సీ కాలనీ, స్మశాన వాటిక, చిక్కుళ్ళగూడెం, లక్ష్మీపురంలో బోర్ల నిర్మాణానికి రూ.12 లక్షలు, వావిలాల శివారు రాజుగూడెంలో బీసీ. ఓసి ప్రాంతాల్లో పైపులైన్ విస్తరణ పనులకు రూ.3 లక్షలు, వావిలాల డైరెక్టు పంపింగ్‌స్కీమ్ ఏర్పాటుకు రూ.5 లక్షల నిధులు మంజూరు అయినట్లు ఏఈ తెలిపారు.


అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న ఏఎన్‌ఎం

అంగన్‌వాడీ పిల్లలకు వ్యాక్సిన్లు

గంపలగూడెం: మండలంలోని మూడు గ్రామాల్లో 10 అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఉటుకూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. నెమలి, ఉటుకూరు, రాజవరం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 288 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఉటుకూరు మెడికల్ ఆఫీసర్ వై.పల్లవి, ఎంపీఇహెచ్‌ఓ సోమరాజు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.


ఎంపీపీ కార్యాలయంలో రుణాలపై సమీక్షిస్తున్న బ్యాంక్ మేనేజర్

కార్పొరేషన్ రుణాల పంపిణీపై సమీక్ష

ఎ.కొండూరు: ఎ.కొండూరు మండలానికి మంజూరైన వివిధ కార్పొరేషన్ రుణాలు, ఇంటర్వ్యూలపై మండల కమిటీ, బ్యాంక్ మేనేజర్లు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎ.కొండూరు మండలానికి మొత్తం ఆన్‌లైన్‌లో 1,648 అర్జీలు రాగా 256 యూనిట్లు ఉన్నాయి. ఎస్సీలకు 452 అర్జీలకు 81 యూనిట్లు, ఎస్టీలకు 656 అర్జీలకు 35 యూనిట్లు, బీసీలకు 326 అర్జీలకు 64 యూనిట్లు, కాపు కార్పొరేషన్ 149 అర్జీలకు 70 యూనిట్లు, మైనార్టీ కార్పొరేషన్‌కు 65 అర్జీలకు 6 యూనిట్లు ఉన్నాయని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరికీ బ్యాంక్ మేనేజర్ సమక్షంలో ఈనెల 22 నుంచి 24 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ వాసం మునియ్య తెలిపారు. ఎమ్డీవో నాంచారరావు, అలవాల రమేష్‌రెడ్డి, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.


ఈ పాస్ పుస్తకాలు అందజేస్తున్న తహసీల్దారు సురేష్‌కుమార్

చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు

ఎ.కొండూరు: చెరువులను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎ.కొండూరు తహసీల్దారు సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని రేపూడి గ్రామంలో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం నిర్వహించగా కొందరు రైతులు రేపూడి గ్రామంలో తాళ్ళ చెరువు ఆక్రమణకు గురైందని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన తహసీల్దారు సర్వేయర్‌ను వెళ్ళి పరిశీలించాలని, ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం కొత్తగా మంజూరైన ఈ పాస్‌పుస్తకాలు అందజేశారు. ఎంపీపీ వాసం మునియ్య, మండల టీడీపీ అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డి, సర్పంచ్ కఠారి కోటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.